


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 29 ఆదివారం | జూన్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 284
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




## భూమి లేని వ్యవసాయ కూలీలకు శుభవార్త



2 ఖాతాల్లోకి రూ.6 వేలు.. ఎప్పుడంటే..!

## నిమిషంలో కుల ధ్రువీకరణ పత్రం జారీ




2 జూన్ 27న నుంచి ఈ సేవలను అందుబాటులోకి

## రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్

మరో మూడు రోజుల సమయం మాత్రమే



2

## నా కూతురు చావుకు అతనే కారణం..



2 యాంకర్ స్వేచ్ఛ తండ్రి సంచలన వ్యాఖ్యలు

## పూరీ జగన్నాథుడి యాత్రలో అపశ్రుతి..



3 600 మందికి అస్వస్థత.. అసలేం జరిగిందంటే?

## ఏపీకి వానగండం



2 బంగ్లాఖాతంలో వాయుగుండం..భారీ వర్షాలు

# హైటెక్ సిటీని అభివృద్ధి చేసింది చంద్రబాబే

- హైటెక్ సిటీకి పునాది వేసింది మాత్రం పీజేఆరే
- హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చింది పీజేఆరే
- 2029లో నియోజకవర్గాల పునర్విభజన
- 4 అసెంబ్లీ నియోజకవర్గాలుగా శేరిలింగంపల్లి
- ప్రకటించిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** 2029లో నియోజక వర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) పీజేఆర్ ఫ్లైఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో కొండాపూర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టింది. పీజేఆర్ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్

# విజయనగరంలో ఉగ్ర కలకలం

- సిరాజ్, సమీర్‌ల అరెస్టుతో ఉగ్ర నెట్‌వర్క్ పటాపంచల్
- సోషల్ మీడియా ద్వారా కలిసిన ఇద్దరు యువకులు
- దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర పన్నినట్లు విచారణ
- కేసును ఎన్ఐఏకి బదిలీ చేసిన కేంద్ర హోం శాఖ
- వారం రోజుల పోలీసు కస్టడీలో కీలక సమాచారం
- రంపచోడవరం అడవిలో డమ్మీ బ్లాస్ట్ అనుభవాలు
- ఇంట్లో నైట్రేట్, సల్ఫర్, అల్యూమినియం స్వాధీనం
- సౌదీ అరేబియాలో ఉన్న హ్యాండ్లర్ ఇమ్రాన్ కీలక పాత్ర
- దేశవ్యాప్తంగా ఎన్ఐఏ దాడులు - 20 మంది అదుపులో

2




**విజయనగరం-నవభూమిబ్యూరో**

విజయనగరంలో వెలుగులోకి వచ్చిన ఉగ్రకుట్ర కేసు రాష్ట్రంలో కుదిపేసింది. ఈ కేసులో సిరాజ్ ఉర్ రెహ్మాన్ (29), సయ్యద్ సమీర్ (28) అనే ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. రెహ్మాన్ విజయనగరానికి చెందిన వ్యక్తి కాగా.. సమీర్ హైదరాబాద్ బోయగూడకు చెందిన వ్యక్తి. వీరిద్దరూ ఉగ్రవాద కుట్రలో పాల్గొన్నట్టు పోలీసులు నిర్ధారించారు. కాగా వీరికి సోషల్ మీడియా ద్వారా పరిచయం అయినట్టు గుర్తించారు. ఉగ్రవాద భావజాలంతో ప్రభావితమై, దేశంలోని పలు ప్రాంతాల్లో బాంబు పేలుళ్లకు కుట్ర పన్నారని తేల్చారు. ఈ క్రమంలోనే ఈ కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అత్యంత సీరియస్‌గా తీసుకుని కేసును జాతీయ దర్యాప్తు సంస్థ కు అప్పగించింది. మే 16న విజయనగరం టూ టౌన్ పోలీసులు వీరిద్దరినీ అరెస్ట్ చేయగా.. అనంతరం కోర్టులో కస్టడీ పిటిషన్

# ఎవరి వ్యూహాలు వారివి

- హైకోర్టు గ్రీన్ సిగ్నల్‌తో ఎన్నికల వేళ రాజకీయ వేడి
- కేసులు, శిక్షల కంటే వ్యూహాత్మక దాడులకే ప్రాధాన్యం
- బీఆర్ఎస్ హయాంలో అక్రమాలపై మళ్లీ దృష్టిసారింపు
- పథకాల ప్రచారంతో ప్రజల మద్దతు గెలుచుకునే పంథా
- గ్రామీణ రాజకీయం ఆధారంగా కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు
- అక్రమాలపై మరిన్ని చర్యలకు సంకేతాలు
- గ్రామస్థాయి నుంచే బీఆర్ఎస్‌ను వెనక్కు నెట్టే ఆలోచన





2

**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

ఎన్నికల వేదికగా పాత హయాంపై ప్రజా తీర్పు కోరుతుందా? టార్గెట్ కేసీఆర్.. రేవంత్ సక్సెస్ రేటెంత?! ఈ క్రమంలో కేసులు, శిక్షలు.. అని కూర్చుంటే ప్రమాదమని అనుకున్నారో.. ఏమో తెలియదు కానీ.. ఇప్పుడు భారీ ప్రణాళికతోనే ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థులను టార్గెట్ చేయడం అనేది అవసరం. అసలు ప్రత్యర్థుల ఊసు లేకుండా రాజకీయాలే లేవు కదా! తెలంగాణలోనూ అదే జరుగుతోంది. తన ప్రత్యర్థిని టార్గెట్ చేయకపోతే.. తనకు ఇబ్బం ది అని భావించిన సీఎం రేవంత్ రెడ్డి .. మాజీ సీఎం కేసీఆర్ కేంద్రంగా అడుగులు వేస్తున్నారు. త్వరలోనే గ్రామ స్థాయి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన దరిమిలా.. కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ ఎన్నికలను తనవైపు అనుకూలంగా తిప్పుకోవాలన్నది రేవంత్ రెడ్డి ఆలోచన. ఈ క్రమంలో కేసులు, శిక్షలు.. అని కూర్చుంటే ప్రమాదమని అనుకున్నారో.. ఏమో తెలియదు కానీ.. ఇప్పు డు భారీ ప్రణాళికతోనే ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. తనే స్వయంగా బరిలోకి దిగుతున్నట్టు సంకేతాలు ఇచ్చారు. దీనిలో ప్రధానంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోపాటు.. బీఆర్ ఎస్ హయాంలో జరిగిన అక్రమాలు, అన్యాయాలను కూడా.. వెలికి తీస్తామని చెబుతున్నారు. నిజానికి తీయా ల్సినవి ఇప్పటికే తీశారు. అయినా.. మిగిలి ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. వీటితోపాటు.. రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు.. వంటివాటినిఆయన తెరమీదికి తెచ్చారు. గ్రామ స్థాయిలో రాజకీయాలను ప్రభావితం చేసేలా ఇవి మారనున్నాయన్న సంకేతాల నేపథ్యంలో సీఎం.. ఈ దిశగా అడుగులు వేస్తున్నారు. వాస్తవానికి

## వివస్త్రను చేసి గుండు గీసి, జననాంగాల్లో జీడి పోసి..

# ఘోరం

- తాటికాయల గ్రామంలో అమానుష దాడి
- ఇనుప గ్రిల్స్‌కు కట్టి వివస్త్రను చేశారు
- గ్రామంలోనే గుండు గీయించి అపహాస్యం
- చిత్రవధ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్
- పోలీసులు సుమోటోగా కేసు నమోదు
- దాడిలో పాల్గొన్న కుటుంబసభ్యులు అదుపులోకి



2

హనుమకొండ, జూన్ 28: జిల్లాలో అత్యంత అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళను వివస్త్రను చేసి చిత్రవధ చేసిన ఘటన వెలుగు చూసింది. ధర్మసాగర్ మండలం తాటికాయలలో ఈ దారుణం జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకుందని ఓ మహిళను ఇనుప గ్రిల్స్ కట్టి, వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి చిత్రవధకు గురి చేశారు. తప్పు చేశామని క్షమించాలని వేడుకున్నా కూడా వినకుండా దాడి చేశారు. ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

తాటికాయల గ్రామానికి చెందిన యువతితో మునుగు మండలం బోలోలుపల్లికి చెందిన రాజుకు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. అయితే ఇటీవల కాలంలో రాజు.. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. పదిరోజుల క్రితం ఇద్దరు కలిసి గ్రామం నుంచి పారిపోయారు. వీరిద్దరి కోసం గాలించిన రాజు కుటుంబసభ్యులు ఎట్టకేలకు వారిని వెతికి పట్టుకుని తాటికాయల

# సింగరేణి వేగం పెంచాలి

- సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి
- నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి
- ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు
- సింగరేణి పై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం

2



**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకోసం లేఖలు రాయాలని, కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే

## మొబైల్ ఫోన్ యాప్‌తో ఓటింగ్..

9



# మహా న్యూస్ ఛానల్‌పై దాడి

- ఫోన్ ట్యాపింగ్ అంశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై తప్పుడు కథనాలు ప్రసారం చేశారని ఆరోపిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి
- కార్యాలయం అద్దాలు, ఫర్నిచర్, స్టూడియోను ధ్వంసం చేయడంతో పాటు, ఆఫీస్ వెలుపల నిలిపిన వాహనాలను కూడా ధ్వంసం
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహా న్యూస్ సిబ్బందిపై కూడా దాడి

2



**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

హైదరాబాద్‌లో మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై శనివారం చోటుచేసుకున్న దాడిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ అంశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై తప్పుడు కథనాలు ప్రసారించారని ఆరోపిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలు మహా న్యూస్ కార్యాలయంపై దాడికి దిగారు. ఈ దాడిలో కార్యాలయం అద్దాలు, ఫర్నిచర్, స్టూడియోను ధ్వంసం చేయడంతో పాటు, ఆఫీస్ వెలుపల నిలిపిన వాహనాలను కూడా పగులగొట్టారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహా న్యూస్ సిబ్బందిపై కూడా కొందరు దాడికి పాల్పడ్డట్టు సమాచారం. ఈ ఘటనపై తెలంగాణ సీఎం రేవత్‌తో సహా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు ఎలాంటి స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. మీడియా సంస్థలపై దాడి చేయడం అత్యంత దారుణమైన చర్యగా అభివర్ణించారు. బెదిరింపులు, బలవంతపు చర్యలతో మీడియా స్వేచ్ఛను ఆపాలనే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ అని స్పష్టం చేశారు. ఈ ఘటనతో మహా న్యూస్ యాజమాన్యం, సిబ్బంది, జర్నలిస్టులకు ఆయన తన పూర్తి సంఘీభావం ప్రకటించారు. అలానే ఈ దాడిపై

## తెలంగాణలో 44 మంది డీఎస్పీల బదిలీ

2

**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

తెలంగాణలో పోలీసు వ్యవస్థలో మరోసారి బదిలీల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 44 మంది డిప్యూటీ సూపరింటెండెంట్లు ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లను బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు సహా ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న డీఎస్పీలకు కొత్త నియామకాలు జరిగాయి. అలాగే, నల్గొండ, సూర్యాపేట, ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, ఖమ్మం, ములుగు, మేడ్చల్, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లో కూడా పలువురు డీఎస్పీలను స్థానాంతరం చేశారు. ప్రధాన బదిలీల వివరాలకు వస్తే.. వై. నాగేశ్వరరావు - సైబరాబాద్ సీసీఎస్ ఏసీపీగా కొనసాగుతున్న ఆయనను బదిలీ చేశారు. ఆకుల చంద్రశేఖర్ - మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీగా ఉన్న ఆయనకు మరో బాధ్యత అప్పగించారు. సంపత్‌కుమార్ - రాచకొండ కమాండ్ అండ్ కంట్రోల్ ఏసీపీగా ఉన్న ఆయనకు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు కొన్ని చోట్ల పదవీకాలపు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


# నవ వార్త



## 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




హైదరాబాద్-నవభూమి:ఆరోగ్యశాఖలో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు రోజుల క్రితం డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ థెరపిస్ట్ పోస్టులకు బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ వేయగా జూన్ 10 నుంచి దరఖాస్తులకు ఆహ్వానం పలికింది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గడిచిన 17 నెలల్లో 8 వేలకుపైగా పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 2322 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్, 1931 మల్టి పర్పస్ ఫీమేల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలు విడుదల కాగా మెరిట్ జాబితాలు సిద్ధమవుతున్నాయి.

## భూమి లేని వ్యవసాయ కూలీలకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం..

### ఖాతాల్లోకి రూ.6 వేలు.. ఎప్పుడంటే..!



హైదరాబాద్-నవభూమి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు శుభవార్త. పెండింగ్‌లో ఉన్న నిధులను జులై తొలి వారంలో విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ పథకం కింద, రాష్ట్రంలోని భూమి లేని వ్యవసాయ శ్రామికులకు ఏటా రెండు విడతలుగా మొత్తం రూ.12,000 ఆర్థిక సాయం అందిస్తుంది.ఇప్పటికే.. తొలి విడతలో 83,887 మంది లబ్ధిదారులకు రూ.6,000 చొప్పున నిధులు జమ అయ్యాయి. ప్రస్తుతం.. మిగిలిన 4,45,304 మంది అర్హులకు సంబంధించిన సుమారు రూ.261 కోట్ల నిధులను విడుదల చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తారు. ఈ పథకానికి అర్హులు కావాలంటే.. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండటంతో పాటు, కనీసం 20 పని దినాలు పూర్తి చేసి ఉండాలి.ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.. భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడం, వారి జీవితాల్లో ఒక భరోసాను నింపడం. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ పనులు లేని సమయంలో ఈ ఆర్థిక సహాయం వారికి ఎంతో ఆసరాగా నిలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారిని పేదరికం నుంచి బయటపడేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని అందించడమే ఈ పథకం లక్ష్యం.ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ.. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద నిధుల విడుదలతో, లక్షలాది మంది వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఉపశమనం లభిస్తుంది. ఇప్పటికే రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన విషయం తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా 9 రోజుల్లో రైతులకు ఎకరాలతో సంబంధం లేకుండా డబ్బులను జమ చేశారు. ఇది ఒక రికార్డుగా మంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ఐదు కొత్త పీజీ మెడికల్ కాలేజీలు..!

హైదరాబాద్-నవభూమి: రాష్ట్రంలో ఐదు కొత్త పీజీ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఈ ఏడాది నుంచి జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) యూజీ లేకుండా నేరుగా పీజీ మెడికల్ కాలేజీలో ఏర్పాటుకు పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో రాష్ట్రంలో కింగ్ కోఠి, మిర్యాలగూడ, భద్రాచలం, బాన్సువాడ, పెద్దపల్లిలో ప్రభుత్వ పీజీ మెడికల్ కాలేజీలో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాంతాల్లో 200 పడకలతో ఉన్న దవఖానాలను పీజీ కోర్సుల కోసం బోధనసుపత్రులుగా మార్చనున్నారు. ఎంబిబిఎస్ తర్వాత పిజి చదివితేనే ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాల్లో డిమాండ్ ఉండడంతో యూజీ తర్వాత పీజీ చేసేందుకు వైద్య విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు.

మరోవైపు రాష్ట్రంలో 1:4 నిష్పత్తిలో పీజీ వైద్య విద్య సీట్ల కొరత నెలకొంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్యను పెంచాలని వైద్య విద్యార్థులు గత కొన్ని రోజులుగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ మంత్రి ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన ఎన్ఎంసీ చైర్మన్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లారు. పీజీ సీట్ల పెంపుతో మారు మూల ప్రాంతాల్లో సైతం మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

## పద్మ అవార్డు గ్రహీత..పేరుకు స్వామీజీ..12 సార్లు అత్యాచారం చేసిన కామాంధుడు..?

కోల్‌కత్తా-నవభూమి: సమాజంలో నానాటికీ నేరాలు ఘోరాలు పెరిగిపోతున్నాయి. మహిళ కనిపిస్తే కాటేసేందుకు కామాంధులు కాచుకు కూర్చున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా తెగబడుతున్నారు. ఒక హోదాలో ఉన్న వాళ్లే ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది. స్వామీజీ ముసుగులో లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా... అత్యాచారాలు సైతం చేస్తున్నారంటే ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉండదు. పైగా సమాజంలో పెద్ద మనుషుల్లా చలామణి కావడం అంతకన్నా దారుణం. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో ఇలాంటి ఘటనే ఒకటి చోటుచేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లో ఒక మహిళ పద్మశ్రీ అవార్డు గ్రహీత కార్తీక్ మహారాజ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. 2013లో ఒక పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి తనపై పలుమార్లు అత్యాచారం చేశారని ఆమె ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి కార్తీక్ మహారాజ్ సన్నిహితుడని చెబుతున్నారు. అయితే, ఈ ఆరోపణలను ఆయన ఖండించారు. పాకిస్థాన్, చైనాకు బిగ్ షాక్ ఇచ్చిన భారత్.. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు..! బనకచర్లను విరమించుకోండి, జగన్ మానస పుత్రిక - ఏబీ సంచలనం..!! రేషన్ పంపిణీ పై ప్రభుత్వం తాజా నిర్ణయం, ఇక నుంచి..!! %ూశ్రీంశీ =ముం% "భారత్-పాక్ యుద్ధం అపడానికి ఇచ్చిన ఆదేశాలివే..! ట్రంప్ మరో సంచలనం..!" అసలు ఏం జరిగింది..? బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, కార్తీక్ మహారాజ్ భారత్ సేవాశ్రమ్ సంఘానికి చెందిన సన్యాసి. బాధితురాలికి ముర్షిదాబాద్‌లోని ఆశ్రమంలో టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అక్కడికి తీసుకెళ్లారు. ఆ ఆశ్రమంలోనే ఉన్న పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని, ఆశ్రమంలోనే వసతి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అయితే, ఒకరోజు రాత్రి కార్తీక్ మహారాజ్ తన గదిలోకి ప్రవేశించి తనపై అత్యాచారం చేశారని ఆమె ఆరోపించారు. 2013 జనవరి నుండి జూన్ మధ్య ఆరు నెలల కాలంలో కనీసం 12 సార్లు అత్యాచారం చేశారని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. భయం, నిస్సహాయత కారణంగా ఇన్నేళ్లూ ఈ విషయంపై మౌనంగా ఉన్నానని ఆమె తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని మహారాజ్ బెదిరించారని కూడా బాధితురాలు పేర్కొన్నారు. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, ఈ ఘటనపై ఫిర్యాదు నమోదైంది. కార్తీక్ మహారాజ్‌పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూటమి సభలో ఎమ్మెల్యేలకు అవమానం..! బయటకొచ్చేసే వాడిని- రఘురామ షాకింగ్..! ట్రంప్ మాటతీరుతో తల పట్టుకుంటోన్న భారత్ కన్నప్ప ఫస్ట్ రివ్యూ వచ్చిసిందోచ్ కార్తీక్ మహారాజ్ ఆరోపణలను ఖండించారు ఈ ఏడాది దేశంలోనే నాల్గవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అందుకున్న కార్తీక్ మహారాజ్, తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఆశ్రమంలో వసతి సౌకర్యం ఉందని ఆయన స్పష్టం చేశారు. తాను సన్యాసినని ఇలాంటి ఆటంకాలు సన్యాసి జీవితంలో సాధారణమని ఆయన చిన్నపాటి కవరింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు.

## నిమిషంలో కుల ధ్రువీకరణ పత్రం జారీ




హైదరాబాద్-నవభూమి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, పౌరులకు అందించే సేవలను మరింత వేగవంతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేసింది. ఇంజినీరింగ్, ఫార్మసీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్‌లు మొదలైన నేపథ్యంలో, రిజర్వేషన్ల ప్రయోజనం పొందడానికి అత్యవసరమైన కుల ధ్రువీకరణ పత్రాల జారీని సులభతరం చేసింది. గతంలో ఈ పత్రాల కోసం విద్యార్థులు మీసేవ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. సాధారణంగా 30 రోజుల సమయం పట్టే ఈ ప్రక్రియ వల్ల చాలామంది విద్యార్థులు గత సంవత్సరం జాతీయ, రాష్ట్రస్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశాలు కోల్పోయారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జూన్ 27న నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలుస్తోంది. విద్యార్థులు కేవలం నిమిషాల్లోనే తమ కుల ధ్రువీకరణ పత్రాన్ని పొందవచ్చు. దీని కోసం.. విద్యార్థులు తమ పాత ధ్రువీకరణ పత్రం సంఖ్యను లేదా అది తెలియకపోతే ఆధార్ నంబర్‌ను నమోదు చేస్తే సరిపోతుంది. నమోదు చేసిన వెంటనే కొత్త సర్టిఫికెట్ జారీ అవుతుంది. ఈ సేవ విద్యార్థులకు సమయం ఆదా చేయడమే కాకుండా.. కౌన్సెలింగ్ ప్రక్రియలో ఎదురయ్యే చివరి నిమిషం ఇబ్బందులను తొలగిస్తుంది.అంతేకాకుండా.. రిజిస్ట్రేషన్ శాఖ అందించే మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ కోసం గతంలో సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి మాత్రమే వెళ్లాల్సి వచ్చేది. ఇకపై.. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా మీసేవ కేంద్రాల ద్వారా ఈ ధ్రువపత్రాన్ని పొందవచ్చని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ నూతన సేవలు పౌరులకు సత్వర, సులభతరమైన సేవలను అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తాయి. సాంకేతికతను ఉపయోగించి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ మార్పుల వెనుక ప్రధాన ఉద్దేశ్యం. ఇది ప్రజలకు మెరుగైన సేవా అనుభవాన్ని అందిస్తుంది.ఇక వీటితో పాటు.. ఇంటి వద్దకే ఇసుక పొందడం మరింత సులభం కానుంది. మంత్రి శ్రీధర్‌బాబు ఇటీవల మీసేవ కేంద్రాల ద్వారా ఇసుక బుకింగ్ సేవలను ప్రారంభించారు. దీనితో అక్రమాలకు అడ్డుకట్ట పడి, పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు. మీకు ఇసుక కావాలంటే, సమీపంలోని మీసేవ కేంద్రానికి వెళ్లి మీ మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకోవాలి. వాహనం రకం, అవసరమైన ఇసుక పరిమాణం, ఏ ఇసుక రీచ్ నుంచి కావాలో.. డెలివరీ తేదీని ఎంపిక చేసుకుని, ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయాలి. బుకింగ్ పూర్తవగానే.. మీరు అందించిన చిరునామాకు ఇసుక నేరుగా చేరుతుంది. ప్రజలకు ఇంటి వద్దకే సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ నూతన విధానాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

## రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్-కేవలం 3 రోజులే ఉంది.. త్వరపడండి



హైదరాబాద్-నవభూమి: తెలంగాణలో రేషన్ కార్డుదారులందరికీ అధికారులు అలర్ట్ జారీ చేశారు. వారికి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. ఈ 3 రోజుల గడువు ముగిస్తే.. రేషన్ కార్డుదారులు .. రేషన్ తీసుకునే అవకాశం ఉండదని అంటున్నారు. మరి ఇంతకు దేని గురించి ఈ అలర్ట్ అంటే.. రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న వారు.. మరో మూడు రోజుల పాటు అనగా.. జూన్ 30, సోమవారం లోపు.. మూడు నెలల సన్నబియ్యాన్ని తీసుకోవాలని తెలిపారు. జూన్ 30 దాటితే.. మళ్లీ సెప్టెంబర్‌లో మాత్రమే రేషన్ తీసుకునే అవకాశం ఉందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. దీని గురించి పౌరసరఫరాల శాఖ అధికారులు శుక్రవారం నాడు ఒక ప్రకటన చేశారు.దీని ప్రకారం.. రేషన్ కార్డుదారులు ఎవరైనా మూడు నెలల రేషన్ తీసుకోకపోతే.. ఈ మూడు రోజుల్లోగా దాన్ని తీసుకోవాలని తెలిపారు. సమీపంలోని డీలర్ల వద్దకు వెళ్లి రేషన్ తీసుకోవాలని సూచించారు. అంతేకాక రేషన్ కార్డుదారులు ఎవరైనా సరే.. వారు తీసుకున్న బియ్యాన్ని అమ్మితే.. వారి రేషన్ కార్డును రద్దు చేసే అవకాశాలు ఉన్నాయని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ ఒకే సారి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. జూన్ 30 వరకు 3 నెలల రేషన్ పంపిణీ చేయాలని.. ఆ తర్వాత అనగా జులై 1 నుంచి రేషన్ పంపిణీ ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో చాలా రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ పంపిణీ చేస్తుంది. ఇక ఇప్పటికే చాలామంది రేషన్ కార్డుదారులు.. మూడు నెలల సన్న బియ్యాన్ని తీసుకున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ సన్నబియ్యం పంపిణీ చేస్తుండటం పట్ల జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. దీని ప్రకారం ప్రభుత్వం రేషన్ కార్డుదారులకి ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుంది. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసేవారు. వీటిని అమ్ముకుని సన్నబియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యానికి చాలా రేట్ ఉండేది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండటంతో.. ప్రస్తుతం రాష్ట్రంలో సన్నబియ్య ధర దిగి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యానికి లబ్ధిదారుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. సన్న బియ్యం తీసుకోవడం కోసం రేషన్ కార్డుదారులు రేషన్ దుకాణాల వద్ద భారీ సంఖ్యలో క్యూ కడుతున్నారు. గ్రామాల్లో బియ్యం పంపిణీ సాఫీగా సాగుతుండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రేషన్ దుకాణాల వద్ద గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తుంది.

## నా కూతురు చావుకు అతనే కారణం..

### యాంకర్ స్వేచ్ఛ తండ్రి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్-నవభూమి:ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య అందరు ఉలిక్కిపడేలా చేసింది. ఎంతో చలాకీగా ఉండే స్వేచ్ఛ ఇలా ఆకస్మిక మరణం చెందుతుందని ఎవరు ఊహించలేదు. స్వేచ్ఛ ఆత్మహత్య అనంతరం పూర్ణ చంద్ర నాయక్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి.

ప్రముఖ టీవీ న్యూస్ యాంకర్, జర్నలిస్టు స్వేచ్ఛ ఆత్మహత్య అందరు ఉలిక్కిపడేలా చేసింది. ఎంతో చలాకీగా ఉండే స్వేచ్ఛ ఇలా ఆకస్మిక మరణం చెందుతుందని ఎవరు ఊహించలేదు. స్వేచ్ఛ ఆత్మహత్య అనంతరం పూర్ణ చంద్ర నాయక్ అనే వ్యక్తి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. స్వేచ్ఛకి గతంలోనే వివాహం కాగా, ఆమె తన భర్త నుండి విడిపోయి పూర్ణ చంద్రతో ఉంటున్నట్లు సమాచారం. అయితే స్వేచ్ఛ, పూర్ణ చంద్రనాయక్ మధ్య కొన్నాళ్లుగా విబేధాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయనతో కలిసి ఉండలేనని స్వేచ్ఛ ఇటీవలే తన తల్లిదండ్రులకు తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి.

పెళ్లి చేసుకుంటానని స్వేచ్ఛకు మాట ఇచ్చిన పూర్ణ చంద్ర కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి , ఈ విషయంలోనే స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వేచ్ఛ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.స్వేచ్ఛ మృతిపై తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమంటూ కామెంట్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి తన కూతురు వెంట పూర్ణచందర్ పడ్డాడని.. అతడి వేధింపుల వల్లనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పుకొచ్చాడు.

నా కూతురు పెళ్లికి అంగీకరించిన కూడా ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవ జరిగింది. ఇటీవల గొడవలు పీక్స్‌కి చేరడంతో పూర్ణచందర్‌తో కలిసి ఉండను అని స్వేచ్ఛ తేల్చి చెప్పింది. జూన్ 26న ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. అప్పుడు నేను వెళ్లగా .. పూర్ణచందర్‌తో నేను రిలేషన్ లో ఉండలేను అని చెప్పుకొచ్చింది . పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకుంది అంటూ తండ్రి శంకర్ తీవ్ర ఆవేదన చెందారు. ఇక గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ పోస్ట్ మార్టం పూర్తి కాగా, స్వేచ్ఛ కుటుంబ సభ్యులు.. ఆమె కళ్లను దానం చేశారు.

## హైటెక్ సిటీని అభివృద్ధి చేసింది చంద్రబాబే

(1వపేజీ తరువాయి)సిటీకి పునాది పడిందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

గతంలో హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరిచారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేంద్రం సహకరించడం లేదు**

'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు. ఆటోలు కూడా ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. %చీ% కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## ఏపీకి వానగండం

హైదరాబాద్-నవభూమి:ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు దేశమంతా విస్తరించిన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలో కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాలకు తోడు, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కూడా తోడు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.

కాగా మరోవైపు ఉత్తర బంగాళాఖాతంలో, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల్లో ఆదివారం నాటికి మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేడు, రేపు, ఎల్లుండి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## విజయనగరంలో ఉగ్ర కలకలం

(1వపేజీ తరువాయి)వేయగా.. న్యాయస్థానం అంగీకరించి వారిని వారం రోజులపాటు విచారణకు అనుమతించింది. ఈ క్రమంలో యాంటీ బాంబ్ స్క్వాడ్, ఇతర టెర్రరిస్ట్ నిరోధక విభాగాలు కలిసి వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టాయి. విచారణ అనంతరం మరోసారి రిమాండ్ విధించడంతో వారిని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. సిరాజ్, సమీర్‌లు హైదరాబాద్, విజయనగరం, అలాగే దేశంలోని ఇతర నగరాలు అయిన చెన్నై, ముంబై, ఢిల్లీలో బాంబు పేలుళ్లకు కుట్ర పన్నారని సమాచారం. వీరికి ఆదేశాలు ఇస్తున్న హ్యాండ్లర్ ఇమ్రాన్ ప్రస్తుతం సౌదీ అరేబియాలో ఉన్నాడని భావిస్తున్నారు. ఇమ్రాన్ పంపిన డబ్బుతోనే సిరాజ్ పేలుడు పదార్థాలను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేశాడని.. విజయనగరంలోని రంపచోడవరం అడవిలో డమ్మీ బ్లాస్ట్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. అలానే సిరాజ్ ఇంట్లో నైట్రేట్, సల్ఫర్, అల్యూమినియం వంటి పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆధారాలతో కేసు మరింత లోతుగా దర్యాప్తు అవసరమని భావించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, అధికారికంగా కేసు ఎన్ఐఏకు బదిలీ చేసింది. త్వరలోనే సిరాజ్, సమీర్‌లను ఎన్ఐఏ అధికారిక కస్టడీలోకి తీసుకోనున్నారు. ఇంతవరకూ వీరిద్దరినిచ్చిన సమాచారం ఆధారంగా హైదరాబాద్, చెన్నై, ముంబై, ఢిల్లీలో అధికారులు పెద్ద ఎత్తున దాడులు జరిపారు. ఇందులో 20 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వెనుక ఉన్న అంతర్జాతీయ ఉగ్ర సంబంధాలను నిగ్గుతేల్చేందుకు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది.

## ఎవరి వ్యూహాలు వారివి

(1వపేజీ తరువాయి)పంచాయతీలకు ఎన్నికలు జరిగినా.. అక్కడ రాజకీయంగా నాయకు లు పోటీచేయరు. ఫలానా పార్టీ తరఫున అని నేరుగా ప్రచారం ఉండదు. కానీ, అనుకూల నాయకులు ఉంటారు. ఈ అనుకూల పరిస్థితిని కాంగ్రెస్‌కు అనుకూలంగా మార్చాలన్నదే రేవంత్ వ్యూహం.

## సింగరేణి వేగం పెంచాలి

(1వపేజీ తరువాయి)నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలన్నారు. అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్లాంట్లతోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు.

పథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ . బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు. సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ అనీలా, సింగరేణి ఈడీ(కోల్ మూవ్‌మెంట్) ఎస్.డి.ఎం సుభాని, ఈడీ (ఎస్టీపీపీ) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్‌పై దాడి

(1వపేజీ తరువాయి)ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా రియాక్ట్ అయ్యారు. "మీడియా సంస్థలు ప్రసారం చేసే కథనాలపై అభ్యంతరాలు ఉంటే, వాటిని వ్యక్తీకరించేందుకు చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య మార్గాలున్నాయన్నారు. కానీ నేరుగా భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత గర్హనీయమైన చర్య" అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, మీడియా గొంతు నొక్కే యత్నాలను ఏ ఒక్కరూ సహించకూడదని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై తక్షణం స్పందించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ ఘటన రాజకీయ, మీడియా వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. పత్రికా స్వేచ్ఛకు గౌరవంగా, ప్రభుత్వ వ్యవస్థలు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణలో 44 మంది డీఎస్పీల బదిలీ

(1వపేజీ తరువాయి)అనుభవం, సామర్థ్యంపై అధ్యయనం, మరికొన్ని విభాగీయ అవసరాల దృష్ట్యా తీసుకున్న చర్యలుగా తెలుస్తోంది. ఈ డీఎస్పీలు కొత్తగా నియమితమైన ప్రాంతాల్లో త్వరితంగా బాధ్యతలు స్వీకరించాలని డీజీపీ జితేందర్ సూచించారు.

## వివస్త్రను చేసి గుండు గీసి, జననాంగాల్లో జీడి పోసి..

(1వపేజీ తరువాయి)గ్రామానికి తీసుకొచ్చారు. ఆపై మహిళ పట్ల అత్యంత కిరాతకంగా వ్యవహరించారు. ఆమెను ఇనుప గ్రిల్స్‌కు కట్టి వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి దారుణంగా చిత్రవధ చేశారు. తరువాత ఇద్దరికీ గుండు గీయించారు.ఐదు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన నేడు వెలుగులోకి వచ్చింది. ఈ దారుణ ఘటన అనంతరం రాజు, మహిళ కనిపించకుండా పోయారు. మహిళపై దాడి దృశ్యాలను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. దీంతో ధర్మసాగర్ పోలీసులు తాటికాయల గ్రామానికి చేరుకుని దాడిలో పాల్గొన్న కుటుంబసభ్యుల వివరాలను సేకరించారు. మహిళను చిత్ర హింసలకు గురిచేసిన కుటుంబాన్ని అదుపులోకి తీసుకున్నారు. అలాగే కనిపించకుండా పోయిన రాజు, మహిళ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# కాన్పు సమయంలో.. గర్భిణీ కడుపుపై యాసిడ్ రాసిన నర్సు

**ముంబై-నవభూమి:** ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. కాన్పు సమయంలో గర్భిణీ కడుపుపై మెడికల్ జెల్‌కు బదులు యాసిడ్‌ను నర్సు రాసింది. దీంతో ఆ మహిళ కడుపుపై యాసిడ్ వల్ల కాలిన గాయాలయ్యాయి. ఈ బాధతోనే పండంటి బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. మహారాష్ట్రలోని జల్నా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖపరే?డా గ్రామానికి చెందిన షీలా భలేరావు నిండు గర్భిణి. కాన్పు కోసం భోకర్దాన్‌లోని ప్రభుత్వ గ్రామీణ ఆసుపత్రిలో ఆమె చేరింది.కాగా, శుక్రవారం ఆ మహిళకు ప్రసవ నొప్పులు వచ్చాయి. అయితే డెలివరీ ప్రక్రియలో



ఉపయోగించే మెడికల్ జెల్లీగా భావించిన నర్సు ఆ బాటిల్‌లో ఉన్న హైడ్రోక్లోరిక్ యాసిడ్‌ను గర్భిణి కడుపుపై రాసింది. దీంతో ఆ మహిళ కడుపుపై యాసిడ్ వల్ల కాలిన గాయాలయ్యాయి. ఆ బాధతోనే ఆరోగ్యకరమైన బిడ్డకు ఆమె జన్మనిచ్చింది.మరోవైపు టాయిలెట్ క్లీనింగ్ కోసం వినియోగించే యాసిడ్‌ను పారిశుద్ధ్య సిబ్బంది పొరపాటున మెడికల్ ట్రేలో ఉంచినట్లు ఆసుపత్రి అధికారి తెలిపారు. ఈ నిర్లక్ష్యంపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
ఆదివారం
29 । జూన్ । 2025

## నిఘా వర్గాల హెచ్చరిక.. విమాన ప్రమాద దర్యాప్తు అధికారికి ఎక్స్ కేటగిరీ భద్రత



**న్యూఢిల్లీ-నవభూమి:** జూన్ 12న అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటలో దాదాపు 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న అధికారిభద్రతను కేంద్రం తాజాగా పెంచింది. దర్యాప్తుకు నాయకత్వం వహిస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో చీఫ్ జీవీజీ యుగంధంకు 'ఎక్స్' కేటగిరీ భద్రత కల్పిస్తోంది. బ్యూరో చీఫ్‌కు ముప్పు పొంచి ఉందన్న ఇంటెలిజెన్స్ నుంచి సమాచారం రావడంతో హోం మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.మరోవైపు అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందినవారి కుటుంబాలకు టాటా సన్స్ గ్రూప్ అండగా నిలిచింది. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ.500 కోట్లతో ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎయిరిండియాలో 74 శాతం వాటాతో ప్రధాన సంస్థగా ఉన్న టాటా సన్స్ ఏఐ171 ట్రస్ట్ పేరుతో సంస్థను ప్రారంభించనున్నట్టు వెల్లడించింది. ఇప్పటికే టాటా సన్స్, ఎయిరిండియాతో కలిసి బాధిత కుటుంబాలకు రూ.1.25 కోట్ల చొప్పున పరిహారం ప్రకటించింది. ప్రస్తుతం ఏర్పాటు కానున్న ట్రస్ట్‌కు టాటా సన్స్ అధిపతి చంద్రశేఖరన్ చైర్మన్‌గా ఉండనున్నారు.

# వింత కారణంతో వీసా రిజెక్ట్




**న్యూయార్కు-నవభూమి:** అమెరికాలో ఉన్నత చదువు, ఉద్యోగం చేయాలన్న కలలు కనే మన భారతీయ యువతకు ఇప్పుడు కొత్త కష్టాలు మొదలయ్యాయి. ఒకవైపు ఉద్యోగ కోతలు, మరోవైపు కఠినతరం అవుతున్న వీసా నిబంధనలు వారి ఆశలను నీరుగారుస్తున్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక వార్త అయితే, చాలా మందికి పెద్ద షాక్ ఇచ్చింది. ఒక భారతీయ విద్యార్థికి అమెరికా -1 వీసా కేవలం 2.4 నిమిషాల్లోనే తిరస్కరించారట! దీనికి కారణం ఆ విద్యార్థి గతంలో పెట్టిన ఒక "వాలెంటైన్స్ డే" పోస్ట్!అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించడానికి దరఖాస్తు అధికారి కేవలం కొన్ని ప్రాథమిక ప్రశ్నలు అడిగి, 2 నిమిషాల 40 సెకన్లలోనే వీసా దరఖాస్తును తిరస్కరించారు. దీనికి కారణంగా, ఆ విద్యార్థి తన సోషల్ మీడియాలో "నేను వాలెంటైన్స్ డేకి ఇంట్లో ఒంటరిగా ఉన్నాను" అని సరదాగా పెట్టిన పోస్ట్‌ను చూపారట. ఆ విద్యార్థికి అమెరికాలో ఉండిపోవాలనే ఉద్దేశం ఉందని వీసా అధికారి అనుమానించి, అతని వీసాను తిరస్కరించినట్లు తెలుస్తోంది. అంత తక్కువ సమయంలో ఒకరి భవిష్యత్తును నిర్ణయించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది.ఈ ఒక్క సంఘటనే కాదు, ప్రస్తుతం అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికీ సోషల్ మీడియా ప్రొఫైల్స్ పెద్ద తలనొప్పిగా మారాయి. అమెరికా ప్రభుత్వం 2019 నుంచే వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా వివరాలను అడుగుతోంది, అయితే ఇటీవల ట్రంప్ పరిపాలనలో భద్రతా కారణాలతో ఈ నిబంధనలను మరింత కఠినతరం చేశారు.వీసా దరఖాస్తుదారులుగత ఐదేళ్లుగా తాము ఉపయోగించిన అన్ని సోషల్ మీడియా ఖాతాల యూజర్‌నేమ్‌లను %ఙా%-160 ఫారమ్‌లో తప్పనిసరిగా పేర్కొనాలి. ఈ సమాచారాన్ని దాచిపెడితే వీసా తిరస్కరణకు, భవిష్యత్తులో అమెరికాకు అనర్హులుగా మారడానికి దారితీస్తుంది.

పబ్లిక్‌గా మార్చాలి: దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను 'పబ్లిక్' లో ఉంచాలని అమెరికా అధికారులు "అభ్యర్థిస్తున్నారు". ఇలా చేయకపోతే, సమాచారాన్ని దాస్తున్నట్లు భావించి వీసాను తిరస్కరించే అవకాశం ఉంది.

వీసా అధికారులు దరఖాస్తుదారుల సోషల్ మీడియా పోస్టులు, లైక్‌లు, షేర్‌లు, కామెంట్లు.. అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అమెరికా ప్రభుత్వానికి, దాని విధానాలకు వ్యతిరేకంగా ఉన్నా, హింసను, ఉగ్రవాదాన్ని, జాతి వివక్షను, లేదా ఏ ఇతర వివాదాస్పద అంశాలను సపోర్ట్ చేసినా, వీసాను నిరాకరిస్తున్నారు. సరదాగా పెట్టిన పోస్టులు, వ్యంగ్య వ్యాఖ్యలు కూడా అపార్థం చేసుకునే ప్రమాదం ఉంది.

US Visa Social Media : అమెరికా వీసా కావాలా..? మీ సోషల్ మీడియా సెట్టింగ్స్ మార్చాల్సిందే..!వీసాలపై అమెరికా కఠిన నిబంధనల వల్ల భారతీయ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చాలా మంది తమ పాత సోషల్ మీడియా పోస్టులను తొలగిస్తున్నారు లేదా ప్రైవేట్‌లోకి మారుస్తున్నారు. రాజకీయ, మతపరమైన, లేదా సామాజిక అంశాలపై గతంలో పెట్టిన పోస్టులను తొలగించుకుంటున్నారు. ఎందుకంటే, ఏది 'రెడ్ ఫ్లాగ్' అవుతుందో స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు జాగ్రత్త పడుతున్నారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా ఈ విషయంపై అమెరికాతో సంప్రదింపులు జరుపుతోంది, దరఖాస్తులను అర్హత ఆధారంగానే పరిశీలించాలని కోరుతోంది.మొత్తానికి, అమెరికా తన సరిహద్దు భద్రతను బలోపేతం చేయడానికి వీసా నిబంధనలను, ముఖ్యంగా సోషల్ మీడియా స్క్రూటినీని చాలా కఠినతరం చేసింది. దీనివల్ల అమాయకులైన విద్యార్థుల కలలు కూడా చెదిరిపోతున్నాయి. అమెరికా వెళ్లాలనుకునే ప్రతి ఒక్కరూ తమ డిజిటల్ ఫుట్‌ప్రింట్‌ను చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

## ఆవును చంపిందన్న కోపంతో పులిపై విషప్రయోగం.. ముగ్గురి అరెస్ట్



**మలై మహదేశ్వర -నవభూమి:** కర్ణాటక -కేరళ సరిహద్దుల్లో ఐదు పులులు మరణించాయి. మలై మహదేశ్వర వైల్డ్ లైఫ్ డివిజన్‌లో తల్లి పులి, నాలుగు కూనలు మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయం వెల్లడైంది. ఆవును పులి చంపిందన్న కోపంతో ఓ వ్యక్తి పులికి విషం పెట్టినట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్ట్ చేశారు.కర్ణాటకకు చెందిన ముదురాజు అనే వ్యక్తికి చెందిన ఆవును ఇటీవలే పులి వేటాడి చంపింది. ఎంతో అపురూపంగా పెంచుకుంటున్న ఆవును పులి చంపడంతో ముదురాజు కోపంతో రగిలిపోయాడు. ఎలాగైనా పులి పని పట్టాలని పథకం వేశాడు. మరో ఇద్దరితో కలిసి చనిపోయిన తన ఆవు కళేబరంలో విషం చల్లి.. పులికి ఎర వేశాడు. విషం పెట్టిన ఆవు కళేబరాన్ని తిని పులి, దాని నాలుగు కూనలు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ముదురాజుతోపాటు ఆయనకు సహరించిన నాగరాజు, కోనప్పుని పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 13 మంది మావోయిస్టుల లొంగుబాటు



**బీజాపూర్-నవభూమి:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా లో 13 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 8 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.23 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని అధికారులు తెలిపారు.కగార్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఎన్‌కౌంటర్‌లలో కీలక నేతలు మరణించారు. ఈ నేపథ్యంలో కొందరు మావోయిస్టులు అజ్ఞాతం వీడుతున్నారు. పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

## నా కుమార్తెలా ఇంకెంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలికావాలి..?

### కోల్‌కతా ఘటనపై ఆర్జీకార్ బాధితురాలి తండ్రి




**కోల్‌కతా-నవభూమి:** ఆర్జీకర్ హత్యాచార ఘటనను మరవక ముందే పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. పెండ్లికి నిరాకరించిందన్న అక్కసుతో కోల్‌కతా న్యాయ కళాశాలకు చెందిన 24 ఏండ్ల విద్యార్థిని పై అదే కళాశాల పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విద్యార్థి విభాగం నాయకుడు మరో ఇద్దరు విద్యార్థులతో కలసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది.

మరోవైపు అత్యాచారం ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ దారుణాన్ని ఆర్జీకార్ హత్యాచార బాధితురాలి తండ్రి తీవ్రంగా ఖండించారు. 'పశ్చిమ బెంగాల్‌లో మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదు. నా కుమార్తెలా ఇంకెంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలికావాలి..?' అంటూ ప్రశ్నించారు. తన కుమార్తె విషయంలో వేలాది మంది రోడ్లపైకి వచ్చి పోరాడినా, పరిస్థితుల్లో మార్పు రాకపోవడంపై ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం ఉదాసీనత వల్లే రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# పూరీ జగన్నాథుడి యాత్రలో అపశ్రుతి..

## 600 మందికి అస్వస్థత.. అసలేం జరిగిందంటే?



**ఒడిశా-నవభూమి:**ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. పూరీ నగర వీధులన్నీ జగన్నాథుడి నామస్మరణతో మార్మోగాయి. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ఈ రథయాత్రను ప్రత్యక్షంగా తిలకించేందుకు దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీ క్షేత్రానికి తరలివచ్చారు. ఇసుక వేస్తే రాలనంత జనంలో తీవ్రమైన రద్దీ, అధిక వేడి వాతావరణం కారణంగా పూరీలో భక్తులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు.దాదాపు 600 మందికిపైగా భక్తులు అస్వస్థతో ఆస్పత్రిలో చేరినట్లు అధికారులు వెల్లడించారు. 'శుక్రవారం జరిగిన రథయాత్ర సందర్భంగా దాదాపు 625 మంది భక్తులు అస్వస్థతకు గురయ్యారు. ఎండ, ఉక్కపోత, రద్దీ కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వారిని ఆస్పత్రుల్లో చేర్పించాల్సి వచ్చింది. వీరితో పాటు పలువురు భక్తులు జగన్నాథుడి రథాలను లాగేందుకు పోటీపడ్డారు. దీంతో పలువురు స్వల్పంగా గాయపడ్డారు' అని సంబంధిత అధికారులు వెల్లడించారు.అస్వస్థతకు గురైన చాలా మంది ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు రథయాత్రకు ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ విచ్చేసి జగన్నాథునితో పాటు సుభద్ర దేవీ, బలభద్రుని రథం లాగారు.

ఇదిలా ఉండగా.. నిన్నటికి నిన్న గుజరాత్‌లోని అహ్మదాబాద్ సమీపంలో గోల్‌వాడలోని జగన్నాథ స్వామి రథయాత్రలో విషాధం జరిగింది. రథయాత్ర సాగుతుండగా.. రోడ్డుకు ఇరువైపులా భక్తులు బారులు తీరి నిలబడ్డారు. ఈ సమయంలో ఉత్సవంలో పాల్గొన్న ఏనుగుల్లో ఒకటి.. అదుపుతప్పి జనాలపై దూసుకొచ్చింది. గట్టి గట్టిగా ఘీంకారం చేస్తూ.. ఎదురుగా ఉన్న భక్తులను తొండంతో అటూ ఇటూ పడేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అయ్యాయి.అయితే ఆ ఏనుగును నియంత్రించడానికి మావటిలు తీవ్రంగా శ్రమించారు. ఏనుగు దాడిలో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు. ఈ సంఘటన తరువాత 17 ఏనుగుల్లో 3 ఏనుగులను యాత్ర నుంచి తప్పించారు. ఏనుగు అదుపుతప్పిన ఘటన నేపథ్యంలో.. అధికారులు, పోలీసు సిబ్బంది, వాలంటీర్ల, రథయాత్రలో విజిల్స్ వాడకూడదని స్పష్టంగా సూచనలు జారీ చేశారు. అసౌకర్యం కలిగించే శబ్దాలు, జంతువులను ఇబ్బందికి గురిచేయవచ్చని అంచనా వేసి ఈ నిర్ణయం తీసుకున్నారు.

## హిందీకి మేం వ్యతిరేకం కాదు.. కానీ ప్రైమరీ స్కూల్ స్థాయిలో వద్దు : శరద్‌పవార్



**న్యూఢిల్లీ-నవభూమి:**మహారాష్ట్ర ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకం కాదని, అయితే 1 నుంచి 4 తరగతుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా హిందీ నేర్చుకోవాలని నిబంధన విధించడం మాత్రం తగదని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. 5వ తరగతి నుంచి హిందీ నేర్చుకోవడం విద్యార్థులకే మంచిదన్నారు.భాషా వివాదాలపై శుక్రవారం పవార్ స్పందిస్తూ.. దేశంలో 55 శాతం మంది మాట్లాడే హిందీని అలక్ష్యం చేయలేమన్నారు. మరాఠా, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో 1 నుంచి 5వ తరగతి వరకు హిందీని మూడోభాషగా బోధించాలని గత వారం మహారాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులతో వివాదం మొదలైంది.మహారాష్ట్ర విద్యార్థులపై హిందీని రుద్దే ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని, జూలై 5, 7 తేదీల్లో విడివిడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శివసేన (ఉద్ధవ్), మహారాష్ట్ర నవ నిర్మాణసేన పార్టీలు గురువారం ప్రకటించాయి. మరాఠీ మూలాలు రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం భాషాపరమైన ఎమర్జెన్సీని విధిస్తోందని విమర్శలు చేశాయి.

## దేవుని గుడికి ఏనుగును బహూకరించిన నటి త్రిష



**న్యూఢిల్లీ-నవభూమి:**నటి త్రిష చెన్నై కి చెందిన పీపుల్ ఫర్ కెటిల్ ఇన్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి దేవుని గుడికి యాంత్రిక ఏనుగును బహూకరించారు. అరుప్పుకోట్టై లోని శ్రీ అష్టలింగ ఆదిశేష సెల్వవినాయకర్ ఆలయానికి వారు 'గజ' అనే పేరుగల యాంత్రిక ఏనుగును బహుమతిగా ఇచ్చారు.ఆ యాంత్రిక ఏనుగును సంప్రదాయ మంగళవాయిద్యాల చప్పుళ్ల మధ్య అందజేసినట్లు పీఎఫ్‌సీఐ నిర్వాహకులు తెలిపారు. కాగా ఆలయ వేడుకల కోసం యాంత్రిక ఏనుగును బహూకరించడం తమిళనాడులో ఇదే తొలిసారి.

# ఎంపీ కారు డ్రైవర్‌కు రూ.150 కోట్ల విలువైన భూమి గిఫ్ట్‌గా ఇచ్చిన నిజాం వారసులు!



**మహారాష్ట్రనవభూమి:**ఓ ఎంపీ డ్రైవర్‌కు రూ.150 కోట్ల విలువైన భూమిని గిఫ్ట్‌గా ఇవ్వడం మహారాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ప్రజాప్రతినిధి వద్ద కారు డ్రైవర్‌గా పనిచేసే వ్యక్తికి హైదరాబాద్ పాలకులు నిజాం దివాన్ సాలార్ జంగ్ వారసులు ఏకంగా రూ.150 కోట్ల విలువైన భూమిని బహుమతిగా ఇచ్చారు. ఈ విషయంపై ఒక లాయర్ ఫిర్యాదు చేయడంతో ఆర్థిక నేరాల విభాగం అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. శివసేన పార్టీకి చెందిన ఎంపీ సందీప్ భూమ్రే డ్రైవర్‌కు ఇంత పెద్ద మొత్తంలో భూమి ఎలా వచ్చిందనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. శివసేన ఎంపీ సందీప్ భూమ్రే, ఆయన కుమారుడు ఎమ్మెల్యే విలాస్ వద్ద జావెద్ రసూల్ షేక్ అనే వ్యక్తి గత 13 ఏళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి ఛత్రపతి శంభాజీనగర్‌లో నిజాం దివాన్ వారసులు రూ.150 కోట్ల విలువైన మూడు ఎకరాల భూమిని గిఫ్ట్‌డీడ్ కింద రాసిచ్చారు.ముజాహిద్ ఖాన్ అనే లాయర్ ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ నవాబు నిజాం దివాన్ సాలార్ జంగ్ కుటుంబానికి చెందిన వారసులు ఆ భూమి కోసం చాలా కాలం న్యాయపోరాటం చేశారని ముజాహిద్ తెలిపారు. 2022లో వారికి అనుకూలంగా తీర్పు రావడంతో ఆ భూమిని దక్కించుకోగలిగారని ఆయన అన్నారు. అలాంటి విలువైన భూమిని రక్తసంబంధం లేని వ్యక్తికి గిఫ్ట్ డీడ్‌గా ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ వివాదంపై జావెద్‌ను పోలీసులు విచారించినట్లు సమాచారం. దివాన్ వారసులతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని, అందుకే వారు తనకు ఆ భూమిని రాసిచ్చారని జావెద్ చెప్పినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న విచారణకు తాను పూర్తి సహకారం అందిస్తున్నానని, అవసరమైన పత్రాలను పోలీసులు కోరినట్టే సమర్పించానని అతడు చెప్పారు.శివసేన (మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గం) ఎమ్మెల్యే విలాస్ మాట్లాడుతూ పోలీసులు తనను సంప్రదించారని చెప్పారు. అయితే, ఈ భూమి బదిలీ గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు. "అతను మా డ్రైవర్ అయినా, అతని వ్యక్తిగత నిర్ణయాలను మేము నియంత్రించలేం... హిబానామా ఒక చట్టబద్ధ పత్రం. భూమి ఇచ్చారంటే అది జావెద్ వ్యక్తిగత విషయం" అని విలాస్ అన్నారు. పోలీస్ కమిషనర్ ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ.. పర్భాణికి చెందిన లాయర్ ముజాహిద్ ఖాన్ ఈ ఫిర్యాదుపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గిఫ్ట్ డీడ్‌పై సంతకం చేసిన వారితో పాటు సంబంధిత కుటుంబసభ్యులకు సమన్లు జారీ చేశామని ఆయన చెప్పారు. డ్రైవర్‌కు, దివాన్ వారసులకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు.ఎకనమిక్ అఫెన్స్ వింగ్ ఇన్స్పెక్టర్ సంభాజీ పవార్ తెలిపిన దాని ప్రకారం "జావెద్ ఆదాయ వివరాలు, ఐటి రిటర్నులు, ఆస్తుల మూలాలు అన్నింటినీ పరిశీలిస్తున్నాం. అంతటి భారీ విలువైన భూమి ఎందుకు బహుమతిగా ఇచ్చారో ఆయన స్పష్టంగా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.'హిబానామా సాధారణంగా రక్త సంబంధులకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. జావేద్‌కు సాలార్ జంగ్ వారసులతో ఏ బంధమూ లేదు, ఇంకా వారు వేరే మత విభాగాన్ని అనుసరిస్తారని తెలిపారు. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన సాలార్ జంగ్ కుటుంబ సభ్యులకు నోటీసులు పంపినప్పటికీ వారు ఇంకా స్పందించలేదు. దీంతో మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అటు, ఈ వ్యవహారం మహారాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## లా స్టూడెంట్‌పై గ్యాంగ్‌రేప్.. కాలేజీ సెక్యూరిటీ గార్డు అరెస్ట్

**న్యూఢిల్లీ-నవభూమి:**ఆర్జీకర్ హత్యాచార ఘటనను మరువక ముందే పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. పెండ్లికి నిరాకరించిందన్న అక్కసుతో కోల్‌కతా న్యాయ కళాశాలకు చెందిన 24 ఏండ్ల విద్యార్థినిపై అదే కళాశాల పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విద్యార్థి విభాగం నాయకుడు మరో ఇద్దరు విద్యార్థులతో కలసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో అరెస్ట్ జరిగింది.సౌత్ కోల్‌కతా లా కాలేజీ సెక్యూరిటీ గార్డు ను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అధికార టీఎంసీ విద్యార్థి విభాగం నాయకుడితోపాటు మరో ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జూన్ 15న సెక్యూరిటీ గార్డు గదిలో బాధితురాలిపై దాడి జరిగినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.

# కేంద్రం సంచలన నిర్ణయం..: ఇకపై అన్ని ద్విచక్రవాహనాలకు యాంటీ లాక్ బ్రేకింగ్ వ్యవస్థ



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇకపై మన దేశంలో ఉత్పత్తి అయ్యే అన్ని రకాల ద్విచక్ర వాహనాలకు యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్) తప్పనిసరి చేస్తూ కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం రహదారి భద్రతను మెరుగు పరచడానికి, వాహనదారులకు ప్రమాదాలను తగ్గించడానికి తోడ్పడుతుండగా.. 2026 జనరి నుంచి అమలు చేయాలని చూస్తోంది. అంతేకాకుండా వాహన తయారీదారులు కొనుగోలుదారులకు రెండు హెల్మెట్లను కూడా అందించాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ద్విచక్ర వాహనాల భద్రతను గణనీయంగా పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి 2026 నుంచి ఉత్పత్తి అయ్యే అన్ని రకాల టూ-వీలర్లకు యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ తప్పనిసరి చేయాలని ఆదేశిస్తూ.. నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం రహదారి భద్రతను మెరుగుపరచడంతో పాటు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు భారత దేశంలో అత్యధికంగా ఉపయోగించే రవాణా సాధనాలు. అయితే ప్రమాదాల రేటులో కూడా వీటి వాటా గణనీయంగా ఉంది. అకస్మాత్తుగా బ్రేక్ వేసినప్పుడు చక్రాలు లాక్ అయి, వాహనం అదుపుతప్పి పడిపోవడానికి దారి తీస్తుంది. ముఖ్యంగా తక్కువ పట్టు ఉన్న రోడ్లపై లేదా అత్యవసర పరిస్థితుల్లో ఇది మరింత ప్రమాదకరంగా మారు తోంది. ఈక్రమంలోనే వ్యవస్థ ఈ సమస్యను నివారిస్తుందని అధికారులు గుర్తించారు. బ్రేక్ వేసినప్పుడు చక్రాలు లాక్ కాకుండా ఇది నియంత్రిస్తుండగా.. తద్వారా వాహనదారుడు జారిపోయే, క్రాష్ అయ్యే ప్రమాదాన్ని తగ్గిస్తూ సురక్షితంగా బ్రేక్ వేయడానికి సహాయ పడుతుంది.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వ్యవస్థ ద్విచక్ర వాహన ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలదు. ఇది తక్కువ సమయంలో మరింత సమర్థవంతంగా బ్రేక్ వేయడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా తడి రోడ్లపై, ఇసుక లేదా కంకర ఉన్న ఉపరితలాలపై లేదా అత్యవసర బ్రేకింగ్ సమయంలో అమూల్యమైన భద్రతను అందిస్తుంది. ఇప్పటికే 125సీసీ అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలకు లేదా కంబైన్డ్ బ్రేకింగ్ సిస్టమ్ తప్పనిసరిగా ఉన్నప్పటికీ.. ఇప్పుడు అన్ని రకాల, అన్ని సామర్థ్యాల వాహనాలకు దీన్ని వర్తింపజేయాలని కేంద్రం నిర్ణయించింది.

**రెండు హెల్మెట్లు కూడా సరఫరా..!**

ఈ కొత్త నిబంధన వాహన తయారీదారులపై కొంత భారాన్ని మోపినప్పటికీ.. దీర్ఘకాలంలో ఇది రోడ్డు భద్రతకు ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. వాహన తయారీదారులు జనవరి 2026 నాటికి తమ ఉత్పత్తి ప్రక్రియలను వ్యవస్థతో అనుకూలంగా ఉండేలా మార్చుకోవాల్సి ఉంటుంది.

## ఇక మందులూ మాట్లాడుతాయ్.. ఔషధాల లేబులింగ్‌లో కేంద్రం భారీ ప్రక్షాళన



న్యూఢిల్లీ :-నవభూమి: ఔషధాలపై రోగులలో మరింత విశ్వాసాన్ని పెంచేందుకు ఔషధాల ప్యాకేజింగ్‌కు సంబంధించి భారీ ప్రక్షాళన చేపట్టనున్నది. ఇందులో భాగంగా ఇక ఔషధాల లేబుళ్లపై ఉండే క్యూఆర్ కోడ్‌లు మాటల రూపంలో కూడా వినడంతోపాటు బ్రెయిలీ కార్డులు, మరింత స్పష్టంగా కనిపించే లేబుళ్లను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నది. ఔషధాల లేబుళ్ల గురించి వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించి చూపులేని వారికి కూడా ఔషధాల ప్యాకేజింగ్‌పై పూర్తి అవగాహన కలిగే విధంగా ఔషధ నియంత్రణ సంస్థ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్(సీడీఎస్‌సీఓ) ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు న్యూస్ 18 ఓ కథనాన్ని ప్రచురిం చింది. డ్రగ్ కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ) ఇచ్చే సిఫార్సులను పురస్కరించుకుని ప్యాకేజింగ్‌కి సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిశీలించేందుకు ఓ ఉప కమిటీని సీడీఎస్‌సీఓ ఏర్పాటు చేస్తుంది. ఔషధ ఉత్పత్తులకు లేబులింగ్‌పై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన డీసీసీ వివిధ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కమిటీ సిఫార్సులను పంపించనున్నది. సులభంగా చిరిగిపోయే పేపర్‌పైన ముద్రిస్తున్న ఎక్స్‌పైరీ తేదీలు, లేబుళ్లపై ముద్రిస్తున్న అక్షరాలు మరీ చిన్నవిగా, చదవడానికి వీల్లేని విధంగా ఉండడం వంటి ఫిర్యాదులను ప్రభుత్వం డీసీసీ దృష్టికి తీసుకువెళ్లింది. జూన్ 17న జరిగిన సమావేశంలో డీసీసీ దృష్టికి వచ్చిన ఫిర్యాదులలో మెడిసిన్ పేర్లను ఒకే చోట ముద్రించడం, బ్రాండెడ్ ఔషధాల నుంచి జనరిక్ ఔషధాలు ప్రత్యేకంగా కనపడేందుకు వీలుగా ఒకే సింబల్ ఉండేలా చూడడం వంటివి ఉన్నాయి. వినియోగదారుల నుంచి వచ్చిన అన్ని ఫిర్యాదులను కమిటీ సవివరంగా చర్చిస్తుందని ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు.

## సంక్షోభంలో విమానయానం

2025 జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం, దాదాపు 275 మంది ప్రాణాలను బలిగొన్న ఆ ఘోర ఘటన, భారతదేశ విమానయాన రంగాన్ని మళ్లీ కేంద్రంగా నిలిపింది. ఈ దుర్ఘటనలో కేవలం ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడటం, ఆ ప్రమాద తీవ్రతను పదునుపెడుతుంది. ఈ సంఘటన వాస్తవానికి ఒక్కటే కాదు. గత పదేళ్లుగా ఆవిర్భవిస్తున్న సంఘటనలు, సంస్థల పతనాలు, మౌలిక సదుపాయాల లోపాలు, ఉద్యోగుల అసంతృప్తి, ఇంజిన్ సమస్యలు అన్నీ కలసి భారత విమానయాన రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేశాయి. భారతీయ విమానయాన రంగం, కొన్ని సంవత్సరాల క్రితం వరకు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంగా గుర్తింపు పొందింది. అయితే ప్రస్తుతం పరిస్థితి భిన్నంగా ఉంది. ఎన్నో విమానాలు నేలకే పరిమితమవుతున్నాయి. ఇంజిన్ సమస్యల కారణంగా నిలిచిపోయిన ఫ్లీటు సంఖ్య గణనీయంగా పెరిగింది. వాణిజ్య విమానయాన రంగంలో భాగంగా ఉన్న గోఎయిర్ వంటి సంస్థలు ప్రత్యక్షంగా సంక్షోభంలోకి వెళ్తుండగా, ఇండిగో వంటి దిగ్గజాలు కూడా ప్రాట్ %డ% విట్నీ ఇంజిన్ల సమస్యల కారణంగా వ్యాపారంగా ఒత్తిడికి గురవుతున్నాయి. ఈ ఇంజిన్లలో చోటుచేసుకుంటున్న మెకానికల్ లోపాలు, పౌడర్ మెటల్ కంటామినేషన్ వంటి సమస్యలు గాలిలో ఉండే విమానాలను ఆపసోపాలు పెట్టేలా చేస్తున్నాయి. ప్రయాణికులకు అవసరమైన స్థిరత్వం, భద్రత, కాలపాలన వంటి అంశాలన్నీ తుడిచిపెట్టినట్లుగా ఉన్నాయి. ప్రయాణికుల విశ్వాసం క్షీణిస్తోంది. టిక్కెట్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కాని అందుకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు మెరుగుపడటం లేదు. భారతీయ విమానయాన రంగానికి మరో ప్రధాన సమస్యగా మారినది పైలట్ల కొరత. 2023లో ఆకాశ ఎయిర్ సంస్థ నుండి 43 మంది పైలట్లు ఆకస్మాత్తుగా రాజీనామా చేయడం, ఆ సంస్థ వందలాది రూట్లను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం ఆ సంస్థకే పరిమితం కాదు. ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి సంస్థలు కూడా సామర్థ్యానికి మించి పనిచేయాల్సిన పరిస్థితిలో పైలట్లపై ఒత్తిడి పెడుతున్నాయి. ఇది భద్రతకు పెనుముప్పుగా మారుతోంది. విమానాశ్రయాల మౌలిక సదుపాయాల దుస్థితి కూడా తలెత్తిన మరో ఆందోళనకర అంశం. 2024 జూన్‌లో ఢిల్లీ టెర్మినల్-1లో భాగం కూలిపోవడం, గాయాలు, మరణం కలిగించడంతో భారత విమానాశ్రయాల్లో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. అత్యంత అధిక ప్రయాణికుల సంఖ్యను స్వీకరిస్తున్న విమానాశ్రయాలు, అదే స్థాయిలో భద్రత, నిర్వహణ వ్యవస్థలను మెరుగుపరచడంలో విఫలమవుతున్నాయి. పూర్వపు భారీ కంపెనీల కుప్పకూలిపోవడం కూడా ఓ గుణపాఠం. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ లగ్జరీ సేవల వ్యూహంతో విఫలమవగా, జెట్ ఎయిర్‌వేస్ అప్పులు, పోటీ ఒత్తిడిని తట్టుకోలేక 2019లో మూతపడ్డాయి. ప్రభుత్వ పరిపాలనలో ఉన్న ఎయిర్ ఇండియా కూడా సంవత్సరాల తరబడి నష్టాలను మోయాల్సి వచ్చింది. టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత కొన్ని పాజిటివ్ మార్పులు కనిపించినా, సమస్యల గుట్టవేసేలా తయారవుతున్నాయి. ప్రమాదాల తీవ్రత, సంస్థల ఆర్థిక అస్థిరత, పైలట్ల కొరత, ఇంజిన్ సాంకేతిక లోపాలు ఇవన్నీ కలిపి విమానయాన రంగాన్ని నెమ్మదిగా పతన బాటలోకి నెట్టుతున్నాయి. ఈ రంగాన్ని ఆదుకోవాలంటే కేవలం మానవ తప్పిదాలపై విమర్శలు చేయడం సరిపోదు. బదులుగా, ప్రభుత్వ పాలనా శక్తిని ప్రదర్శించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. భద్రతా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకురావడం, పైలట్ శిక్షణ అకాడెమీలను పెంచడం, ప్రయివేట్ సంస్థలకు ఆర్థిక పునరుజ్జీవన ప్యాకేజీలు అందించడం, విమానాశ్రయాల ఆధునీకరణపై దృష్టిపెట్టడం అనివార్యంగా మారింది. మరోవైపు ప్రయాణికులకు ప్రయాణ భద్రతను హామీ ఇచ్చే విధంగా నియంత్రణా సంస్థలు పనిచేయాల్సిన అవసరం ఉంది. డీజీసీఏ వంటి సంస్థలు కేవలం లైసెన్స్ ఇచ్చే సంస్థలుగా కాక, విమానయాన నాణ్యతపై నిఘా పెట్టే బాధ్యతతో పనిచేయాలి. మొత్తానికి చెప్పాలంటే, భారతదేశం ప్రపంచ మూడవ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా ఎదిగే అవకాశాలున్నా, ఈ అవకాశాలను వాస్తవంగా మారుస్తుందా? లేక నిబంధనలు, మౌలిక సదుపాయాల లేమి, పాలనా వైఫల్యం అన్నిటి కలయికగా గాలిలోనే ఉండిపోతుందా? అనే ప్రశ్నలు మిగులుతున్నాయి.

భారతీయ విమానయాన రంగం భవిష్యత్తును పరిగణలోకి తీసుకుంటే, ఇది కేవలం వాణిజ్య పరంగా గాక, వ్యూహాత్మకంగా కూడా దేశ అభివృద్ధికి కీలకంగా మారనుంది. విమానయాన రంగం అభివృద్ధి చెందితే, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. విమానాశ్రయాలు, విమానాలు, భద్రతా సిబ్బంది, పైలట్లు, మెయింటెనెన్స్ ఇంజినీర్లు ఇలా అనేక రంగాల్లో ఉద్యోగావకాశాలు కలుగుతాయి. పైగా, ఇతర ప్రాంతాల్లోని ప్రజలకు సులభమైన ప్రయాణ సౌలభ్యం, సమయ సేవ, విపత్తు సమయంలో సహాయక చర్యలలో వేగవంతమైన స్పందన వంటి అంశాలు కూడా విమానయాన రంగంలోని మెరుగుదలకు బలమైన నిదర్శనాలు కావచ్చు. అయితే, ఈ అభివృద్ధికి ముందు ఉండాల్సింది స్పష్టమైన దారిదేశం. ప్రభుత్వ విధానాల్లో స్పష్టత ఉండాలి. విభిన్న ఎయిర్‌లైన్ల మధ్య సమర్థవంతమైన పోటీకి ప్రోత్సాహం ఇవ్వాలి. విదేశీ పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించాలి. సాంకేతికతలో అభివృద్ధిని స్వీకరించాలి. గ్రౌండింగ్, మెకానికల్ లోపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులను కేటాయించి, నిపుణుల సమితులను నియమించాలి. విమానయాన భద్రతను రిటైర్ అయిన పైలట్లు, అంతర్జాతీయ నిపుణుల సహకారంతో విశ్లేషించాలి. ఇదే సమయంలో ప్రయాణికుల హక్కులు, హామీలు బలపడాలి. విమాన ఆలస్యం, రద్దు, భద్రతా లోపాల వలన కలిగే నష్టం కోసం బీమా సేవలను అభివృద్ధి చేయాలి. టిక్కెట్ల ధరల్లో పారదర్శకత ఉండాలి. అవసరమైతే రేగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసి విమానయాన రంగ సమస్యలపై బహిరంగ విచారణలు జరిపి ప్రజలతో నేరుగా కమ్యూనికేషన్ జరిపే విధానాన్ని అవలంబించాలి. మొత్తానికి చెప్పాలంటే, భారతదేశం ప్రపంచ మూడవ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా ఎదిగే అవకాశాలున్నా, ఈ అవకాశాలను వాస్తవంగా మారుస్తుందా? లేక నిబంధనలు, మౌలిక సదుపాయాల లేమి, పాలనా వైఫల్యం అన్నిటి కలయికగా గాలిలోనే ఉండిపోతుందా? అనే ప్రశ్నలు మిగులుతున్నాయి. దీనికి సమాధానం ప్రభుత్వ విధానాలు, పారదర్శక నిర్వహణ, ప్రయాణికుల విశ్వాసం పునరుద్ధరణలోనే ఉంది.

# జలాల పేరుతో ప్రాంతీయ ఉద్రిక్తతలు



భారతదేశం వంటి విస్తారమైన భూభాగం గల దేశంలో నీటి వనరులు సహజసిద్ధంగా ప్రాంతీయ వివిధత్వానికి లోబడి ఉంటాయి. నదుల ఒడ్డు మీదే నాగరికతలు వికసించాయి, వ్యవసాయం పెరిగింది, సాంకేతికత విస్తరించింది. కానీ అదే నదులు రాజకీయ వేడి శిఖరాలను తాకుతున్నాయంటే అది శాశ్వత అభివృద్ధికి అడ్డుపడే దురదృష్టకర దృశ్యమే. ప్రత్యేకంగా తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య గోదావరి, కృష్ణా నదుల జలాలపై తలెత్తిన వివాదాలు ఈ సందర్భంలో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. పోలవరం%-%బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై కొనసాగుతున్న ఆరోపణలు, ప్రతిపక్షాల విమర్శలు, కేంద్రం వైఖరి, న్యాయ వ్యవస్థకు వెళ్లిన కేసులు, అర్ధాంతర రాజకీయం అన్నీ కలిపి ఇది ఒక రాజకీయ ప్రయోజనాల కోసం నదీ నీటిని ఆయుధంగా మలచిన సంక్లిష్ట ఉదాహరణగా మిగిలిపోతున్నది.

నదీ జలాల పంపకం, వాటిపైన హక్కులు, వాటి వినియోగానికి సంబందించిన శాస్త్రీయ అంశాలు ఎంతో సంక్లిష్టం. ప్రాజెక్టుల ప్రణాళిక, వాటికి జలవనరుల కేటాయింపు, పరిసర రాష్ట్రాల ప్రయోజనాల సమతుల్యత, పరస్పర అవగాహన వంటి విషయాలపై కేంద్ర జలాయఘాద్య సంస్థలు నిర్ధారించిన ప్రాథమిక ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉంది. కానీ వాస్తవ పరిస్థితి చూస్తే ఆ ప్రమాణాలు బహుళసార్లు ప్రాంతీయ రాజకీయ లబ్ధికి తాకట్టు పడుతున్నాయనే భావన బలపడుతోంది.

పోలవరం ప్రాజెక్టు ౦ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు, విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌కి కీలకమైన జీవనాడిగా మారింది. దీనిలో భాగంగానే 'పోలవరం-బనకచర్ల' అనుసంధాన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. ప్రధానంగా వరద కాలంలో సముద్రంలో కలిసిపోతున్న 200 టీఎంసీల నీటిని తిరిగి రాయలసీమకు తరలించే ఈ ప్రణాళిక, రాష్ట్ర వ్యవసాయ భవిష్యత్తుకు కీలకమైన దిశగా ఉంది. ఈ ప్రక్రియ ఎగువ రాష్ట్రాలకు నష్టాన్ని కలిగించదన్న నిమ్మల రామానాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు సాంకేతికంగా అర్థవంతంగా కనిపిస్తున్నప్పటికీ, రాజకీయ వాస్తవాలు వేరే తాలూకు కథ చెబుతున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం, అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల వైఖరులు ఈ విషయంలో స్పష్టంగా ఏకాభిప్రాయానికి రాకపోవడం గమనార్హం. కేంద్రానికి పలు సూచనలు, న్యాయపోరాటానికి సిద్ధత ప్రకటించడం, అఖిలపక్ష సమావేశాలు, రైతుల్లో అసంతృప్తిని రెచ్చగొట్టే ప్రకటనలు%ఖ్రీశ్రీ¯ష్ట్రవంవ అఅఙఅఝ్వ ¯ష్ట్రవ ఞఋజూశీఅఱఓ్ఱశీఅ శీట ఞ్వతీ జూశీశ్రీఱఉఎం%. పైగా గోదావరి నీటి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా, కృష్ణా జలాల అంశాన్ని కలిపి, అన్ని విభిన్న నదీ వ్యవస్థల మధ్య పరస్పర ఆధారపాటు లేదన్న పరిపాటిని రాజకీయ రీతిలో అర్థవంతంగా మలచడం కూడా ఈ వివాదంలో కొత్త మలుపులు తెస్తోంది.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు "ఏపీ 1000 టీఎంసీలు గోదావరి నీటికి, 500 టీఎంసీలు కృష్ణాకు బ్లాంకెట్ ఎన్‌ఓసీ ఇస్తే అభ్యంతరం లేదు" అన్నివైపుల నుంచి స్పష్టతను సూచించవచ్చేమో కానీ, అదే సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావు దాన్ని తిరస్కరించి, ఆ సంఖ్యలు తక్కువగా పేర్కొన్నారని విమర్శించడంతో **Telangana internal contradictions** బయటపడుతున్నాయి. ఇదే సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు స్పందన మాత్రం తూగే బరువు మీద నిలిచినట్టు ఉంది ౦ "మేం నీటిని లభ్యత మేరకే వాడుకుంటాం, మీకూ కట్టుకోండి" అనే సమాధానంలో సామరస్య భావన కనిపించినా, రాజకీయ వ్యవహారంలో దానికి మద్దతు రావడం లేదు.

ఇప్పటి వరకు అమలులో ఉన్న బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను **Telangana** ప్రభుత్వం సరైన స్థాయిలో గుర్తించకపోవడం, అంతర్జల ఒప్పందాలను రాజకీయంగా వక్రీకరించడం వలన వివాదం మరింత ముదురుతోంది. ప్రాజెక్టుల వారీగా బచావత్ కేటాయించిన జల వనరులను విస్మరించి, "అవి ప్రాజెక్టుల వారీగా ఇవ్వలేదంటూ" వాదనలు దూర్చడం న్యాయపరంగా గౌరవించదగినది కాదు. పైగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విషయంలో కూడా తెలంగాణ అభిప్రాయం, ఏపీ అభిప్రాయం, మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాల వైఖరులు అన్నీ వేర్వేరుగా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల నదీ నీటి పంపకాల విషయంలో స్పష్టత లేకపోవడం, స్పష్టత లేకపోవడం వలన రాజకీయ పునాదుల మీద చర్చలు జరుగుతుండడం అత్యంత ప్రమాదకరమయ్యింది.

ఇక ఆచరణాత్మకంగా చూస్తే, పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి శ్రీశైలం జలాశయం నుంచి 800 అడుగుల నీటిమట్టం నుంచి నీరు తీసుకోవడమే కాకుండా, అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండానే ప్రాజెక్టును ముందుకు నెట్టడాన్ని గమనించాలి. విభజన చట్టంలో ఎటువంటి ప్రస్తావన లేకున్నా, కేంద్ర అనుమతి లేకున్నా ఒక రాష్ట్రం తానేగా నిర్ణయాలు తీసుకుంటే, అదే తప్పని మరొకరికి వ్యతిరేకంగా ఎత్తుగడగా మలచడం ఎంతవరకు న్యాయ సమర్థన పొందగలదు?

ఇక్కడే అసలు సమస్య ఉన్నది ౦ రాజకీయ పార్టీలు తాము ప్రతినిధిస్తున్న ప్రాంతాలకు మాత్రమే పట్టు ఉండాలనుకోవడం, పక్క రాష్ట్ర ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకపోవడం, లేదా వాటిని విస్మరించగల శక్తి తమకుందనుకునే తప్పుడు ఆత్మవిశ్వాసం ఇది నదీ నీటుల ప్రణాళికల విషయంలో సమగ్రతను నాశనం చేస్తోంది. గోదావరి-కృష్ణా వనరులు పంచకోవడం ఒక తత్వపరమైన అంగీకార వ్యవస్థకు చెందాలి కానీ, ఇది బహుళపక్ష రాజకీయాల ఆటలో బలయ్యే సాధనంగా మలచబడ్డ నాటికి భారత నదీ పాలనా వ్యవస్థపైనే భయంకరమైన ప్రభావాలు ఏర్పడతాయి.

అంతే కాదు, కేంద్ర ప్రభుత్వం పాత్ర కూడా ఈ వ్యాసంలో తీవ్రంగా పరిగణించాల్సిన అంశం. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు నోటిఫికేషన్ ప్రక్రియలో ఆలస్యం, వాటిపై పునరాలోచనల కోణం లేకపోవడం, రాష్ట్రాల మధ్య తలెత్తిన అభ్యంతరాలపై చురుకైన తీరును చూపకపోవడం ౦ ఇవన్నీ సమస్యలను విస్తృతంగా పెంచుతున్నాయి. నిజానికి, ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం కేంద్రం ప్రత్యేకంగా ఒక నదీ జల సమన్వయ ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలి. ఈ సంస్థ నదుల మీద అన్ని రాష్ట్రాల ప్రాజెక్టుల సమీక్ష, వాటి సామర్థ్యాలకు అనుగుణంగా జలాల పంపకంపై తటస్థంగా పర్యవేక్షణ చేయాలి. అప్పుడే రాష్ట్రాల మధ్య నమ్మకం, చర్చల ప్రాతిపదిక, శాంతియుత పరస్పర సహకారం సాధ్యమవుతుంది.

ఇక చివరికి చూడాల్సింది ౦ రాజకీయాలపై నీటి ప్రభావం కాదు, నీటి పట్ల రాజకీయాల ప్రభావం. 'మాకు నష్టం కాకపోయినా ఇతరులు లాభపడకూడదు' అనే ధోరణి విడనాడితే, నదీ జలాలను సుహృద్భావంగా పంచుకోవడం కష్టమయ్యే పనికాదు. అవసరమైతే రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర స్థాయిలో "అంతర్రాజ్య జలాలపై సమగ్ర పాలన" కోసం కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఏర్పడవచ్చు. ఇది ఒక్క ఆంధ్రప్రదేశ్%-%తెలంగాణ మధ్య సమస్య కాదని, భారతదేశం మొత్తం మీద తలెత్తే అనేక నదీ వివాదాలకు మూలం ఇదే భావదోషం అనే విశ్లేషణ అవసరం.

కాబట్టి, వాస్తవానికి రాజకీయ నాయకులు, నీటిని ఓ సాధనంగా కాకుండా ఓ బాధ్యతగా చూడాలి. అది పరస్పర ఒప్పందాలకు గౌరవం చూపించే పద్ధతిలో చర్చలు జరిపే పౌరత మనుగడకి మార్గం చూపుతుంది. లేకపోతే, ప్రతి వేసవిలో నీటి మిగులు న్యాయపోరాటంగా మారుతుంది. ప్రతి వర్షాకాలం కొత్త ఆరోపణల జల ప్రవాహంగా మారుతుంది. చివరికి రాష్ట్రాల మధ్య చిచ్చుగా మారుతుంది. సముద్రంలో కలిసిపోతున్న నీటిని వాడుకునే న్యాయమైన హక్కు కోసం రాష్ట్రాలు పోరాడే స్థాయిలో ఉండాలి కానీ, ఒకరి హక్కును మరొకరు అపహరిస్తామన్న అనుమానాల కోణంలో ఈ చర్చలు సాగితే, సమస్యలు నీటిలాగే పాకిపోతూ నదీ భవిష్యత్తును విషవృక్షంగా మారుస్తాయి.

-సహాయ

# ఫ్లోరోసిస్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలి



తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా పేరు వినగానే గుండె ఆవేదనతో నిండుతుంది. ఈ జిల్లా, అత్యంత దారుణమైన ఆరోగ్య ముప్పు ఫ్లోరోసిస్‌తో శపించబడి ఉన్న భూభాగంగా నేటికీ గుర్తింపు పొందుతోంది. ఈ వ్యాధి కారణంగా వేలాది మంది జీవితాలు అంధకారంలోకి జారిపోయాయి. మర్రిగూడ, నార్కెట్‌పల్లి, గట్టుప్పల్, చౌటుప్పల్, నాంపల్లి, సంస్థాన్ నారాయణపురం వంటి మండలాల్లో ప్రతి ఊరు ఒక హృదయవిదారక కథ చెబుతోంది. ఏటా వందలాది ప్రజలు చేతులా వంకరగా, కాళ్ళు గంగరవెల్లా, మెడలు వంగినట్టుగా మారిపోతూ బతుకు బతుకుగా కాకుండా శాస్త్రం గుర్తించలేని శాపంగా మారిపోతున్నారు. ఇది సహజంగా కలిగే జీవనశైలి సమస్య కాదు. ఇది పాలకుల అలక్ష్యపు పర్యవసానం. ఇది దాహార్తిగా నీటి తాగిన ప్రజలకు పాలన వ్యవస్థ తీరని అపకీర్తిగా మిగిలిన వ్యాధి. ఫ్లోరోసిస్ అనేది అధిక ఫ్లోరైడ్ కలిగిన తాగునీటిని వినియోగించడం వలన కలిగే దీర్ఘకాలిక, బలహీనత కలిగించే, సాధారణ పద్ధతుల్లో చికిత్స చేయలేని వ్యాధి. దీన్ని శారీరకంగా చూస్తే ఇది మసులులు, ఎముకలు, కండరాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. అయితే దీని ప్రభావం మానవ జీవన ప్రమాణాలపై చూపే ప్రభావం మాత్రం కన్నీరు తెప్పించే స్థాయిలో ఉంటుంది. ఒక రైతు చేతులు నిక్కబొడచే తిప్పలేని స్థితిలోకి వచ్చి, తన పొలంలో ఒక చెట్టును కూడా నాటలేని స్థితిలోకి మారిపోవడం. ఒక మహిళ వాకిట్లో పిల్లలతో ఆడే వయసులో నడవలేని స్థితిలో పడిపోవడం. ఒక విద్యార్థి కలలు కనలేని స్థాయికి ఆరోగ్యం క్షీణించడం. ఇవన్నీ ఎక్కడో పారిశ్రామిక దేశాల్లో కాదు మనమే తయారు చేసుకున్న "వికాస తెలంగాణ" లోనే జరుగుతున్నాయి. ఇంతటి ముప్పును ఎదుర్కొంటున్న నల్లగొండ వాసులకు ఆరోగ్యశ్రీ వంటి ఆరోగ్య భరోసా పథకం అందుబాటులో లేనిది అత్యంత బాధాకర విషయం. లక్షల రూపాయల ఖర్చుతో అయ్యే చికిత్సలు సామాన్య ప్రజానికానికి అందని కొండల్లోనూ కాకపోతే, మెట్రో నగరాల్లో మాత్రమే లభ్యమవుతున్నాయి. ఫ్లోరోసిస్ బాధితుడికి అవసరమయ్యే ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు, స్పెషల్ ఫిజియోథెరపీ, స్పైనల్ సర్జరీలు %-% ఇవన్నీ ప్రైవేట్ హాస్పిటళ్లలో లక్షల ఖర్చుతో మాత్రమే సాధ్యపడుతున్నాయి. ఒక సామాన్య రైతు కుటుంబానికి వీటిని భరించడం అంత యోగ్యత కాదు. ఇదే కారణంగా వేల మంది బాధితులు మౌనంగా మరణానికి ఎదురిచూస్తున్నారు. వారికి గళం నీయాల్సిన పాలకులు, పథకాలను అమలు చేయాల్సిన యంత్రాంగం నిశ్చలంగా ఉండడం అనేది గుండె నెమరేసే వాస్తవం. తెలంగాణ రాష్ట్రంలోని ఆరోగ్యశ్రీ పథకం, పేదలకు ఆరోగ్య సంరక్షణను అందించడంలో అద్భుతమైన పథకంగా ప్రశంసలు పొందింది. కానీ అందులో పలు వ్యాధులు మాత్రమే ఉండి, ఫ్లోరోసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధికి చోటు లేకపోవడం అన్యాయం. ఇది వైద్యపరంగా, మానవహక్కుల పరంగా, రాజ్యాంగపరంగా సైతం అన్యాయం. తాగునీటి సమస్య వల్ల వచ్చిన ఆరోగ్య ముప్పు ప్రభుత్వ వైఫల్యానికి ప్రతీకం. అలాంటి ముప్పుకు చికిత్స అందించకుండా వదిలేయడం, బాధితుడిని మరల ప్రభుత్వ వైఫల్యానికి బలి చేయడమే. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పుకునే రోజుల్లో, బతుకుల కోసం ప్రభుత్వ గేట్ల వద్ద వినతిపత్రాలు ఇచ్చుకుంటూ, నిందితులుగా నిలబెడుతున్న బాధితులను చూస్తే మన శాసన వ్యవస్థ ఎంత దూరంగా ఉందో తెలుస్తుంది.

ఒకప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అనేక వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలోరోసిస్‌కు ఆరోగ్యశ్రీ వర్తించలేదు. నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా బాధితులు ఆశలు పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కానీ నేటికీ ఎలాంటి కార్యాచరణ కనిపించకపోవడం ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు వేస్తోంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి బాధితుల విన్నపాన్ని పట్టించుకోకపోతే, ఆరోగ్యశ్రీ పథకం ఒక్క సంకేతంగా మిగిలిపోతుంది. ప్రభుత్వ బాధ్యత అనేది పత్రికల ప్రకటనల వరకే కాదు. అది ప్రజల బాధను ఊహించే సామర్థ్యంలో ఉంది. అలాంటి బాధను ప్రత్యక్షంగా చూస్తూ కూడా స్పందించకపోవడం పాలనా వ్యవస్థలో మానవతా వెలితిని సూచిస్తోంది. ఇక్కడ ఒక సూత్రం మనల్ని నిలదీయాలి "పౌరుడిగా పుట్టడం మాత్రమే హక్కులకు చాలు కాదు. ఆరోగ్యంగా బ్రతకడం ప్రభుత్వ హామీ." నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ బాధితుల జీవితాలు ప్రభుత్వ వైఫల్యంపై బలమైన ఆధారంగా నిలుస్తున్నాయి. వారిని తాగునీటి సమస్యల నుంచి కాపాడలేకపోయిన పాలకులు, కనీసం చికిత్స మాత్రం ఉచితంగా అందించాలి. ఆరోగ్యశ్రీ వంటి బలమైన పథకాన్ని ఈ దిశగా ఉపయోగించకపోతే, ప్రజాధికారానికి అర్థమే లేకుండా పోతుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వేర్వేరు పథకాల ద్వారా ఫ్లోరైడ్ నియంత్రణకు కొన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అవి రాష్ట్రస్థాయిలో ప్రభావవంతంగా అమలవడం లేదు. తాగునీటిలో ఫ్లోరైడ్ పరిమాణాన్ని తగ్గించేందుకు ప్రత్యేక ఫిల్టరింగ్ యూనిట్లు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నడిపినప్పటికీ, ఫ్లోరోసిస్ వ్యాధితో ప్రజలు ఇప్పటికే బలైపోయారు. వారికి చికిత్స అందించడంలో నిర్లక్ష్యం చూపడం అమానుషం. న్యాయపరంగా 21 (జీవన హక్కు) ప్రకారం, ఆరోగ్యం కూడా జీవించడానికి అర్థం. దీనిని ఉల్లంఘించే విధంగా పాలక వ్యవస్థ వ్యవహరించకూడదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై, నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ బాధితుల పట్ల ప్రత్యేక కృతజ్ఞత భావనతో కాకపోయినా, కనీస మానవతా దృక్పథంతో స్పందించాలి. ప్రత్యేక జీవో ద్వారా ఫ్లోరోసిస్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలి. బాధితుల డేటాను సేకరించి వారికి క్రమంగా చికిత్స అందించే ఏర్పాట్లు చేయాలి. ప్రభుత్వ వైద్యశాలలలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ ఆసుపత్రులతో ఎంఓయూలు చేసుకుని, ఖర్చును ప్రభుత్వం భరించాలి. ఇలా చేసినప్పుడు మాత్రమే నిజమైన సంక్షేమ పాలనకు అర్థం ఉంటుంది. ఈ చర్యల ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం మళ్లీ నెలకొనగలదు. ఈ బాధను రాజకీయ వేదికలపై ప్రసంగాలకే పరిమితం చేయకూడదు. ఇది రాజకీయ హద్దులను దాటి ప్రజల జీవితాలను తాకుతున్న సమస్య. దీన్ని ప్రాధాన్యతగా గుర్తించి కేంద్రం కూడా తగిన సహాయాన్ని అందించాలి. ఫ్లోరోసిస్ సమస్య ఉన్న జిల్లాలకు ప్రత్యేక నిధులు, టెక్నికల్ మిషన్లు, ఆరోగ్య శిబిరాల ఏర్పాటుతో పాటు, దీర్ఘకాలిక పరిష్కారాల దిశగా కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో పని చేయాలి. రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదంటే అది జిడిపి గ్రోత్ రేటుతో కాదు అలాంటి అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన ప్రజలు బతుకుతుంటేనే అది నిజమైన అభివృద్ధి. ఇప్పుడు దైనందిన జీవితాలను ముడిపెట్టి, ఈ సమస్యను మౌనంగా వదిలేయడం కాకుండా - పటిష్టంగా, ధైర్యంగా, మానవతా విలువలతో ముందుకు వెళ్లే సమయం ఇది. ఫ్లోరోసిస్ బాధితుల జీవితం తలకిందులైనది. కానీ పాలకులు సమర్థంగా వ్యవహరిస్తే వారి ఆశల భవిష్యత్తు మాత్రం నిలువుగా నిలిచే అవకాశం ఉంది. దాన్ని ప్రభుత్వం వినాలి. దానికి చట్టబద్ధత కల్పించాలి. ఆ ఆశను బలంగా నిలబెట్టే చర్య తీసుకోవాలి.

ఇప్పటికైనా ఫ్లోరోసిస్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలి.

భక్తి

## హృదయంలో అన్వేషించండి



ప్రతి ఒక్కరి జీవితంలో మూడు ముఖ్యమైన నియమాలు ఉంటాయి. వాటికి అందరం లోబడి ఉంటాం. మొదటిది... జన్మించడం, రెండోది... జీవించడం, మూడోది... ఈ లోకాన్ని విడిచిపోవడం. వీటిని ఎవరూ ఉల్లంఘించలేరు. అన్ని జీవులు వీటికి కట్టుబడి ఉంటాయి. పూర్వం ఎవరో చెప్పినట్టు రాజైనా, సామాన్యుడైనా, సాధువులైనా... పుట్టినవారు గిట్టవలసిందే. కొందరు సింహాసనాన్ని అధిష్టించి పోతారు, మరికొందరు జీవన బంధాల్లో చిక్కుకొని కష్టాలు పడుతూ పోతారు. అది హృదయంలో ఉంటుంది...మనం దుఃఖాల నుంచి తప్పించుకోవాలని అనుకుంటాం. సుఖంగా బతకాలని తాపత్రయ పడతాం. కానీ సుఖం అనేది ఎక్కడుంది? అది మీలోనే ఉంది. కానీ మీరేమో దాన్ని బాహ్యంగా అన్వేషిస్తున్నారు. అది మీకు బయట దొరకదు. ఈ బాహ్య సుఖాలు ఎలాంటివంటే... సుఖంలో కూడా దుఃఖాలే మిగులుతాయి. ఈ ప్రాపంచిక సుఖం ఈ రోజు ఉంటుంది, రేపు ఉండదు. రేపటి రోజున అన్నీ మారిపోతాయి. ప్రతి ఒక్కటీ మారిపోతున్నా... మారకుండా ఉండాలని మీరు శతవిధాలా ప్రయత్నిస్తారు. చాలా మంది వయసు తెలియకూడదని జుట్టుకు రంగు వేసుకుంటారు. కానీ యవ్వనం అనేది జుట్టులో ఉండదు. మీ హృదయంలో ఉంటుంది. బయట ఉన్న వన్నీ మారుతాయి, మారుతూనే ఉంటాయి. ఈ రోజు ఉంటాయి. రేపు లేకుండా పోతాయి లేదా మారిపోతాయి. మిత్రులు మారుతారు. ఉద్యోగం మారుతుంది. రిటైరయ్యే రోజు కూడా తప్పకుండా వస్తుంది. వాతావరణం కూడా నిరంతరం మారుతూ ఉంటుంది. కానీ ఏదీ మారకుండా ఉండాలనేది మీ ఆకాంక్ష అన్నీ ఒకేలా ఉండాలని మీరు భావిస్తారు. కానీ మార్పు సహజం. అయితే మీరు జీవించి ఉన్నంతకాలం మారనిది ఒకటుంది... అదే మీ లోపలికి వచ్చీపోయే శ్వాస. దాన్ని మీరు అర్థం చేసుకోకపోతే... ఉత్త చేతులతో వచ్చిన మీరు ఉత్త చేతులతోనే వెనుతిరగాల్సి వస్తుంది. కాబట్టి ఆ శ్వాస సరాగాలను ఆస్వాదించండి. అందులోని ఆనందాన్ని అనుభూతి పొందండి. మీరు అన్వేషిస్తున్నది మీలోనే ఉంది. దానికోసం నిరీక్షిస్తూ కాలయాపన చేయకండి. పరమానందం మీలోనే ఉందని గుర్తించండి. అలాగే మీలోనికి శ్వాస వస్తూ, పోతూ ఉంది కాబట్టి మీరు ఎంత భాగ్యశాలి అనేది కూడా గుర్తించండి. మీ జీవితంలో చీకటి ఛాయలు అలముకున్నప్పుడు, ప్రతిదీ మీకు విరుద్ధంగా ఉన్నట్టు అనిపిస్తున్న స్థితిలో కూడా... ఈ శ్వాస మీకు తోడుగా ఉంటుంది. మీలోకి సహజంగా వస్తూ పోతూ ఉంటుంది. యావత్ ప్రపంచాన్నీ నడిపిస్తున్న ఆ దివ్య శక్తి మిమ్మల్ని ఆ స్థితిలో కూడా విస్మరించడం లేదు. ఈ విషయాలన్నీ గుర్తించగలగడం నిజంగా ఎంతో గొప్పవిషయం.

## తాజ్ మహల్‌లో లీకేజీ.. ప్రధాన గుమ్మటానికి బీటలు?



**ఆగ్రా(యూపీ)-నవభూమి:** యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొంది, అంతర్జాతీయ పర్యాటకులను సైతం విశేషంగా ఆకట్టుకునే ఆగ్రాలోని తాజ్‌మహల్‌లో వర్షపు నీరు లీకవుతోంది. తాజ్‌మహల్ ప్రధాన గుమ్మటంలో 73 మీటర్ల ఎత్తున ఒక చోట నీటి లీకేజీని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ) థర్మల్ స్కానింగ్ గుర్తించింది. ఏఎస్ఐ నిర్వహిస్తున్న తనిఖీలు మరో 15 రోజులు జరుగుతాయి. ఆ తర్వాత గుమ్మటంపై మరమ్మతు పనులను నిపుణులు చేపడతారు. పాలరాతి కట్టడంలో మూడు ప్రధాన సమస్యలను ఏఎస్ఐకి చెందిన లైట్ డిటెక్షన్, రేంజింగ్ ఇన్వెస్టిగేషన్‌లో బయటపడినట్లు వర్గాలు తెలిపాయి.ప్రధాన గుమ్మటంపైన రాళ్ల మధ్యలో ఉండే మిశ్రమం (సున్నం, ఇసుకల మిశ్రమం) క్షీణించింది. గుమ్మటం పైకప్పు తలుపు, గచ్చు బలహీనపడ్డాయి.

శిఖర భాగాన్ని నిలబెట్టే ఇనుప చువ్వ తుప్పు పట్టిన కారణంగా బలహీనపడింది. దీంతో మిశ్రమానికి, రాళ్లకు మధ్య ఎడం పెరిగి నీరు లీకేజీ అవుతోంది. తాజ్ మహల్ ప్రధాన గుమ్మటంపైన పరంజాను(కర్రలతో తాత్కాలిక నిర్మాణం) ఏర్పాటు చేసిన ఏఎస్ఐ బృందం ప్రత్యక్ష తనిఖీ నిర్వహించనున్నది. 15 రోజుల తర్వాత సాంకేతిక నిపుణులు పరంజాలో పగుళ్లు ఏమైనా ఉన్నాయా వంటి అంశాలను తనిఖీ చేస్తారు.

## పాకిస్థాన్ బుద్ధి మారదు.. మళ్లీ టెర్రరిస్టల లాంఛ్ ప్యాడ్స్‌ను నిర్మిస్తున్న దాయాది దేశం..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎన్ని దాడులు చేసినా, ఎంత నష్టం వాటిల్లినా పాకిస్థాన్ తన బుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. భారత్‌పై విషం కక్కడాన్ని మానుకోదు. ఉగ్రవాదం విషయంలో భారత్ చేతిలో చావుదెబ్బ తిన్నప్పటికీ పాక్ తన తీరును మార్చుకోవడం లేదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో వెనకడుగు వేయడం లేదు. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్‌ను పాకిస్థాన్ మళ్లీ తిరిగి నిర్మిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ ప్రతికారం తీర్చుకుంది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలు, ట్రైనింగ్ క్యాంపులను బాంబులు, మిసైళ్లతో నాశనం చేసింది. భారత్ దాడి వల్ల పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలు, టెర్రరిస్ట్ లాంఛ్ ప్యాడ్స్ దారుణంగా దెబ్బతిన్నాయి. దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి. ఇంత జరిగినా పాక్ బుద్ధి తెచ్చుకోలేదు. భారత్ దాడిలో దెబ్బతిన్న ఉగ్రస్థావరాలను పాక్ తిరిగి నిర్మిస్తోందని భారత్ నిఘా వర్గాలకు సమాచారం అందినట్టు తెలుస్తోంది.ఆపరేషన్ సిందూర్ దాడుల సమయంలో ధ్వంసమైన టెర్రరిస్ట్ లాంఛ్‌ప్యాడ్స్, శిక్షణా శిబిరాలను పాక్ పునర్నిర్మిస్తున్నట్టు కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. పాకిస్థాన్ సైన్యం, ఆ దేశ గూఢచార సంస్థ ఐఎస్ఐ కలిసి ఉగ్రవాద ట్రైనింగ్ క్యాంపులను, పీఓకేలో ఉగ్రవాదుల కోసం మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నట్టు సమాచారం. నియంత్రణ రేఖ వెంబడి ఉన్న దట్టమైన అడవుల్లో భారత రాడార్, ఉపగ్రహాలు గుర్తించలేని విధంగా హైటెక్ ఉగ్ర శిబిరాలను పాక్ నిర్మిస్తోందట. ఈ సమాచారంతో కేంద్ర నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.

## బయటపడిన మహాభారతం ఆనవాళ్లు 4,500 ఏళ్ల నాగరికత వెలుగులోకి!



**న్యూఢిల్లీ-నవభూమి:** మహాభారత కాలం నాటి ఆనవాళ్లు మరోమారు బయటపడ్డాయి. రాజస్థాన్ దీగ్ జిల్లాలోని బహాజ్ గ్రామంలో భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తవ్వకాలు చేపట్టింది. 23 మీటర్ల లోతు వరకు జరిపిన ఈ పరిశోధనల్లో 4500 ఏళ్ల నాటి పురాతన నాగరికతకు సంబంధించిన నమ్మశక్యం కాని ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. ఈ తవ్వకాల్లో మహాభారత కాలం నాటి ఆధారాలతో పాటు రుగ్వేదంలో ప్రస్తావించిన సరస్వతీ నదికి సంబంధించిన ప్రవాహ మార్గం బయటపడటం సంచలనంగా మారింది. దాదాపుగా 6 నెలలుగా ఇక్కడ తవ్వకాలు జరుపుతోంది ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా.బహాజ్ గ్రామంలో బయటపడిన నదీ ప్రవాహ మార్గం సరస్వతీ నదీ వ్యవస్థలో భాగమై ఉండొచ్చునని పురావస్తు శాస్త్రవేత్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడే తొలినాటి మానవ ఆవాసాలు ఏర్పడి ఉండొచ్చని భావిస్తున్నారు. మధుర, బ్రజ్ ప్రాంతాలతో ఈ నాగరికత సాంస్కృతిక సంబంధాలు కొనసాగించి ఉండొచ్చునని భారత పురావస్తు శాఖ సైట్ హెడ్ పవన్ సారస్వత్ పేర్కొన్నారు. సుమారు 23 మీటర్ల లోతు వరకు జరిపిన తవ్వకాలు రాజస్థాన్ చరిత్రలోనే అత్యంత లోతైనవిగా పురావస్తు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

బహాజ్ గ్రామంలో జరిపిన తవ్వకాలు యావత్ దేశానికి ప్రాచీన చరిత్ర అధ్యయనానికి కొత్త దిశానిర్దేశం చేస్తున్నాయని పురావస్తు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఒకే ప్రదేశంలో హరప్పా తర్వాతి కాలం, మహాభారత కాలం, మౌర్యుల కాలం, కుషాణుల కాలం, గుప్తుల కాలం.. ఇలా 5 వేర్వేరు చారిత్రక కాలాలకు సంబంధించిన ఆధారాలు బయటపడటం అద్భుతమని అంటున్నారు. పైనాగరికతలన్నీ ఇక్కడ విలసిల్లాలయని చెబుతున్నారు. ఈ తవ్వకాల్లో మహాభారత కాలం నాటి యజ్ఞ కుండాలు, మట్టిపాత్రలు, వాటిపై ఉన్న చిత్రాలు ఆనాటి పరిస్థితులను కళ్లకు కడుతున్నాయని అధికారులు చెబుతున్నారు. బ్రాహ్మీ లిపి ముద్రలు, శివపార్వతుల విగ్రహాలతో పాటు ఎముకలతో చేసిన పనిముట్లు, సూదులు, దువ్వెనలు, అచ్చులు, రాగి నాణేలు ఇక్కడి తవ్వకాల్లో బయటపడటం విశేషం.

## కొబ్బరి ధరలకు రెక్కలు.. ఒకేరోజు క్వింటాపై రూ.3 వేల పెరుగుదల



**బెంగళూరు-నవభూమి:** దక్షిణాదిన కొబ్బరి సాగు చేసే రాష్ట్రాల్లో కేరళతోపాటు కర్ణాటక కూడా కీలకమైనది. తుమకూరు, చిక్కమగళూరుతోపాటు పశ్చిమకనుమలకు అనుబంధమైన జిల్లాల్లో కొబ్బరితోటలు విరివిగా సాగు చేస్తారు. గతంలో ఎన్నడూలేని విధంగా కొబ్బరిధరకు రెక్కలొచ్చాయి. రాష్ట్రంలో కొబ్బరి విక్రయాల్లో ప్రధానమైన మార్కెట్ తిపటూరులో ఉంది.క్వింటాల్ రూ. 29,118 ధర పలికింది. కేవలం ఒక్కరోజులోనే క్వింటాల్‌కు రూ. 3 వేలు పెరిగినట్టు వ్యాపారులు తెలిపారు. వారానికి రెండు రోజులపాటు కొబ్బరి మార్కెట్ తిపటూరులోని ఏపీఎంసీలో కొనసాగుతుంది. నిరంతరంగా వర్షాలు కురుస్తుండడంతో ఈ ఏడాది పంట దెబ్బతింటుందని భావిస్తున్నారు. మరోవైపు ఉత్తరభారతంలో ఎండుకొబ్బరికి డిమాండ్ పెరిగింది. సోమవారం నాటి మార్కెట్‌కంటే గురువారం క్వింటాల్‌కు రూ. 3వేలు పెరిగింది. రెండు నెలల్లో రూ. 11వేల దాకా ధర పెరిగినట్టు వ్యాపారులు తెలిపారు.ఉత్తరభారత్‌లో కొబ్బరికి బాగా డిమాండ్ పెరిగింది. తమిళనాడు, కేరళలలో దిగుబడి తగ్గడమే ధర పెరిగేందుకు కారణమైనట్టు తెలుస్తోంది. మార్కెట్‌కు వచ్చిన కొబ్బరి తక్కువగానే ఉంది. గత ఏడాదితో పోలిస్తే జూన్‌లో మార్కెట్‌కు వచ్చిన కొబ్బరి భారీగా తగ్గినట్టు ఉంది. గురువారం 5,904 సంచులలో 2,538 క్వింటాళ్ల కొబ్బరి మార్కెట్‌కు వచ్చింది. మూడు రోజులక్రితం సోమవారం 7,795 సంచులలో 3,351 క్వింటాళ్ల కొబ్బరి వచ్చింది. ఇలా మార్కెట్‌కు తక్కువ కొబ్బరి రావడం, ఉత్తరభారతంలో డిమాండ్ పెరగడంతో ధరలు పెరిగాయి.

## రాజ్యాంగంలో సోషలిస్ట్, సెక్యులర్ తొలగించాలన్న ఆరెస్సెస్.. రాహుల్ 'మనుస్మృతి' వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ-నవభూమి:** 42వ రాజ్యాంగ సవరణ ద్వారా.. రాజ్యాంగంలో చేర్చిన సోషలిస్ట్, సెక్యులర్ అనే భావనలను బీజేపీ, ఆరెస్సెస్‌లు ఎప్పటినుంచో తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మరోసారి భారత రాజ్యాంగంపై పెద్ద ఎత్తున చర్చకు తెరలేచింది. రాజ్యాంగంలోని ప్రవేశిక నుంచి సోషలిస్ట్ (సామ్యవాదం), సెక్యులర్(లౌకికవాదం) అనే పదాలను తొలగించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే బహిరంగంగా చేసిన డిమాండ్ ఇప్పుడు తీవ్ర దుమారానికి కారణం అయింది. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన దత్తాత్రేయ హొసబాలే.. సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎమర్జెన్సీ సమయంలో అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంలో ఈ సోషలిస్ట్, సెక్యులర్ అనే పదాలను చేర్చిందని ఆయన పేర్కొన్నారు.దేశంలో పార్లమెంట్, న్యాయవ్యవస్థ సరిగా పని చేయని సమయంలో ఈ పదాలను రాజ్యాంగంలో చేర్చారని.. అందుకే అవి రాజ్యాంగంలో అలాగే ఉండాలా వద్దా అనే దానిపై చర్చ జరగాలని దత్తాత్రేయ హొసబాలే అన్నారు. అంతేకాకుండా దేశంలో అత్యవసర పరిస్థితిని విధించినందుకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. "దేశంలో ఎమర్జెన్సీ విధ్వంసం సృష్టించిన వారు ఇప్పుడు రాజ్యాంగ కాపీతో తిరుగుతున్నారు. వారు ఇంకా క్షమాపణ చెప్పలేదు. మీ పూర్వీకులు అలా చేశారు. మీరు దేశానికి క్షమాపణ చెప్పాలి" అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి దత్తాత్రేయ హొసబాలే పరోక్ష వ్యాఖ్యలు చేశారు.ఆరెస్సెస్ నేత దత్తాత్రేయ హొసబాలే చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని అంగీకరించలేదని మండిపడ్డారు. వారికి కేవలం మనుస్మృతి మాత్రమే కావాలని విమర్శించారు. భారత రాజ్యాంగం.. సమానత్వం, లౌకికవాదం, న్యాయం గురించి మాట్లాడుతుంది కాబట్టి వారికి (బీజేపీ, ఆరెస్సెస్) నచ్చదని.. పేదల హక్కులను లాక్కుని వారిని బానిసలుగా మార్చే లక్ష్యంతోనే ఆరెస్సెస్ పని చేస్తుందని రాహుల్ గాంధీ తీవ్ర ఆరోణలు గుప్పించారు.ఆరెస్సెస్ ముసుగు మరోసారి తొలగిపోయిందని పేర్కొన్న రాహుల్ గాంధీ.. సమానత్వం, లౌకికవాదం, న్యాయం గురించి చెప్పే భారత రాజ్యాంగం వారికి నచ్చదని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆర్ఎస్ఎస్-బీజేపీకి రాజ్యాంగం వద్దు.. వారికి మనుస్మృతి కావాలి అని పేర్కొన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ పేదల హక్కులను హరించి.. వారిని మరోసారి బానిసలుగా మార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని లాక్కోవడమే వారి నిజమైన అజెండా అని దుయ్యబట్టారు. ఈ ఆరెస్సెస్ కలను ఆపాలని.. తాము వారిని ఎప్పటికీ విజయం సాధించనివ్వమని తేల్చి చెప్పారు. ప్రతి దేశభక్తుడైన భారతీయుడు తమ చివరి శ్వాస వరకు భారత రాజ్యాంగాన్ని రక్షిస్తాడని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.దేశంలో ఎమర్జెన్సీ విధించిన 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలను రాజ్యాంగ ప్రవేశికలో చేర్చారు. రాజ్యాంగ ప్రవేశికలో భారతదేశ వివరణ సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర నుంచి.. సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రగా మార్చబడింది. అయితే రాజ్యాంగ ప్రవేశికలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలను చేర్చడాన్ని సవాలు చేస్తూ గతంలో దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ ప్రవేశికను కూడా పార్లమెంటుకు సవరించే అధికారం ఉందని అప్పటి సీజేఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ స్పష్టం చేసింది.

## "ఫ్రంట్ సీటు నాదే!" అంటూ తండ్రినే కాల్చిన కుమారుడు



**ఢిల్లీ-నవభూమి:** రోజురోజుకూ మానవత్వం మంట గలుస్తోంది. చిన్న చిన్న విషయాలకే కొందరు విపరీతమైన కోపం తెచ్చుకుని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. లేదంటే వాళ్లకు అయిన వాళ్ల ప్రాణాలనే తీస్తున్నారు. ఒక్క క్షణం ఓపిక పడితే చాలనుకునే విషయాలకు సైతం విపరీతంగా స్పందించి.. జీవితం మొత్తాన్ని నాశనం చేసుకుంటున్నారు. అచ్చంగా ఇలాంటి ఘటనే దేశ రాజధాని ఢిల్లీలో చోటు చేసుకుంది. ముఖ్యంగా టెంపోలో ముందు సీటులో కూర్చునే విషయంలో తలెత్తిన వివాదంతో కన్నతండ్రినే కాటికి పంపాడో కుమారుడు. 26 ఏళ్ల వయసు కల్గిన వ్యక్తి.. తనను తండ్రి ముందు సీట్లో కూర్చోనివ్వలేదని తుపాకీతో కాల్చి చంపాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు 60 ఏళ్ల సురేంద్ర సింగ్. ఆయన ఒక రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్. నిందితుడు 26 ఏళ్ల దీపక్.. సురేంద్ర సింగ్ కొడుకు. ఇటీవల పదవీ విరమణ పొందిన సురేంద్ర సింగ్ ఢిల్లీ నుంచి తిరిగి తమ సొంత ఊరు ఉత్తరాఖండ్‌కు మారాలని నిర్ణయించుకున్నారు. తమ సామాను తరలించడానికి ఒక టెంపోను అద్దెకు మాట్లాడుకున్నారు. గురువారం సాయంత్రం 7.30 గంటల సమయంలో కుటుంబం సామాన్లను టెంపోలో ఎక్కించి ప్రయాణానికి సిద్ధమవుతోంది. ఇదే సమయంలో తండ్రీ కొడుకుల మధ్య ఫ్రంట్ సీటులో ఎవరు కూర్చోవాలనే దానిపై వాగ్వాదం మొదలైంది. వెనక భాగంలో సామాను ఎక్కువ ఉండటంతో సురేంద్ర సింగ్ ముందు సీటులో కూర్చుంటానని కుమారుడు దీపక్‌తో చెప్పాడు. దీంతో దీపక్ తీవ్రంగా కోపగించుకున్నాడు.ఆగ్రహంతో ఊగిపోయిన దీపక్.. తన తండ్రికి చెందిన లైసెన్స్ గన్‌ను తీసుకుని సమీపం నుంచే అతనిపై కాల్పులు జరిపాడు. బుల్లెట్ సురేంద్ర సింగ్ ఎడమ చెంపకు తగలడంతో అతను అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. చుట్టుపక్కల వారు తుపాకీ శబ్దం విని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కుమారుడే కాల్చినట్లుగా గుర్తించి దీపక్‌ను పట్టుకున్నారు. ఆపై తీవ్రంగా గాయపడిన సురేంద్ర సింగ్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

దీంతో స్థానికులు పోలీసులకు ఫోన్ చేయగా.. హుటాహుటినా వారు రంగంలోకి దిగారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని.. దీపక్‌ను అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన తుపాకీ, 11 లైవ్ కార్ట్రిడ్జ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీపక్‌పై హత్య కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ హత్య క్షణికావేశంలో జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేవలం ముందు సీటు విషయంలో జరిగిన చిన్నపాటి గొడవ ఇంతటి విషాదానికి దారితీయడం అందరినీ షాక్‌కు గురిచేసింది.

## ఆపరేషన్ సింధు ద్వారా 4,415 మంది భారతీయుల్ని తరలించాం : కేంద్రం



**ఇరాన్-నవభూమి:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం 'ఆపరేషన్ సింధు' చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి చేర్చింది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా ఆపరేషన్ సింధు ద్వారా సాయం అందించింది. జూన్ 18న ప్రారంభమైన ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల నుంచి దాదాపు 4,415 మందికిపైగా భారతీయుల్ని స్వదేశానికి చేర్చినట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.19 ప్రత్యేక విమానాల ద్వారా ఇప్పటి వరకూ మొత్తం 4,415 మంది భారతీయ పౌరులను తరలించాం. అందులో ఇరాన్ నుంచి 3,597 మంది, ఇజ్రాయెల్ నుంచి 818 మంది ఉన్నారు. 14 మంది ఓసీఐ కార్డుదారులు, తొమ్మిది మంది నేపాలీలు, నలుగురు శ్రీలంక జాతీయులు ఉన్నారు. తరలించిన పౌరుల్లో 1,500 మందికిపైగా మహిళలు, 500 మంది చిన్నారులు ఉన్నారు' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరాన్‌లోని టెహ్రాన్, యెరెవాన్, అష్గాబాత్‌లో చిక్కుకుపోయిన వారిని ఆర్మేనియా, తుర్క్‌మెనిస్తాన్ సరిహద్దు క్రాసింగ్ ద్వారా తరలించినట్లు పేర్కొంది. భారతీయుల కోసం తన గగనతలాన్ని తెరిచిన ఇరాన్‌కు విదేశాంగ శాఖ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపింది. జూన్ 18 నుంచి 26 వరకూ 15 ప్రత్యేక విమానాల ద్వారా యెరెవాన్, అష్గాబాత్, మష్హద్ నుంచి 3,597 మంది భారత పౌరులను స్వదేశానికి తీసుకొచ్చినట్లు విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.ఇక ఆపరేషన్ సింధులో భాగంగా ఇజ్రాయెల్‌లోని భారతీయుల తరలింపు జూన్ 23న నుంచి ప్రారంభమైనట్లు వెల్లడించింది. టెల్ అవీవ్, రామల్లా, అమ్మన్, కైరో నుంచి జోర్డాన్, ఈజిప్ట్ సరిహద్దుల మీదుగా భారత పౌరులను తరలించినట్లు తెలిపింది. విద్యార్థులు, కార్మికులు, నిపుణులు మొత్తం 818 మంది భారతీయులను ఇజ్రాయెల్ నుంచి తరలించినట్లు పేర్కొంది. జూన్ 22 నుంచి 25 వరకూ మూడు ఐఏఎఫ్ సీ-17 విమానాలు సహా నాలుగు ప్రత్యేక విమానాల ద్వారా తరలించినట్లు వివరించింది. మరోవైపు రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. దీంతో ప్రస్తుతం ఈ ఆపరేషన్‌కు బ్రేక్ పడింది.

## మొబైల్ ఫోన్ యాప్‌తో ఓటింగ్..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత ఎన్నికల చరిత్రలో బీహార్ విప్లవాత్మక అడుగు వేసింది. దేశంలోనే మొట్ట మొదటిసారిగా మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయడానికి మొబైల్ ఫోన్ యాప్‌ను ఉపయోగించుకునే అవకాశాన్ని కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. సాంకేతికతను ఉపయోగించుకుని ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో ఈ వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. శనివారం రోజు రాష్ట్రంలోని మూడు జిల్లాల్లోని ఆరు మున్సిపల్ కౌన్సిళ్లకు జరిగే ఎన్నికల్లో దేశంలోనే తొలి సారిగా ఓటర్లు మొబైల్ యాప్ ద్వారా ఓటు వేసే సౌకర్యాన్ని ప్రవేశపెడుతున్నట్లు భారత ఎన్నికల సంఘం శుక్రవారం రోజు ప్రకటించింది. ఈ ఎన్నికల్లో మొబైల్ ఫోన్ల ద్వారా ఓటు వేయొచ్చని రాష్ట్ర ఎన్నకల కమిషనర్ దీపక్ ప్రసాద్ వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాల ప్రకారం.. "ఇ-ఎస్ఈసీబీహెచ్ఆర్" అనే ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం ఈ యాప్ ఆండ్రాయిడ్ ఫోన్లలో అందుబాటులో ఉంది. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు వంటి బలహీన వర్గాల ఓటర్లకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ యాప్ ద్వారా ఓటు నమోదు చేసుకోవడానికి ఇప్పటికే సుమారు 10,000 మంది ఓటర్లు ముందుకు వచ్చారని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ-ఓటింగ్ ప్రక్రియలో భద్రత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఓటరు గుర్తింపు ప్రక్రియ బహుళ-స్థాయి భద్రతా ప్రోటోకాల్స్‌తో పటిష్టంగా ఉంటుందని వెల్లడించారు. ఓటర్లు తమ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ మరియు ఇతర గుర్తింపు వివరాలను ఉపయోగించి యాప్‌లో నమోదు చేసుకోవాలి. ఓటర్ల ధృవీకరణ ప్రక్రియ అత్యంత కఠినంగా ఉంటుందని.. తద్వారా ఓటు దుర్వినియోగానికి అవకాశం లేకుండా చూస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

మొబైల్ ఫోన్లు లేని వారికి కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. అలాంటి వారు రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా కూడా తమ ఓటును నమోదు చేసుకోవచ్చు. అయితే బీహార్‌లో ఈ మొబైల్ యాప్ ద్వారా ఓటింగ్ విజయవంతమైతే.. దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఇదే విధానాన్ని అనుసరించడానికి మార్గం సుగమం అవుతుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇది భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో డిజిటల్ విప్లవానికి నాంది పలకవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఎన్నికలు కేవలం ఓట్లను నమోదు చేసుకోవడమే కాకుండా, సాంకేతికతను ఎన్నికల ప్రక్రియలో ఎలా సమర్థవంతంగా ఉపయోగించవచ్చో చూపడానికి ఒక మార్గదర్శకంగా నిలుస్తాయి.

## పట్టాలు తప్పిన ప్యాసింజర్ రైలు..



**చెన్నై-నవభూమి:** తమిళనాడులోని రాణిపేట జిల్లాలో ఓ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. అరక్కోణం %-% కాట్పాడి మెమూ ప్యాసింజర్ చిత్తేరి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పేర్కొన్నారు. చిత్తేరి రైల్వే స్టేషన్ నుంచి బయల్దేరిన కాసేపటికే రైలు పట్టాలు తప్పిందన్నారు. అప్రమత్తమైన లోకో పైలట్‌ను రైలును ఆకస్మాత్తుగా నిలిపివేశారు.

రైలు పట్టాలు తప్పడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కొంత మంది ప్రయాణికులు రైల్లో నుంచి దూకి పరుగులు తీశారు. అరక్కోణం కాట్పాడి ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పడంతో పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రైల్వే అధికారులు, సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## నాకొద్దు పోలీసు జాబ్.. ఉదయాన్నే 4 గంటలకు నిద్ర లేవను



**న్యూఢిల్లీ-నవభూమి:** పోలీసు జీవితం అంటేనే కఠినమైన క్రమశిక్షణ, నిరంతర శిక్షణ ఉంటుంది. ఇక పోలీస్ ట్రైనింగ్‌లో అయితే.. వారికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. వాటన్నింటినీ తట్టుకుని.. ట్రైనింగ్ పూర్తి చేసుకున్నవారికి మాత్రమే ఉద్యోగం కల్పిస్తారు. అయితే తాజాగా పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్‌లో తెల్లవారుజామున నిద్ర లేపుతున్నారనే కారణంతో ఓ కానిస్టేబుల్.. తనకు ఉద్యోగం వద్దంటూ ఎస్పీ ఆఫీస్‌కు వెళ్లాడు. తాను రోజూ 8 గంటలకు నిద్ర లేస్తానని.. కానీ ఉదయం 4 గంటలకే నిద్ర లేపుతుండటంతో తనకు నిద్ర సరిపోవట్లేదని పేర్కొన్నాడు. అందుకే తనకు కానిస్టేబుల్ ఉద్యోగం వద్దని.. ఎస్పీని కలిసేందుకు ఆఫీస్‌కు వెళ్లగా.. అక్కడ ఉన్న అధికారి ఒకరు అతడికి కౌన్సిలింగ్ ఇచ్చాడు. కేవలం ట్రైనింగ్‌లోనే ఇబ్బంది ఉంటుందని.. ఆ తర్వాత అంతా సవ్యంగానే ఉంటుందని నచ్చజెప్పడంతో.. ఆ కానిస్టేబుల్ తిరిగి ట్రైనింగ్‌కు వెళ్లిపోయాడు. తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఈ సంఘటన ఆసక్తికరంగా మారింది.కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా కానిస్టేబుల్ నియామక పత్రాన్ని అందుకున్న కొద్ది రోజులకే ఈ విచిత్ర సంఘటన చోటుచేసుకోవడం గమనార్హం. అయితే పోలీస్ ట్రైనింగ్ ప్రారంభమైన ఐదో రోజునే.. ఆ కానిస్టేబుల్ తన తండ్రితో కలిసి డియోరియాలోని పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకున్నాడు. ఈ క్రమంలోనే ఎస్పీ విక్రాంత్ వీర్‌ను కలవాలని అక్కడి సిబ్బందిని కోరాడు. ఈ క్రమంలోనే అక్కడే ఉన్న కానిస్టేబుల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ మహేంద్ర కుమార్‌తో.. ఆ కానిస్టేబుల్, అతని తండ్రి మాట్లాడి విషయం మొత్తం చెప్పారు. తాను ఉదయం 4 గంటలకు నిద్ర లేవడానికి అలవాటు పడలేదని.. ఇంతకు ముందు ఉదయం 8 గంటల వరకు నిద్రపోయే అలవాటు ఉందని చెప్పాడు. అంతేకాకుండా కానిస్టేబుల్ ట్రైనింగ్‌లో భాగంగా రోజువారీ కఠినమైన శిక్షణ తాను తట్టుకోలేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆ కానిస్టేబుల్ తండ్రి మాట్లాడుతూ.. తన కుమారుడు బీఈడీ చదివాడని.. టీచర్ కావాలని కోరుకుంటున్నాడని.. అదే సమయంలో రోజంతా చదువుకోవడానికి అలవాటు పడినట్లు చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా పోలీస్ ట్రైనింగ్‌లో శారీరక కఠినత్వం తన కుమారుడికి అంతగా నచ్చలేదని పేర్కొన్నాడు. అయితే డాక్టర్ మహేంద్ర.. ఆ కానిస్టేబుల్‌కు, అతడి తండ్రికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో.. వారు తమ నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హం. పోలీస్ ట్రైనింగ్‌లో ఇలాంటి సమస్యలు సహజమని.. అయితే క్రమంగా పరిస్థితులు అలవాటు పడతాయని వారికి నచ్చజెప్పారు. సుదీర్ఘ చర్చల తర్వాత.. ఆ కానిస్టేబుల్ తన రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అంతేకాకుండా ఎస్పీని కలవకుండానే అక్కడి నుంచి వెనక్కి వెళ్లిపోవడం గమనార్హం.ఉత్తర్‌ప్రదేశ్ లో పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియ ఈ నెల మొదట్లో పూర్తి అయింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త కానిస్టేబుళ్లకు అధికారులు ట్రైనింగ్ ప్రారంభించారు. జూన్ 15వ తేదీ లక్నోలో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సమక్షంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను అందజేశారు. డియోరియాలో.. కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లు జాయింట్ ట్రైనింగ్ కోర్సులో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. ఒక నెల శిక్షణ పూర్తయిన తర్వాత.. వారిని 9 నెలల అడ్వాన్స్‌డ్ శిక్షణ కోసం ఇతర కేంద్రాలకు పంపించనున్నారు. ఆ తర్వాత వారికి అధికారికంగా పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

## 10న తుంగభద్ర జలాల విడుదల

**బళ్లారి(బెంగళూరు)-నవభూమి:** తుంగభద్ర డ్యాం నుంచి ఎగువ, దిగువ కాలువలకు జూలై 10న నీరు విడుదల చేయాలని ఐసీసీ నిర్ణయించింది. డ్యాంలో ఉన్న నిల్వల ఆధారంగా నీటిని విడుదల చేయాలని తీర్మానం చేసింది. కర్ణాటకలోని ఆర్‌బీఎంసీ, ఇతర కాలువలకు జూలై 2 నుంచి నవంబరు 31 వరకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. బెంగళూరులోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో శుక్రవారం 124వ ఐసీసీ కమిటీ సమావేశం జరిగింది. అధ్యక్షుడు శివరాజ్ తంగడిడే అధ్యక్షత వహించారు.



## తట్టుకోలేని తలపోటు - బ్రెయిన్ ఎన్యూరిజం అపాయం!

ప్రముఖ హిందీ నటుడు సల్మాన్ ఖాన్, తనకున్న బ్రెయిన్ ఎన్యూరిజం ఆరోగ్య సమస్య గురించీ, పెళ్లికి అడ్డుపడుతున్న ఆ సమస్యతో తాను పోరాడుతున్న వైనం గురించీ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వివరించాడు. ఇంతకూ బ్రెయిన్ ఎన్యూరిజం అంటే ఏంటి? దాన్ని తీవ్రమైన సమస్యగానే పరిగణించాలా? వైద్యులేమంటున్నారు? తెలుసుకుందాం!సున్నితమైన మెదడులో ఎంత చిన్న సమస్య తలెత్తినా దాని ప్రభావం తీవ్రంగానే ఉంటుంది. అలాంటి సమస్యే.. 'ఎన్యూరిజం'. రక్తనాళాల్లో సమస్యల మూలంగా మెదడులో రక్తస్రావం జరిగే ప్రాణాంతక పరిస్థితి ఇది. అలాగని ఈ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ భయపడిపోవలసిన అవసరం లేదు. మెదడులోని రక్తనాళం గోడలు బలహీనపడడం వల్ల రక్తనాళం ఉబ్బిపోవడం, ఒక్కసారిగా చిట్లి రక్తస్రావం జరగడం లాంటి రెండు పరిస్థితులు కొందర్లో తలెత్తుతూ ఉంటాయి. ఈ జన్యుపరమైన సమస్య పుట్టుకతోనే ఉండవచ్చు. కనెక్టివ్ టిష్యూ డిజార్డర్, రక్తనాళాలను బలహీనపరిచే 'వ్యాస్క్యులైటిస్' సమస్యలు ఉన్నవారికి కూడా ఈ ముప్పు ఉండవచ్చు. రక్తపోటు అదుపు తప్పడం, తలకు దెబ్బలు తగలడం వల్ల కూడా కొందర్లో ఈ సమస్య తలెత్తవచ్చు. కొందర్లో ఈ సమస్య ఉన్నప్పటికీ, అది ఎప్పటికీ బయల్పడకపోవచ్చు. మరి కొందర్లో అడపా దపడా లక్షణాల రూపంలో బయల్పడి, పరీక్షల్లో నిర్ధారణ అవుతూ ఉండొచ్చు. ఇంకొందర్లో ఎటువంటి లక్షణాలూ కనిపించకుండా, అకస్మాత్తుగా రక్తనాళం చిట్లి పరిస్థితి తీవ్రంగా పరిణమించవచ్చు. ఇలా ఎన్యూరిజం వేర్వేరు పరిస్థితుల్లో వేర్వేరు రూపాల్లో బయల్పడుతూ ఉంటుంది.



# చిరునవ్వుకు దారి వేసిన ఆశయం




ఆధునిక సమాజం వేగంగా అభివృద్ధి చెందుతున్నా ఇంకా సమాజంలో తారతమ్యాలు మాత్రం కనబడుతూనే ఉన్నాయి. సమాన అవకాశాలు లేకపోవడం, కనీస వనరుల కొరత.... ఇవన్నీ కేవలం గమనించాల్సినవే కాదు, మార్చాల్సినవే. ఇవన్నీ ఎవరో చేస్తారు అనే కోణంలో కాకుండా నేనే ఎందుకు చేయకూడదు అనే ఆలోచనతో, అలాంటి మార్పు దిశగా ఒక నిబద్ధతతో ముందుకు సాగుతున్న మహిళ నాయకురాలు అర్చన సురేష్. బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ ఫౌండర్, టి ఎస్ ఐ జి డైరెక్టర్ అర్చన ఎందరో జీవితాల్ని కొత్త ఆశలతో నింపే ప్రయత్నం చేస్తున్నారు. 2012లో బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ స్థాపించి అవసరమైన వారికి సహాయం చేయడం, పేదరికంతో పోరాడే కుటుంబాలకి మెరుగైన జీవనం కోసం అవకాశాలు కల్పించడం, యువతలో నైపుణ్యాలను పెంచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తల్లి మాటలే మార్గదర్శకమయ్యాయి. అర్చన సేవ యాత్రకు నాంది పలికింది ఆమె తల్లి చెప్పిన చిన్న సూచన. అదేమిటంటే, మన ఇంట్లో ఉన్న చాలా వస్తువులు మనం వాడటం లేదు, అవి వేరే ఎవరో ఒకరికి ఉపయోగపడే అవకాశం ఉంది కదా, దీని గురించి నువ్వు ఏమైనా చేయొచ్చు కదా అంది. తల్లి సూచన విన్న వెంటనే అప్పటికప్పుడు అర్చన ఏం చేయలేకపోయినప్పటికీ, తల్లి మాటలు మాత్రం ఒక విత్తనంలా తన






హృదయంలో నాటుకుపోయాయి. కొన్ని రోజుల తర్వాత మొదటి ప్రయత్నంగా అర్చన తాను నివాసం ఉండే అపార్ట్మెంట్ వాసులతో కలిసి వారి వారి ఇళ్ళల్లో మంచి స్థితిలో ఉన్నటువంటి వారు వాడని వస్తువులేవైనా ఉంటే డొనేట్ చేయమని కోరారు. ఈ డొనేషన్ డ్రైవ్ కి అనుకున్న దానికంటే చాలా పెద్ద స్పందన వచ్చింది. అలా 2012లో బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ ప్రయాణం మొదలైంది. టన్నులుగా చేరిన అవసరాలు, లక్షల చిరునవ్వులు ఈ ఫౌండేషన్ మొదటి నుండి వినూత్న ఆలోచనలతో ముందుకు సాగింది. వాటిలో ముఖ్యమైనది స్మైల్ బాక్స్. ప్రతి ఒక్కరికి సేవ చేయాలి అనే తపన ఉంటుంది కానీ ఎలా చేయాలో తెలియదు అనే ఆలోచన నుండి ఈ స్మైల్ బాక్స్ కి రూపకల్పన చేశారు. అపార్ట్మెంట్లు కంపెనీలు లాంటి చోట్ల వాడని ఉపయోగకరమైన వస్తువులు సేకరణ కోసం ఈ స్మైల్ బాక్స్ లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పద్ధతి ద్వారా ఒకే డ్రైవ్ లో టన్నుల కొద్ది వస్తువులు సేకరించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సుదూర గ్రామీణ ప్రాంతాల వారికి, పాఠశాలలకి, వృద్ధాశ్రమాలకి పంపిణీ చేశారు. వస్తువులు కేవలం వారి భౌతిక అవసరాలను తీర్చడమే కాకుండా ఎంతో మంది జీవితాల్లో ఆత్మస్థైర్యాన్ని, ఆనందాన్ని నింపాయి. వస్తువులు ఇచ్చే వారి ముఖాల్లోనూ తీసుకునే వారి పెదవుల పైన ఒకే చిరునవ్వును చూడవచ్చు అని అంటారు అర్చన. టి ఎస్ ఐ జి డైరెక్టర్ గా ప్రయాణం. ప్రస్తుతం అర్చన తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ (టి - ఎస్ ఐ జి ) అనే సంస్థకు డైరెక్టర్ గా వ్యవహరిస్తూ తన సేవలను మరింతగా విస్తరించారు. టి - ఎస్ ఐ జి అనేది తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో నడుస్తుంది. టి - ఎస్ ఐ జి ద్వారా అర్చన 800 పైన కార్పొరేట్ సంస్థలను, 300కు పైగా స్వచ్ఛంద సంస్థలను, 45 పైగా ప్రభుత్వ విభాగాలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి సామాజిక ప్రయోజనం కోసం కలిసి పని చేసే బృహత్తర వేదికగా మలిచారు. దీని ద్వారా నిధులు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ చేతుల మీదుగా కాకుండా నేరుగా అవసరం ఉన్న లబ్ధిదారులకే చెందుతుంది. అది స్కూల్ కావచ్చు, సంస్థ కావచ్చు, సహాయం అవసరమైన చోటికి చేరుతుంది. ఇవి దాతలకి పూర్తి నమ్మకాన్ని ఇస్తుంది. అర్చన మార్గదర్శనం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో అనేక సామాజిక ప్రాజెక్టులు విజయవంతంగా అమలవుతున్నాయి. సాయం అర్హత చూడదు, అవసరం మాత్రమే చూస్తుంది. ఈ సమాజం కోసం ఏదైనా చేయాలనుకునే వాళ్ళకి సహాయం కావాల్సిన వాళ్ళకి మరియు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్న వాళ్లకి టి - ఎస్ ఐ జి ఒక అనుసంధానకర్తగా ఉంటుందని అంటున్నారు అర్చన సురేష్.

**సుస్థిరతే లక్ష్యం**

అర్చన జీవన సూత్రాలు స్పష్టంగా ఉంటాయి. న్యాయం, సమానత, సహకారం పట్ల విశ్వాసం. అవకాశాలను అందించడం ద్వారా సమాజంలో మంచి మార్పుని తీసుకురావచ్చు అని నమ్ముతారు వారు. ప్రతి వ్యక్తికి కనీస గౌరవంతో జీవించేందుకు పునాదులు వేసే విధంగా పని చేయడం. ఉదాహరణకు, ఒక ప్రమాదంలో గాయపడి కదల్లేని స్థితిలో ఉన్న నరసింహ అనే వ్యక్తికి వీల్ చైర్ అందివ్వడం జరిగింది. ఇప్పుడు అదే వీల్ చైర్ లో అతను ఒక షాప్ నడుపుతూ స్వయం ఉపాధి పొందుతున్నాడు. మరొక సంఘటనలో, మియాపూర్ లోని ఒక అనాథాశ్రమంలోని బాలికలకు, దూరాన ఉన్న స్కూల్ కి వెళ్ళడంలో ఉన్న ఇబ్బంది అర్చన దృష్టికి వచ్చినప్పుడు, ఒక కార్పొరేట్ సంస్థతో మాట్లాడి స్కూల్ వరకు వెళ్ళి రాగలిగేలా ఒక బస్సుని ఏర్పాటు చేశారు. ఇలాంటివి ఎన్నో... సేవ చేయాలన్న కోరిక ఉంటే అవకాశాలు వస్తాయి. నిబద్ధతతో చేస్తే, సమాజమే మారుతుంది అంటారామే. ఒక మంచి ఆలోచనకు వయసు ఉండదు, పరిమితి ఉండదు. ఒక చిరునవ్వు మాత్రమే ఉండాలి. అది ఎవరి ముఖాన్నైన సరిపోతుంది. అర్చన సురేశ్ పరిమిత వనరులతో విస్తృత సేవా కార్యక్రమాలు చేస్తున్న తీరు విశేష ప్రేరణనిస్తుంది. ఆమె జీవితం యువతకి, ఇతర మహిళలకు ఒక మార్గదర్శకంగా నిలుస్తోంది. దాతృత్వ హస్తాలను, దైన్యం అనుభవిస్తున్న హృదయాలను కలిపే పవిత్ర వారధి ఆమె. సేవకు వారధిగా, సహాయానికి మార్గదర్శిగా నిలిచిన ఆ మహిళా నాయకురాలికి మా వందనాలు.




సాయి ప్రసాద్, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
సెల్: 7893364496






## సామాజిక మార్పుకి శక్తివంతమైన ప్రయత్నం

# ఈ యువనేత

- సేవా కార్యక్రమాలతో నిస్సహాయుల హృదయాలను ధీటుగా గెలుచుకుంటున్న మానవతావాది
- వరించి ఒదిగిన సేవారత్న(నేషనల్), జి హెచ్ పి యూనివర్సిటీ వారి గౌరవ డాక్టరేట్

మానవతా విలువలకు కట్టుబడి, సేవను జీవిత లక్ష్యంగా చేసుకుని, సమాజంలో శాశ్వత మార్పు తీసుకురావాలన్న ధ్యేయంతో అడుగులు వేస్తున్న యువ నాయకుడు డా. యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ పరిధిలో సేవా కార్యక్రమాలలో నిమగ్నమై, సేవా, రాజకీయ రంగాలలో సరికొత్త ప్రమాణాలు నెలకొలపుతున్న విశేష ప్రతిభావంతుడు. ఆయనకు ఇటీవల రెండు ప్రముఖ జాతీయ పురస్కారాలు లభించడం, అయన వ్యక్తిగత విజయమే కాక అభిమానులకు, తన ద్వారా సహాయ సహకారాలు పొందిన వారితో పాటు తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది.

**నిరంతర ప్రతిభా పరిశ్రమలకు దక్కిన గౌరవ పురస్కారాలు:** ఇంటర్నేషనల్ జి హెచ్ పి యూనివర్సిటీ నుంచి గౌరవ హానరరీ డాక్టరేట్ (సోషల్ వర్క్ విభాగంలో)

సేవారత్న నేషనల్ అవార్డు – ప్రజాహితానికి చెల్లించిన ఋజువు. చెన్నైలోని భారతీయ విద్యా భవన్ వేదికగా, భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, సైనికాధికారులు, ప్రసిద్ధుల సమక్షంలో ఈ పురస్కారాలు ప్రదానం చేయబడ్డాయి. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, "ఇవి నా వ్యక్తిగత పురస్కారాలు కాదు %-% మాతో కలిసి నడిచిన ప్రతి పాదానికి, సేవ కోసం వెచ్చించిన ప్రతి క్షణానికి గుర్తింపులు" అన్నారు. ఈ వినమ్ర భావం ఆయన లోతైన వ్యక్తిత్వాన్ని ఆకాశమంత ఎత్తులో ఆవిష్కరించిందని ఆయన మిత్రులు శ్రేయోభిలాషుల ఉవాచ.

**ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన సేవా కార్యక్రమాలు:**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు పంపిణీ. వేసవిలో ఉచిత తాగునీటి కేంద్రాలు, మియాపూర్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు. వృద్ధాశ్రమాలలో పండ్ల పంపిణీ ఆహార భద్రతకు తోడ్పాటు. మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఔషధాల పంపిణీ చేయడం. అనాథ ఆశ్రమాల విద్యార్థుల కొరకు భోజన సేవలు, ఆరోగ్యకరమైన భోజనాల అందించటం. వికలాంగుల కోసం జీవనోపాధి సాధనాలు, పాఠ్య సామగ్రి పంపిణీ.

యువతకు స్పోర్ట్స్ కిట్లు, వాలీబాల్, కేరమ్ బోర్డులు అందజేత. అవసరమైన వారికి ఉచిత మందులు, బెడ్షీట్లు, హైజీన్ వస్తువులు పంపిణీ. కంటి పరీక్షల శిబిరాల నిర్వహణ, నిరుపేదలకు కళ్లద్దాల అందజేత.

పేద విద్యార్థులకు ఫీజు సహాయంతో విద్య కొనసాగించేందుకు మద్దతు. మహిళా దినోత్సవ వేడుకలు, ప్రేరణాత్మక మహిళల గౌరవ సన్మానాలు.

**'గ్రేస్' అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం**

జీహెచ్ ఎంసి కార్మికులకు ప్రత్యేక భోజన కార్యక్రమాలు ఏర్పాటు. ప్రతి వేసవిలో 'సమ్మర్ కూలింగ్ స్టేషన్లు' ఏర్పాటు.

**సమాజ సేవకుని నుండి రాజకీయ నాయకునిగా విస్తరిస్తున్న ప్రజాదరణ:**

సేవకు మారుపేరుగా నిలుస్తున్న ఆయన "యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా తన దారిలో ఎదురయ్యే ముళ్ళూ పూలు సహృదయంతో స్వీకరించే ఔన్నత్యం ఉదయ్ కిరణ్ స్వంతం, మియాపూర్ కేంద్రంగా, రాష్ట్రవ్యాప్తంగా తన సేవలను విస్తరిస్తున్నారు. ప్రజల మన్ననలు పొందడమే కాకుండా, రాజకీయ రంగంలోనూ విశ్వాసం కలిగించే నాయకుడిగా ఎదుగుతున్నారు.




గతంలోనూ ప్రెస్ వింగ్స్ క్లబ్ వారు బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు అందించి ఉదయ్ కిరణ్ యలమంచి సేవలను గుర్తించారు. ప్రజల పట్ల తన నమ్మకాన్ని ఇరుసుగా చేసుకొని సాగిస్తున్న ఈ సుదీర్ఘ ప్రయాణంలో, ఈ గౌరవ సత్కారాలు తన బాధ్యతను మరింత ప్రేమించేలా చేస్తున్నాయని ఆయన చేసిన వ్యాఖ్యలు తన మానవీయ పరిణితికి పరాకాష్ట.

చివరిగా.. డా. ఉదయ్ కిరణ్ – ఒక యువకుడు, ఒక నాయకుడు, ఒక మార్పు కారకుడు. నిస్వార్థంగా సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజల ఆశయాలను తన లక్ష్యంగా మలుచుకున్న ఈ యువ నాయకుడి ప్రయాణం సమాజంలో శ్రేష్ఠ మార్పులకు సరికొత్త దారి వేసే ఆవిష్కరణ.



## తల్లులు ఊబకాయులైతే..

ఊబకాయంతో ఉండే తల్లులకు పుట్టే పిల్లల్లో రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుందని ఇటీవల చేసిన ఒక స్టడీలో వెల్లడైంది. అదే సమయంలో లావుగా లేని అమ్మలకు పుట్టిన బిడ్డల్లో మాత్రం ఈ లోపం కనిపించడంలేదని అధ్యయనకారులు పేర్కొన్నారు. తల్లి కావడానికి ముందర ఆడవాళ్లు భారీకాయంతో ఉంటే దాని ప్రభావం వాళ్లకి పుట్టే బిడ్డల్లో కనిపిస్తుందట. గుండెజబ్బులు, ఆస్తమా వంటి జబ్బుల బారిన పడే అవకాశం ఉందని ఈ స్టడీని నిర్వహించిన కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఇహెమ్ మెసాద్ తెలిపారు.

ఈ స్టడీలో ప్రధానంగా ఊబకాయులైన తల్లులకు పుట్టిన పిల్లల్లో రోగనిరోధకశక్తిపై, వారికి వచ్చే జబ్బులపై రీసెర్చ్ చేశారు. ఈ స్టడీ అమెరికాలోని 39 మంది తల్లులపై చేశారు. లావుగా ఉన్న తల్లులకు, సన్నగా ఉన్న తల్లులకు పుట్టిన పిల్లల బొడ్డుతాడు నుంచి కణాలు తీసి పరీక్షించారు. అందులో ఊబకాయులైన తల్లులకు పుట్టిన బిడ్డలు బాక్టీరియల్ యాంటిజన్స్‌కు సరిగా స్పందించడం లేదు. కానీ సన్నగా ఉన్న తల్లులకు పుట్టిన బిడ్డల్లో బాక్టీరియల్ యాంటిజెన్స్‌కు స్పందన బాగా ఉండడాన్ని గుర్తించారు. ఊబకాయంతో ఉన్న తల్లులకు పుట్టిన పిల్లల్లో మనిషి రోగనిరోధక వ్యవస్థలో ముఖ్యమైన సిడి4టి కౌంట్ తగ్గడం గమనించారు. ఆస్తమా, ఇతర రకాల ఎలర్జీల నివారణలో ముఖ్యపాత్ర వహించే రోగనిరోధక కణాల సంఖ్య ఊబకాయమున్న తల్లులకు పుట్టిన పిల్లల బొడ్డుతాడులో తక్కువగా ఉండడాన్ని కూడా ఈ అధ్యయనంలో గుర్తించారు.

## ఒత్తిడిని అధిగమించేందుకు మార్గాలున్నాయ్

ఈ రోజులలో ఒత్తిడికి గురికాకుండా ఎవరైనా ఉన్నారా అంటే... లేరనే చెప్పాలి. కాలంతోపాటు పరిగెత్తే క్రమంలో ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడిని జయించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఒత్తిడిని అధిగమించడంపై పుస్తకాలు, టీవీలలో ప్రసారాలు, పత్రికలలో ప్రత్యేక కథనాలు కూడా వస్తుంటాయి. కౌన్సెలింగ్ తరగతులు కూడా కొందరు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా యోగా సెంటర్లు స్ట్రెస్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇంటర్నేషనల్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన ఒత్తిడి నుంచి అధిగమించడానికి ఏమేమి చేయాలన్నదానిపై కొన్ని సూచనలు ఇస్తోంది.ఒత్తిడి ఎవరెవరిలో ఉంటుంది? వ్యవసాయదారులు పంటలు పండకపోతే, తెచ్చిన రుణం తీరకపోతే, చేతికొచ్చిన పంట ఎండిపోతే, తుపానుకు తుడిచి పెట్టుకుపోతే, తగిన ధర రాకపోతే ఒత్తిడికి గురవుతారు. 40 నుంచి 50 శాతం మంది రైతులలో ఒత్తిడి ఉంటుందని అంచనా. గృహిణులు కూడా ఒత్తిడికి గురవుతారట. ఉదయం నిద్ర లేచినప్పటినుంచి వారు చేసే పని అంతా కూడా ఒత్తిడితోనే ఉంటుంది. ఉద్యోగాలకు వెళ్ళేవారయితే పిల్లలను పాఠశాలలకు వెళ్ళేందుకు సిద్ధం చేయడం ఒక ఎత్తయితే, వారు ఉద్యోగానికి సమయానికి చేరుకోవడం కూడా మరొక ఎత్తు. గృహిణులలో 40 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. ఉపాధ్యాయులు, ఉద్యోగులుకు సంబంధించి 20 నుంచి 30 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. రాజకీయనాయకులలో సుమారు 50 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. రాజకీయ నాయకులు పదవుల కోసం. ఎన్నికలలో గెలుపుకోసం. మంత్రి పదవులకోసం వంటి స్వీయపనుల కోసం ఒక ఒత్తిడి అయితే. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక ఇబ్బందులు పడుతూ ఒత్తిడి గురవడం ఇంకొకటి. పోలీసులలో 60 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. సొంత వ్యాపారాలు చేసే వారికి మరింతగా ఒత్తిడి ఉంటుంది. దాదాపు 70 శాతంమంది ఒత్తిడికి గురవుతారట. పోటీని తట్టుకుని వ్యాపారం చేయడంలో, లాభాలను ఆర్జించడంలో, తెచ్చిన రుణాలను తీర్చక ఇబ్బంది పడుతున్న సమయంలో ఒత్తిడికి గురవుతారట. ఎగ్జిక్యూటివ్‌లు తమకు ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చలేక ఒత్తిడికి గురవుతుంటారు. విద్యార్థులు కూడా పోటీపరీక్షలలో పాల్గొనేందుకు, రెగ్యులర్ పరీక్షలలో బెస్ట్ ర్యాంక్ తెచ్చుకునేందుకు ఇలా పలు రకాల ఒత్తిడిలు వారిపై కూడా ఉంటాయి. శ్వాసకోస వ్యాధులు, అజీర్ణవ్యాధులు, కడుపునొప్పి, చర్మవ్యాధులు, బ్లడ్ ప్రెషర్, మధుమేహం, నిద్రపట్టకపోవడం, గుండెల్లో దడ, మైగ్రేన ఇలాంటి కొన్ని వ్యాధుల కారణంగా కూడా ఒత్తిడి ఉంటుంది. అలసట, అనారోగ్యసమస్యలు, సంసారం సరిగా సాగనప్పుడు, ఈర్ష్యా ద్వేషాలు ఉన్నపుడు, భయం అవహించి ఉండడం, విపరీతమైన భ్రాంతితో ఉండడం ఇలా ఎన్నో ఎన్నెన్నో... ఒత్తిడినుంచి అధిగమించేందుకు... విశ్రాంతి తీసుకోవాలి. ఎంత సమయం పాటు విశ్రాంతి తీసుకోవాలన్నదానిపై కొలమానం ఏదీ లేదు.

మనస్సు ఆహ్లాదకరంగా ఉందనిపించేంత వరకు విశ్రాంతి తీసుకోవచ్చు. యోగా చేయవచ్చు, ప్రకృతి సుందర ప్రదేశాలు, దేవాలయాలను దర్శించవచ్చు. పర్యటనలకు వెళ్ళవచ్చు. ముఖ్యంగా ఒత్తిడిని జయించేందుకు ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం. ఒత్తిడీ ఒక మేలే.. నిజంగా ఒత్తిడీ ఒకమేలేనని చెబుతారు. ఒత్తిడి నుంచి ఉత్తేజితులవ్వాలి. ముఖ్యంగా చదువుకునే విద్యార్థి నుంచి దేశాధినేత వరకు అందరిలోనూ ఒత్తిడి ఉంటోంది. ముఖ్యంగా మేనేజ్‌మెంట్ చేసే వాళ్ళకు ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఒత్తిడి అనేది లేకపోతే కొందరు బద్ధకస్తులు అవుతారు. పనిని తొందరగా చేయాలని అనిపించడమే ఒత్తిడి.

ఏం చేయాలి? ..ఇప్పుడు ఎంత పని చేయగలమో అంతే చేయాలి. రేపటి గురించి తరువాత ఆలోచన చేయాలి. సమస్యలను ఎదుర్కొనడానికి సిద్ధపడాలి. కష్టంవస్తే కుంగి పోకూడదు. ఖాళీగా ఉన్న సమయంలో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రయత్నాలు చేయాలి. పుస్తక పఠనం ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుంది. ఆత్మీయుల వద్దకు వెళ్ళి కాసేపు మాట్లాడితే ,ఇష్టమైన ప్రాంతానికి పర్యటనకు వెళితేకూడా ఉపశమనం ఉంటుంది. పదిమందిలో కాసేపు కూర్చుని సరదాగా మాట్లాడండి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్
ఆదివారం
29 । జూన్ । 2025



# మరోసారి వారెన్ బఫెట్ భూరి విరాళం.. గేట్స్ ఫౌండేషన్‌కు రూ.50 వేల కోట్లు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నారు. దాతృత్వంలో తనను మించిన వారు మరొకరు లేరని నిరూపించుకున్నారు. తాజాగా ఆయన మరోసారి భూరి విరాళం అందించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ నిర్వహిస్తున్న గేట్స్ ఫౌండేషన్ )కు వేల కోట్ల రూపాయల సహాయాన్ని అందించారు. బఫెట్ ఇప్పటివరకు అందించిన విరాళాల్లో ఇది అతిపెద్ద వార్షిక విరాళంగా నిలిచింది.

గేట్స్ ఫౌండేషన్‌తో మరో నాలుగు కుటుంబ ఛారిటీ సంస్థలకు విరాళంగా వారన్ బఫెట్ 6 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.50 వేల కోట్లు) విలువైన బెర్క్‌షైర్ హాత్ వే షేర్లను అందించారు. తాజా విరాళంలో గేట్స్ ఫౌండేషన్‌కు 9.43 మిలియన్ షేర్లు, సుసాన్ థాంప్సన్ బఫెట్ ఫౌండేషన్‌కు 9.4 లక్షల షేర్లు, బఫెట్ పిల్లలు హొవార్డ్, సూసీ, పీటర్ నిర్వహిస్తున్న మూడు ఛారిటీ సంస్థలకు మొత్తంగా 6.6 లక్షల షేర్లు కేటాయించారు. దాదాపు రెండు దశాబ్దాల నుంచి బఫెట్ ఇలాంటి భూరి విరాళాలను అందిస్తూనే ఉన్నారు.

## భారత్‌ను వీడనున్న 3500 మంది మిలియనీర్లు..

### ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్టులో వెల్లడి



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాది భారత్ నుంచి 3500 మంది మిలియనీర్లు విదేశాలకు తరలిపోనున్నారు. హెన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. భారత్ నుంచి ఇలా వ్యక్తిగత సంపద తరలిపోవడం గతేడాదితో పోలిస్తే కాస్త తగ్గినట్టు కూడా నివేదికలో వెల్లడైంది. 2023లో 5,100 మంది మిలియనీర్లు భారత్ నుంచి వెళ్లిపోతారని అంచనా వేశారు. 2024లో 4,300 మంది తరలిపోతారని అప్పట్లో పేర్కొన్నారు2014 నుంచి 2024 మధ్య కాలంలో భారత్‌లో మిలియనీర్‌ల సంఖ్య 72 శాతం పెరిగిందని హెన్లీ అండ్ పార్టనర్స్ సంస్థ అంచనా వేసింది. ఇక మిలియనీర్ల వలస కారణంగా ఈ ఏడాది మొత్తం 26.2 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపద దేశం దాటిపోనుంది. స్థూలంగా చూస్తే మాత్రం దేశం విడిచి వెళ్లాలనుకుంటున్న మిలియనీర్‌ల సంఖ్య పెరుగుతోందని నివేదిక తేల్చింది. కనీసం 1 మిలియన్ డాలర్లను తక్షణం పెట్టుబడి పెట్టగలిగిన వారినే ఈ నివేదిక కోసం పరిగణనలోకి తీసుకున్నారు. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 1.42 లక్షల మంది మిలియనీర్లు తమ మాతృదేశాలను వీడనున్నారు. యూకే నుంచి ఈసారి నికరంగా అత్యధిక వ్యక్తిగత సంపద తరలిపోయే అవకాశం ఉంది. ఈ నివేదిక ప్రకారం, బ్రిటన్ నుంచి ఈసారి ఏకంగా 16,500 మంది మిలియనీర్లు తరలిపోనున్నారు. 7,800 మంది చైనా మిలియనీర్లు దేశాన్ని వీడనున్నారు.

## కొత్త ఫ్లాష్ సేల్ ఆఫర్.. రూ.400కు 400 జీబీ డేటా



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత ప్రభుత్వానికి చెందిన టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు గుడ్ న్యూస్ తెలిపింది. ఈ క్రమంలో 4%+% డేటాను భారీ తగ్గింపులతో అందించే కొత్త ఫ్లాష్ సేల్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ సేల్ గురించి సంస్థ తన అధికారిక సోషల్ మీడియా ఛానెల్స్ ద్వారా వివరాలను పంచుకుంది. 90,000 4%+% టవర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన బీఎస్ఎన్ఎల్, 2025 మధ్యలో ఒక లక్ష 4%G% టవర్స్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. బీఎస్ఎన్ఎల్ చేసిన పోస్ట్ ప్రకారం, ఈ ఫ్లాష్ సేల్ జూన్ 28న ప్రారంభమైంది. జూలై 1 వరకు కొనసాగుతుంది. ఈ పరిమిత కాలంలో బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు కేవలం రూ. 400కి 400 డేటాను కొనుగోలు చేయవచ్చు. అంటే ప్రతి రూ. 1 ధర పడుతుందని చెప్పవచ్చు. ఈ ఆఫర్‌ను ఆసక్తి ఉన్న కస్టమర్లు బీఎస్ఎన్ఎల్ వెబ్‌సైట్ లేదా బీఎస్ఎన్ఎల్ సేవా యాప్ ద్వారా పొందవచ్చు. ఈ ఫ్లాష్ సేల్ ద్వారా, బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సంఖ్యను పెంచుకోవడంతోపాటు, కొత్త వినియోగదారులను ఆకర్షించడానికి కూడా ప్రయత్నిస్తోంది.

తాజా డేటా ప్రకారం బీఎస్ఎన్ఎల్ మే నెలలో 1.35 లక్షల వినియోగదారులను కోల్పోయింది. ఈ ఫ్లాష్ సేల్ సంస్థకు కొత్త వినియోగదారులను ఆకర్షించడానికి ఒక కొత్త నిర్ణయంగా చెప్పవచ్చు. వినియోగదారులకు మెరుగైన కనెక్టివిటీని అందించడానికి బీఎస్ఎన్ఎల్ లక్ష కొత్త మొబైల్ టవర్స్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ఉంది. వినియోగదారుల అనుభవాన్ని మరింత మెరుగుపరచడానికి, బీఎస్ఎన్ఎల్ 13,000 కోట్ల రూపాయల పైగా పెట్టుబడులు పెట్టి కొత్త టవర్స్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. అదనంగా, సంస్థ హైదరాబాద్‌లో 5%G% ఫిక్స్డ్ వైర్‌లెస్ యాక్సెస్ సేవను ప్రారంభించింది. దక్షిణ భారతదేశంలోని బెంగళూరు సహా అనేక నగరాల్లో దీన్ని విస్తరించడానికి ప్లాన్ చేస్తున్నారు.

బీఎస్ఎన్ఎల్ తన నెట్‌వర్క్ కవర్‌ను మెరుగుపరచడానికి, యూనియన్ కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత లక్ష కొత్త 4%+, 5+% మొబైల్ టవర్స్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. గత సంవత్సరం, ఈ సంస్థ టవర్స్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. ఇప్పటివరకు 70,000 పైగా టవర్స్‌ను విజయవంతంగా ప్రారంభించింది. ఇవి పూర్తయిన తర్వాత, బీఎస్ఎన్ఎల్ ఆయా ప్రాంతాల్లో కనెక్టివిటీని గణనీయంగా పెంచుకోవడానికి సిద్ధమవుతోంది.

## సరికొత్త స్కార్పియో-ఎన్ -ప్రారంభ ధర రూ.20.29 లక్షలు




**ముంబై-నవభూమి:** దేశీయంగా ఎస్‌యూవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలోపెట్టుకొని మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్త మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్(ఏడీఏఎస్)తో తీర్చిదిద్దిన స్కార్పియో-ఎన్ మాడల్‌ను పరిచయం చేసింది. ప్రారంభ ధర రూ.20.29 లక్షలు.

## జెర్మాడ్ వర్సిటీతో అపోలో మెడ్‌స్కిల్ జట్టు

**హైదరాబాద్-నవభూమి:** ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జెర్మాడ్ యూనివర్సిటీతో అపోలో మెడ్‌స్కిల్స్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించేవారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేయనున్నదని కంపెనీ సీఈవో శ్రీనివాస రావు తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికిగాను ఈ ఒప్పందం అమలులోకి రానున్నట్లు, ఐదేండ్ల ఎంబీబీఎస్‌కు రూ.32 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నట్టు చెప్పారు.

# ఐపీఓల సందడే సందడి.. ఏకంగా రూ. 1.85 లక్షల కోట్ల షేర్లకు బిడ్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్న ఐపీఓ మార్కెట్ ఇప్పుడు మళ్లీ సందడిగా మారింది.

జులై చివరి వారంలో ఐపీఓలకు మంచి ఆదరణ లభించింది. పెట్టుబడిదారులు వీటిపై ఆసక్తి చూపడంతో మార్కెట్ కళకళలాడుతోంది. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, కల్పతరు వంటి సంస్థలు ఐపీఓకు రాగా, పెట్టుబడిదారులు భారీగా స్పందించారు. దాదాపు రూ. 15,600 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ చేయగా, రూ. 1.85 లక్షల కోట్ల బిడ్లు వచ్చాయి. వచ్చే వారం 19 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. వీటిలో కొన్ని మెయిన్‌బోర్డు కంపెనీలు కాగా, మరికొన్ని ఎస్ఎంఈ కంపెనీలు ఉన్నాయి. చాలా కంపెనీలు ఐపీఓ ద్వారా డబ్బును సేకరించడానికి వస్తున్నాయి. ఇలా కంపెనీలు మొదటిసారిగా ప్రజలకు షేర్లను అమ్మడానికి రావడాన్నే ఐపీఓ అంటారు. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, కల్పతరు, ఎలెన్‌బ్యారీ ఇండస్ట్రియల్ గ్యాసెస్, సంభవ్ స్టీల్ ట్యూబుల్స్, గ్లోబ్ సివిల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వంటి కంపెనీలు ఐపీఓకు వచ్చాయి. వీరు మొత్తం రూ. 15,600 కోట్లు సమీకరించాలని అనుకున్నారు. కానీ, పెట్టుబడిదారులు ఏకంగా రూ. 1.85 లక్షల కోట్ల విలువైన షేర్లను కొనేందుకు బిడ్లు వేశారు. దీనిని బట్టి ఐపీఓల పట్ల ఎంత క్రేజ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. కాబట్టి, వచ్చే వారం కొత్త ఐపీఓల కంటే, పాత కంపెనీల లిస్టింగ్‌ల గురించే ఎక్కువగా మాట్లాడుకుంటారు. మెయిన్‌బోర్డులో లిస్ట్ అయ్యే కంపెనీలు: కల్పతరు (2.26 రెట్ల సబ్‌స్క్రిప్షన్), ఎలెన్‌బ్యారీ ఇండస్ట్రియల్ గ్యాసెస్ (22.19 రెట్లు), గ్లోబల్ సివిల్ ప్రాజెక్ట్స్ (86.04 రెట్లు) జులై 1న లిస్ట్ అవుతాయి. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ (16.69 రెట్లు), సంభవ్ స్టీల్ ట్యూబ్స్ (31.82 రెట్లు) జులై 2న లిస్ట్ అవుతాయి. ఇండో గల్ఫ్ క్రాప్‌సైన్స్ షేర్లు జులై 3న లిస్ట్ అవుతాయి. ఎస్ఎంఈ కేటగిరీలో ఏజేసీ జువెల్ మానుఫ్యాక్చరర్స్, శ్రీ హరేకృష్ణ స్పాంజ్ ఐరన్, ఐకాన్ ఫెసిలిటేటర్స్, అబ్రామ్ ఫుడ్స్, సూపర్‌టెక్ ఈవీ, సన్‌టెక్ ఇన్‌ఫ్రా వంటి 13 కంపెనీలు లిస్ట్ అవుతాయి. కొత్తగా మరికొన్ని కంపెనీలు కూడా ఐపీఓకు రానున్నాయి. మెయిన్‌బోర్డు కేటగిరీలో బీ2బీ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ క్రిజాక్, ట్రావెల్ ఫుడ్ సర్వీసెస్ ఉన్నాయి. ఎస్ఎంఈ కేటగిరీలో సిల్కీ ఓవర్సీస్, పుష్ప జువెలర్స్, సెడార్ టెక్స్‌టైల్, మార్క్ లోయిర్ ఫ్యాషన్స్, వందన్ ఫుడ్స్ వంటివి ఉన్నాయి. ప్రైమరీ మార్కెట్ కొత్త ఉత్సాహంతో కళకళలాడుతోంది. ఇది పెట్టుబడిదారులకు మంచి అవకాశాలను అందిస్తోంది.

# ఏపీ, తెలంగాణలోని 3 బ్యాంకులకు షాకిచ్చిన ఆర్బీఐ..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఆర్‌బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) నాలుగు బ్యాంకులకు షాక్ ఇచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని నాలుగు బ్యాంకులు రూల్స్ పాటించలేదు. అందుకే ఆర్‌బీఐ వాటికి జరిమానా విధించింది. రుణాలు, కేవైసీ (నో యువర్ కస్టమర్) నిబంధనలు సరిగా పాటించనందుకు ఈ చర్య తీసుకుంది. ఈ జరిమానాల వల్ల వినియోగదారులకు ఎలాంటి నష్టం ఉండదని ఆర్‌బీఐ తెలిపింది. జూన్ 26న ఈ విషయం గురించి ఆర్‌బీఐ సమాచారం ఇచ్చింది. ఆర్‌బీఐ, నాబార్డ్ కలిసి కొన్ని బ్యాంకుల్లో తనిఖీలు చేశాయి. ఆ తనిఖీల్లో కొన్ని బ్యాంకులు రూల్స్ తప్పాయని తేలింది. అందుకే ఒక్కో బ్యాంకుకు రూ. 1 లక్ష జరిమానా వేశారు.

- ది కర్ణాటక కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ముద్దేబిహాళ్, కర్ణాటక.
- ది చిత్తూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్.
- ది కరీంనగర్ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, తెలంగాణ.
- ది హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, తెలంగాణ.

తనిఖీల్లో బ్యాంకులు రూల్స్ తప్పినట్టు తెలిసింది. వెంటనే ఆ బ్యాంకులకు నోటీసులు పంపించారు. బ్యాంకుల సమాధానాలు, వివరణలు చూసిన తర్వాత ఆర్‌బీఐ జరిమానా వేయాలని నిర్ణయించింది.

ఏ రూల్స్ తప్పారో తెలుసా?

తెలంగాణలోని కరీంనగర్, హైదరాబాద్ బ్యాంకులు తమ డైరెక్టర్లకు సంబంధించిన రుణాల విషయంలో రూల్స్ పాటించలేదు. నాబార్డ్ తనిఖీల్లో ఇది బయటపడింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1949లోని సెక్షన్ 47%ూ (1) (ఎ%), సెక్షన్ 46 (4) (%ఱ) ఙ% 56 ప్రకారం ఆర్‌బీఐకి ఉన్న పవర్స్‌తో ఈ జరిమానాలు వేశారు. "సెక్షన్ 47%ూ (1) (ఎ%), సెక్షన్ 46 (4) (%ఱ%), 56 కింద ఆర్‌బీఐకి ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ జరిమానాలను విధించారు" అని ఆర్‌బీఐ తెలిపింది.

కర్ణాటక, చిత్తూరు బ్యాంకులు ఇంటర్-బ్యాంక్ రూల్స్, రిస్క్ పరిమితులను సరిగా పాటించలేదు. అంతేకాదు, కస్టమర్ల కేవైసీ రికార్డులను టైమ్ ప్రకారం సెంట్రల్ కేవైసీ రికార్డ్ రిజిస్ట్రీలో అప్‌లోడ్ చేయలేదు.

దీని వల్ల కస్టమర్లకు నష్టమా?

ఆర్‌బీఐ ఈ చర్యలు తీసుకుంది ఎందుకంటే బ్యాంకులు రూల్స్ పాటించలేదు. దీని వల్ల కస్టమర్లకు ఎలాంటి నష్టం లేదు. బ్యాంకుల లావాదేవీలు, ఒప్పందాలు మామూలుగానే జరుగుతాయి. ఈ జరిమానాల వల్ల భవిష్యత్తులో ఆర్‌బీఐ తీసుకునే చర్యలపై ఎలాంటి ప్రభావం ఉండదని అధికారులు చెప్పారు. ఆర్‌బీఐ చర్య కేవలం రూల్స్ సరిచేయడం కోసమేనని, కస్టమర్ల లావాదేవీలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపింది. కాబట్టి వినియోగదారులు భయపడాల్సిన అవసరం లేదు. అన్నీ మామూలుగానే ఉంటాయి.

# మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులా?

## లాభాల కోసం ఈ 10 విషయాలు తెలుసుకోండి మరి!




మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు చాలామందికి నచ్చిన పెట్టుబడి మార్గం. అయితే, డబ్బు పెట్టే ముందు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. మీరు కూడా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా? మీ డబ్బును సురక్షితంగా ఉంచుకోవడానికి, మంచి లాభాలు పొందడానికి 10 ముఖ్యమైన విషయాలను పరిశీలించండి. మీ లక్ష్యాలు, రిస్క్ తీసుకునే సామర్థ్యం, ఫండ్ రకాలు, గత పనితీరు, ఫండ్ మేనేజర్ అనుభవం, ఖర్చు నిష్పత్తి (ఎక్స్‌పెన్స్ రేషియో), పన్ను నిబంధనలు, %ూవీజ% స్థిరత్వం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. గతంలో లాభాలు వచ్చాయని గుడ్డిగా పెట్టుబడి పెట్టకూడదు. మీ డబ్బు భద్రంగా ఉండాలంటే కొన్ని విషయాలు చూడాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం. మొదట మీ లక్ష్యం ఏమిటో తెలుసుకోండి. "మీ లక్ష్యం ఏమిటి?" అని ప్రశ్నించుకోండి. ఇల్లు కొనడానికి, పిల్లల చదువు కోసం, రిటైర్మెంట్ కోసం లేదా డబ్బు పెంచుకోవడానికి ఇన్వెస్ట్ చేస్తున్నారా? మీ లక్ష్యం తెలిస్తే, ఏ ఫండ్ ఎంచుకోవాలో తెలుస్తుంది. ఎక్కువ కాలానికి ఈక్విటీ ఫండ్స్, తక్కువ కాలానికి డెట్ ఫండ్స్ మంచివి. తర్వాత మీరు ఎంత రిస్క్ తీసుకోగలరో చూడండి. ప్రతి ఫండ్‌లో రిస్క్ ఉంటుంది. ఈక్విటీ ఫండ్స్‌లో ఎక్కువ రిస్క్, డెట్ ఫండ్స్‌లో తక్కువ రిస్క్ ఉంటుంది. మీ ఆదాయం, వయస్సును బట్టి రిస్క్ తీసుకోండి. మీ డబ్బు ఎంత కాలం పెట్టుబడిలో ఉంటుందో కూడా చూడాలి. ఎక్కువ కాలానికి ఎక్కువ రిస్క్ తీసుకోవచ్చు.

మ్యూచువల్ ఫండ్స్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఈక్విటీ, డెట్, హైబ్రిడ్, ఇండెక్స్, %జుూూ% వంటి రకాలు ఉంటాయి. ఎక్కువ రిస్క్‌తో ఎక్కువ లాభాల కోసం ఈక్విటీ, స్థిరత్వం కోసం డెట్, రెండింటి కలయిక కోసం హైబ్రిడ్ ఫండ్స్ ఉంటాయి. ఫండ్ గత పనితీరును పరిశీలించండి. గతంలో లాభాలు వచ్చాయని, మళ్లీ వస్తాయని నమ్మకూడదు. కానీ, 3, 5, 7 సంవత్సరాలలో ఫండ్ ఎలా పనిచేసిందో చూడండి. ఇతర ఫండ్స్‌తో పోల్చి చూడాలి. ఒక లార్జ్ క్యాప్ ఫండ్‌ను మరొక లార్జ్ క్యాప్ ఫండ్‌తోనే పోల్చాలి. ఫండ్ పోర్ట్‌ఫోలియోను పరిశీలించడం ముఖ్యం. ఫండ్ ఏ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెట్టిందో చూడాలి. దీని ద్వారా ఫండ్ ఎంత రిస్క్‌తో ఉందో తెలుస్తుంది. లార్జ్ క్యాప్ కంపెనీలలో పెట్టుబడి పెట్టే ఫండ్స్ తక్కువ రిస్క్‌తో ఉంటాయి. ఫండ్ మేనేజర్ ట్రాక్ రికార్డ్ చూడాలి. ఫండ్‌ను నడిపే మేనేజర్ అనుభవం ముఖ్యం. ఎక్కువ కాలం మంచి ట్రాక్ రికార్డ్ ఉన్న మేనేజర్ ఉంటే మంచిది.

ఖర్చు నిష్పత్తి (ఎక్స్‌పెన్స్ రేషియో) గురించి తెలుసుకోవాలి. "ఫండ్‌ను నిర్వహించడానికి అయ్యే ఖర్చు ఇది". ఎక్స్‌పెన్స్ రేషియో ఎక్కువ ఉంటే, మీ లాభాలు తగ్గుతాయి. తక్కువ ఖర్చు ఉన్న ఫండ్‌ను ఎంచుకోండి.

ఎగ్జిట్ లోడ్, లాక్-ఇన్ పీరియడ్ గురించి తెలుసుకోవాలి. డబ్బును ఒక నిర్దిష్ట సమయం లోపు తీస్తే, ఎగ్జిట్ లోడ్ కట్టాలి. కొన్ని ఫండ్లకు లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. డబ్బు తీసుకునేటప్పుడు ఇబ్బందులు రాకుండా ఇవి తెలుసుకోవాలి. పన్ను నిబంధనలు కూడా తెలుసుకోవాలి. మ్యూచువల్ ఫండ్ రకాలను బట్టి పన్నులు మారుతాయి. క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్, డివిడెండ్ ట్యాక్స్ గురించి తెలుసుకోవాలి. దీనివల్ల పన్ను తర్వాత వచ్చే లాభం తెలుస్తుంది. ఫండ్ హౌస్ స్థిరత్వం ముఖ్యం. ఫండ్‌ను నడిపే కంపెనీ పేరు చూడాలి. వారు పెట్టుబడులను ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకోవాలి. మంచి పేరున్న కంపెనీని ఎంచుకోవడం మంచిది. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం మంచిదే, కానీ జాగ్రత్తగా ఉండాలి. పాపులర్ అని లేదా గతంలో లాభాలు వచ్చాయని పెట్టుబడి పెట్టకూడదు. మీ అవసరాలను తెలుసుకొని, ఫండ్ వివరాలను చూడాలి. అవసరమైతే ఆర్థిక సలహాదారుని సహాయం తీసుకోవాలి.

# జులైలో బ్యాంకు సెలవులు.. ఎన్ని రోజులు పనిచేస్తాయంటే..




ఇంటర్నెట్ డెస్క్: ప్రస్తుత రోజుల్లో బ్యాంకులకు సంబంధించిన చాలా పనులు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయి. అయినప్పటికీ బ్యాంకులకు వెళ్లాల్సిన పనులు కూడా ఉంటాయి. వాటిలో రుణ సంబంధిత పనులు, పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్ చేయడం, చెక్‌బుక్ జారీ చేయడం వంటివి ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మీరు బ్యాంకులకు (%ధీుఅని నశీశ్రీఱుఎం జీబశ్రీఎ% 2025) వెళ్లాలని భావిస్తే, ముందుగా ఈ సెలవుల జాబితాను చూసుకోండి. సెలవుల గురించి తెలుసుకుని మీరు బ్యాంకులకు వెళితే సజావుగా మీ పనులను పూర్తి చేసుకోవచ్చు. ఈసారి జులై నెలలో మొత్తం 13 రోజులు బ్యాంకులు బంద్ ఉండగా, మిగతా 18 రోజులు పనిచేస్తాయి. వీటిలో శని, ఆదివారపు సెలవులు కూడా ఉన్నాయి.

5 జులై 2025: గురు హరగోబింద్ పుట్టినరోజు కారణంగా ఈ రోజు జమ్మూ కాశ్మీర్‌లో బ్యాంకులకు సెలవు

6 జులై 2025: ఆదివారం కారణంగా ఈ రోజు బ్యాంకులకు హాలిడే

12 జులై 2025: రెండో శనివారం కారణంగా ఈ రోజు బ్యాంకులు బంద్ ఉంటాయి

13 జులై 2025: ఆదివారం కారణంగా ఈ రోజు బ్యాంకులు మూసివేయబడతాయి

14 జులై 2025: బెహ్ దింఖ్లామ్ కారణంగా ఈ రోజు షిల్లాంగ్ జోన్‌లో బ్యాంకులకు హాలిడే

16 జులై 2025: హరేలా పండుగ కారణంగా ఈ రోజు డెహ్రాడూన్ జోన్‌లో బ్యాంకులకు సెలవు

17 జులై 2025: ఉ తిరోత్ సింగ్ వర్ధంతి కారణంగా ఈ రోజు షిల్లాంగ్‌లో బ్యాంకులకు సెలవు

19 జులై 2025: కేర్ పూజ కారణంగా ఈ రోజు అగర్తల జోన్‌లో బ్యాంకులు బంద్

20 జులై 2025: ఆదివారం కారణంగా ఈ రోజు బ్యాంకులకు సెలవు

26 జులై 2025: నాలుగో శనివారం కారణంగా ఈ రోజు బ్యాంకులు బంద్

27 జులై 2025: ఆదివారం కారణంగా ఈ రోజు బ్యాంకులకు హాలిడే

28 జులై 2025: ద్రుక్పా త్సే జీ కారణంగా ఈ రోజు గ్యాంగ్‌టాక్ జోన్‌లో బ్యాంకులకు సెలవు

ఈ సెలవుల గురించి జాగ్రత్త

మీరు రుణ సంబంధిత బ్యాంకు పనులను పూర్తి చేయాలనుకున్నా లేదా ముఖ్యమైన లావాదేవీ చేయవలసి వచ్చినా, ఈ సెలవుల గురించి ముందుగా తెలుసుకోవడం వల్ల ఇబ్బందులు లేకుండా ఉంటారు. ముఖ్యంగా బ్యాంకు శాఖలకు వెళ్లాల్సిన వారు ఈ సెలవుల గురించి తెలుసుకోవాలి. ఇది కాకుండా మీకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటే మీరు ఇంట్లో కూర్చొని కూడా మీ పనులను సులభంగా నిర్వహించుకోవచ్చు.

## మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడా.. ఈ తప్పు అస్సలు చేయొద్దు




**న్యూఢిల్లీ-నవభూమి:** అధిక రాబడుల కోసం ప్రస్తుతం అనేక మంది మ్యూచువల్ ఫండ్స్ వైపు మళ్లుతున్నారు. కొందరు ఏకంగా ప్రావిడెంట్ ఫండ్ నిధులను కూడా మ్యూచువల్ ఫండ్స్‌లోకి మళ్లిస్తున్నారు. అయితే, ఇది చాలా ప్రమాదకరమని ఫైనాన్షియల్ అడ్వైజర్లు చెబుతున్నారు. జీవిత చరమాంకంలో అక్కరకు రావాల్సిన సొమ్ము విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులపై రాబడి 10 శాతం నుంచి 13 శాతం మధ్య ఉండొచ్చన్న నమ్మకం జనాల్లో ఉంది. అయితే, కచ్చితంగా రాబడులు ఈ స్థాయిలో ఉంటాయన్న గ్యారెంటీ ఏమీ లేదని అభిషేక్ కుమార్ అనే ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ తాజాగా లింక్డ్‌ఇన్‌లో ఓ పోస్టు పెట్టారు. మార్కెట్ ఆధారిత పెట్టుబడి సాధనాల పని తీరు ఇది కాదని స్పష్టం చేశారు. 15 ఏళ్ల పాటు ఫైనాన్షియల్ ప్లానింగ్ రంగంలో పని చేసిన అనుభవంతో ఈ విషయాన్ని చెబుతున్నానని అన్నారు.

అధిక రాబడులపై విశ్వాసంతో అనేక మంది ఇలాంటి రిస్కీ చర్యలకు దిగుతున్నారని అన్నారు. కొందరు ఫైనాన్షియల్ అడ్వైజర్లు కూడా పెట్టుబడిదారులకు ఇలాంటి సలహాలు ఇస్తున్నారని వాపోయారు. పీఎఫ్ నిధులను మ్యూచువల్ ఫండ్స్‌లోకి మళ్లించడం చాలా ప్రమాదకరమైన చర్య అని హెచ్చరించారు. 'మీ రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత కోసమే పీఎఫ్. ఇందులో పెట్టుబడి నెమ్మదిగానే వృద్ధి చెందాలి. భద్రత, పన్ను రాయితీ ఉండాలి. అధిక రాబడుల కోసం ఈ డబ్బును రిస్కీ పెట్టుబడుల్లోకి మళ్లిస్తే మీ భవిష్యత్తే ప్రమాదంలో పడొచ్చు' అని హెచ్చరించారు. సంపద సృష్టికి మ్యూచువల్ ఫండ్స్ అద్భుత సాధనాలే అయినప్పటికీ రాబడిపై ఎలాంటి గ్యారెంటీలు ఉండవని అన్నారు. ఒక ఏడాది 15 శాతంగా ఉన్న రాబడి, మరుసటి ఏడాది మైనస్ రెండు శాతానికి పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. వినియోగదారుల ప్రయోజనాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వని వారే ఇతరులకు మ్యూచువల్ ఫండ్స్ రాబడి కచ్చితంగా ఉంటుందన్న హామీ ఇస్తారని అన్నారు. మార్కెట్ కుప్పకూలినప్పుడు నష్టపోయేది కస్టమర్లే అన్న విషయాన్ని ఫైనాన్షియర్ అడ్వైజర్లు మర్చిపోకూడదని హితవు పలికారు.

## బంగారం ధర భారీగా తగ్గిందోచ్, కానీ వెండి మాత్రం



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం, వెండి ప్రియులకు ఈ రోజు అద్భుతమైన శుభవార్త వచ్చింది. ఎందుకంటే బంగారం ధరలు దాదాపు ఏకంగా వెయ్యి రూపాయలు తగ్గుముఖం పట్టాయి. ఇది బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి మంచి అవకాశమని చెప్పుకోవచ్చు. దీంతోపాటు వెండి ధరలు కూడా తగ్గాయి. ఈ మార్పులు మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం వల్ల జరిగాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ధరలు ప్రస్తుతం ఏ మేరకు చేరుకున్నాయో ఇక్కడ తెలుసుకుందాం. జూన్ 28, 2025న గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.930 తగ్గి రూ. 98,010కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 89,840కు చేరింది. ఈరోజు వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. ఇక నేటి వెండి ధరల విషయానికి వస్తే కిలో వెండి ధర కేవలం రూ.100 మాత్రమే తగ్గింది. జూన్ 27 నాటి ధరలతో పోలిస్తే ఈరోజు స్వల్పంగా తగ్గింది. ఈ క్రమంలో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.1,07,800కి చేరింది. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నైలో రూ. 1,17,800 స్థాయిలో ఉండగా.. ముంబయి, పూణే, వడోదర, బెంగళూరు, పాట్నా, సూరత్, మైసూర్, నాగ్‌పూర్?లో కిలో వెండి రేటు రూ.1,07,800గా ఉంది.

**ఈ భారీ తగ్గుదలకి ప్రధాన కారణాలు**

గ్లోబల్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దిగజారడంతో దేశీయ మార్కెట్‌పై ప్రభావం పడింది. దీంతోపాటు అమెరికా డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి విలువ పెరగడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. ఇది క్రమంగా పసిడి రేటు తగ్గుదలకు దారితీసింది. మరోవైపు ఫెడరల్ రిజర్వ్ పాలసీ, అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులు కూడా వీటి ధరలపై ప్రభావం చూపాయని నిపుణులు చెబుతున్నారు. అయితే వీటి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేయడం లేదా పెట్టుబడులు చేసే సమయంలో మళ్లీ రేట్లు తెలుసుకుని నిర్ణయం తీసుకోవడం మంచిది.

# పూట గడవని దీన స్థితిలో నటి పాకీజా..ఆదుకోండంటూ వేడుకోలు



ఒకప్పుడు తెలుగు తెరపై తనదైన కామెడీతో నవ్వులు పూయించిన నటి వాసుగి.. నేడు కన్నీటి పర్యంతమవుతున్నారు. 'అసెంబ్లీ రౌడీ' చిత్రంలో 'పాకీజా' పాత్రతో తెలుగు ప్రేక్షకులకు ఆమె సుపరిచితులు. అలాంటి నటి ఇప్పుడు పూట గడవని దీనస్థితిలో కొన్నిసార్లు భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తమిళనాడులో ఆదరణ కరువవడంతో ఏపీ ప్రభుత్వం తనను ఆదుకుంటుందన్న ఆశతో ఇక్కడికి వచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైనే తన ఆశలన్నీ పెట్టుకున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నై నుంచి విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన వాసుగిని గుంటూరులో మీడియా ప్రతినిధులు పలకరించారు. ఈ సందర్భంగా ఆమె తన ప్రస్తుత దుర్భర పరిస్థితిని వివరిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. "తమిళనాడులో నా పరిస్థితిని వివరిస్తూ వీడియోలు తీసి ఎందరో నటులకు పంపినా ఎవరూ స్పందించలేదు. కానీ తెలుగు సినీ పరిశ్రమలోని చిరంజీవి, నాగబాబు, మోహన్ బాబు కుటుంబాలు నన్ను ఆదుకున్నాయి. ఒకవేళ వారు కూడా ఆదుకోకపోతే నేను ఎప్పుడో చనిపోయేదాన్ని" అని ఆమె తెలిపారు. వాసుగి స్వస్థలం తమిళనాడులోని కారైకుడి. మోహన్‌బాబు హీరోగా వచ్చిన 'అసెంబ్లీ రౌడీ' చిత్రంలో పాకీజా పాత్ర ఆమెకు ఎనలేని గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆ తర్వాత 'రౌడీగారి పెళ్లాం', 'పెదరాయుడు', 'అన్నమయ్య' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించారు. కెరీర్ మంచి దశలో ఉన్నప్పుడు అప్పటి తమిళనాడు సీఎం జయలలిత పిలుపు మేరకు అన్నాడీఎంకే పార్టీలో చేరారు.



# బాలీవుడ్ నటి షెఫాలీ ఆకస్మిక మృతి



ప్రముఖ నటి షెఫాలీ జరీవాలా (42) కన్నుమూశారు. శుక్రవారం రాత్రి గుండెపోటు రావడంతో ఆమె చనిపోయారు. ముంబైలోని బెల్లెవ్యూ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకువెళ్లే సరికి ఆమె చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. షెఫాలీ మరణం సినీ పరిశ్రమను, ఆమె అభిమానులను దిగ్భ్రాంతికి గురిచేసింది. 2000 సంవత్సరం మొదట్లో 'కాంటా లగా' అనే పాటతో ఆమె బాగా పాపులర్ అయ్యారు. అలా ఆమె కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆమెకు కాంటా లగా గర్ల్ అనే పేరు వచ్చేసింది.షెఫాలీ జరీవాలా ను ఆమె భర్త పరాగ్ త్యాగి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆసుపత్రికి తీసుకువచ్చే సమయానికే షెఫాలీ చనిపోయిందని వైద్యులు తెలిపారు. షెఫాలీని ఆసుపత్రికి తీసుకువచ్చే ముందే ఆమె చనిపోయారు. ఆమె భర్త, మరికొందరు ఆమెతో ఉన్నారు అని హాస్పిటల్ టీం చెప్పింది. షెఫాలీ జరీవాలా మరణం చాలా మందికి షాక్‌ను కలిగించింది. ఇలా అకస్మాత్తుగా గుండె పోటు ఏంటి? మరణించడం ఏంటి? అని అంతా ఆశ్చర్యపోతోన్నారు. ఆమె 'కాంటా లగా' పాటతో చాలా ఫేమస్ అయ్యారు. ఆ పాట ఆమెను ఒక స్టార్‌ను చేసింది. ఆ తర్వాత ఆమె చాలా టీవీ షోలలో, రియాలిటీ షోలలో కనిపించారు. 'బిగ్ బాస్ 13'లో కూడా ఆమె పాల్గొన్నారు. అక్కడ ఆమె నిజాయితీగా ఉండటం, మనోధైర్యం, మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడటం అందరికీ నచ్చింది. అలా బిగ్ బాస్ షోతో షెఫాలీకి మంచి ఇమేజ్ ఏర్పడింది. ఆ షోలోనే తనకు ఎదురైన కష్టాలు, జీవితంలో ఒడిదుడుకుల్ని పంచుకుని ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. ఆమె మరణ వార్తతో అభిమానులు సోషల్ మీడియాలో తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ వార్తల్ని నమ్మలేకపోతోన్నాము అంటూ నెటిజన్లు, ఆమె ఫాలోవర్లు కామెంట్లు పెడుతున్నారు. ఇన్ స్టాలో ఆమెకు 33 లక్షల మందికిపైగా ఫాలోవర్లున్నారు. చాలా మంది అభిమానులు ఆమె మృతికి సంతాపం తెలుపుతున్నారు. అయితే పోస్ట్ మార్టం రిపోర్టులు ఇంకా రాలేదని తెలుస్తోంది. ఇది సాధారణ మరణమా? ఇంకేమైనా రహస్యాలు దాగి ఉన్నాయా? అన్నది పోలీసుల విచారణ తరువాతే తెలియనుంది.

# డోలన్ వంశాన్ని పెంచి పోషిస్తున్న ఇలియానా



ఫోటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్ నుంచి విడిపోయాక, ఇలియానా తీవ్ర డిప్రెషన్ లోకి వెళ్లింది. ఆ సమయంలో అధిక బరువు సమస్యల్ని ఎదుర్కొంది. ఆ తర్వాత చాలా కాలం ఒంటరిగా జీవించిన ఇలియానా, నెమ్మదిగా అన్ని ఆటుపోట్ల నుంచి కోలుకుని, ఎట్టకేలకు మైఖేల్ డోలన్ లో రెండో లవ్ ని సక్సెస్ చేసుకుంది. ఇది నిజానికి గ్రేట్ కంబ్యాక్. విదేశీ ప్రియుడు డోలన్ ని ఇలియానా రహస్యంగా వివాహమాడింది. తన పెళ్లికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేకుండా సీక్రెసీ మెయింటెయిన్ చేసింది. అయితే డోలన్ తో పెళ్లిని ధృవీకరించాక, కొన్ని నెలలకే గర్భాన్ని కూడా ధృవీకరించింది. ఇలియానా- మైఖేల్ 2023లో వివాహం చేసుకున్నారు. అదే సంవత్సరం ఆగస్టులో వారి మొదటి బిడ్డ కోవా ఫీనిక్స్ డోలన్‌ను స్వాగతించారు. ఇప్పుడు రెండో బిడ్డకు జన్మనిచ్చినట్టు ఇలియానా ధృవీకరిస్తూ సంబంధిత ఫోటోను కూడా సోషల్ మీడియాల్లో షేర్ చేసింది. రెండో బిడ్డ కూడా మగ బిడ్డ. నవజాత శిశువు ప్రశాంతంగా నిద్రపోతూ ఈ ఫోటోలో కనిపించాడు. మా హృదయాలు చాలా నిండి ఉన్నాయి. 19 జూన్ 2025న జననం అని ఇలియానా తెలిపింది. రెండవ బిడ్డ పేరు- కీను రాఫే డోలన్ పేరు. ఇలియానా ఇలా తన రెండో బిడ్డ ఫోటోను షేర్ చేయగానే చాలామంది అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. బార్ఫీ సహనటి ప్రియాంక చోప్రా కూడా ఇలియానాకు శుభాకాంక్షలు తెలిపింది. డోలన్ వంశాన్ని ఇండియాలో పెంచి పోషిస్తున్న ఇలియానాకు అభిమానులంతా శుభాకాంక్షలు చెబుతున్నారు నిజానికి అక్టోబర్ 2024లో ఇలియానా తన రెండవ గర్భధారణను ధృవీకరించింది. కొన్ని నెలల తర్వాత ఇన్‌స్టాగ్రామ్‌లో ఆస్క్ మీ ఎనీథింగ్- సెషన్ లో బిడ్డ పెంపకం గురించి ఆశ్చర్యకరమైన సూచనలు చేసింది. పిల్లలకు దుష్టత్వం, క్రూరత్వం నేర్పకూడదని, ప్రేమను, గౌరవంగా జీవించడాన్ని నేర్పించాలని కూడా ఇలియానా క్లాస్ తీస్కుంది. తాను తన బిడ్డల్ని అలానే పెంచుతానని కూడా ప్రామిస్ చేసింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇలియానా చివరిగా దో ఔర్ దో ప్యార్ (2024)లో కనిపించింది. దీనికంటే ముందు తేరా క్యా హెూగా లవ్లీ (2022)లో నటించింది. ఇటీవలే విడుదలై హిట్ కొట్టిన రైడ్ 2లో నటించాల్సి ఉన్నా తన వారసుల కారణంగా ఇలియానా ఆఫర్ ని తిరస్కరించిందని కథనాలొచ్చాయి. ఆ ప్లేస్ లో వాణీ కపూర్ నటించింది.

# సాన్వీ మేఘన... లేటెస్ట్ పోస్టు



యువ నటి సాన్వీ మేఘన తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తేలికపాటి పింక్ లాంగ్ స్లీవ్ టాప్, బ్లాక్ లెగ్గింగ్స్ ధరించి, సహజ వదుల వెంట్రుకలు, చిరునవ్వుతో ఆమె కనిపించిన ఈ ఫోటో ఎన్నో హృదయాలను గెలుచుకుంది. "ఏం ఇష్టం? నవ్వడం ఇష్టం, నవ్వించడమూ ఇష్టం" అనే క్యాప్షన్‌తో తన ఆనంద దృక్పథాన్ని బయటపెట్టిన ఆమె, ఫోటోగ్రాఫంను ట్యాగ్ చేసింది.ఈ సరళమైన స్టైల్, ముద్దైన నవ్వుతో నెటిజన్ల దృష్టిని సంపూర్ణంగా ఆకర్షించిన సాన్వే... తన సౌందర్యాన్ని హంగులు లేకుండా వ్యక్తీకరించడం అందరికీ ఒక మంచి గుర్తుగా నిలుస్తోంది.ఇటీవల ఆమె నటించిన తమిళ చిత్రం "కుటుంబస్తన్ మంచి గుర్తింపు తెచ్చింది. దర్శకుడు రాజేశ్వర్ కలిసామి రూపొందించిన ఈ చిత్రంలో సాన్వే, నటుడు కె. మణికందన్ సరసన కథానాయికగా నటించారు. కుటుంబ బంధాలపై ఆధారంగా రూపొందిన ఈ చిత్రం, జీవితపు అసలు విలువలను ప్రేక్షకుల హృదయాలకు చేరవేస్తోంది.ఈ చిత్రంలో సాన్వీ పాత్ర హృదయాన్ని తాకేలా ఉండటమే కాకుండా, ఆమె అభినయానికి ప్రేక్షకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సహజత, భావోద్వేగాలతో కూడిన ఆమె నటన... ప్రేక్షకులకు జీవితంతో మమేకమై పోయేలా చేసింది.ఈ చిత్రంలో నటించిన ఇతర ప్రముఖులు గురు సోమసుందరం, ఆర్. సుందరరాజన్, నివేదితా రాజప్పన్, కుడస్సనాడు కనకం వంటి వారు సినిమా నిండుదనాన్ని పెంచారు. సంగీత దర్శకుడు వైసాగ్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు ప్రాణం పోసాయి.సాన్వే మేఘన నటనకి తోడు, ఆమె సామాజిక మాధ్యమాల్లో చూపుతున్న వ్యక్తిత్వం, చిరునవ్వుతో ప్రపంచాన్ని చూస్తున్న దృక్పథం యువతలో స్ఫూర్తిగా నిలుస్తోంది.

# సన్నని నడుములో శ్రియా లెహంగా



సినిమా రంగంలో తన నటనతో ఎంతగానో మెప్పించిన శ్రియా శరణ్... ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ అదరగొడుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ లేబుల్ కోసం ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మాలిబులో గార్డెన్ ఆఫ్ ఈడెన్ కలెక్షన్‌కి చెందిన ప్యాస్టెల్ బ్లూ కలర్ లెహంగా లుక్‌లో ఆమె ఎటువంటి సందేహాలకూ తావు లేకుండా గ్లామర్‌కు కొత్త నిర్వచనం ఇచ్చింది. మృదువైన రంగులు, ఆకర్షించే డిజైన్, శ్రియా నడుమున మెరిసే ఆ హావభావాలు... అన్నీ కలగలిపి ఈ లుక్‌ను అద్భుతంగా మార్చేశాయి. ఈ లుక్‌లో కనిపించిన శ్రియా లెహంగా లైట్ బ్లూ షేడ్స్‌తో నాజూకుగా ఉంది. మెరుస్తున్న బ్లౌజు డిజైన్, మ్యాచ్ అయిన స్కర్ట్‌పై ఉన్న నాజూకు పువ్వుల ఎంబ్రాయిడరీ... ఆమెను ఒక ఫెయిరీటేల్ ప్రిన్సెస్‌లా చూపించింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న జుమ్కాలు, మృదువైన హెయిర్‌స్టైల్ మరింత అందాన్ని జోడించాయి. సోషల్ మీడియాలో ఈ లుక్‌కి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. శ్రియా శరణ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె దక్షిణాది సినీ ఇండస్ట్రీలోనే కాదు, బాలీవుడ్‌లోను తన ప్రత్యేకతను చాటుకుంది. 'శివాజీ'లో రజనీకాంత్‌కు జోడిగా, 'గౌతమిపుత్ర శాతకర్ణి'లో బాలకృష్ణ సరసన, అలాగే హిందీలో 'దృశ్యం' సిరీస్‌లో అజయ్ దేవగన్‌కి భార్యగా ఆకట్టుకున్నారు. ఇటీవలి కాలంలోనూ ఆమె వంటి పాన్ ఇండియా ప్రాజెక్టుల్లోనూ కనిపిస్తూ, స్టార్డమ్‌ను కొనసాగిస్తూ వస్తోంది. తన కెరీర్‌కి తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నా కూడా, శ్రియా సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండి... ప్రతి లుక్‌తోనూ ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆమె గ్లామర్‌ను చూస్తే వయస్సు కేవలం ఒక నెంబర్ అనిపిస్తుంది. ఈ ఫోటోషూట్‌లోనూ ఆమె కామ్బినేషన్ ఫియర్ లెస్ ఫ్యాషన్‌ను స్పష్టంగా చూపిం చింది. ప్రస్తుతం శ్రియా కొన్ని తమిళ, హిందీ సినిమాల్లో నటిస్తోంది.

# మరింత ఘాటుగా టాప్ లేపిన విష్ణుప్రియ



పోవే పోరా షో ద్వారా యాంకర్ విష్ణుప్రియ మంచి గుర్తింపును అందుకుంది. సుడిగాలి సుధీర్ రష్మీ తరువాత విష్ణునే మంచి జోడీ అని పేరు తెచ్చుకున్నారు. ఇక ఆ తరువాత విష్ణు నెమ్మది నెమ్మదిగా స్టార్ గా మారింది. ఒకపక్క షోస్ చేస్తూనే ఇంకోపక్క సోషల్ మీడియాలో అందాలను అరబోయడంతో అమ్మడు త్వరగానే గుర్తింపు తెచ్చుకుంది. ఆ గుర్తింపుతోనే సినిమాల్లో కీలక పాత్రలు చేయడం మొదలుపెట్టింది. ఇక అదే గుర్తింపుతో గత సీజన్ బిగ్ బాస్ లో కంటెస్టెంట్ గా మారింది.బిగ్ బాస్ లోకి వెళ్ళాక కానీ, అమ్మడి గుట్టు బయటపడలేదు. ఏదో ఆడేసి రచ్చ చేస్తుందేమో అనుకుంటే.. పృథ్వీ శెట్టితో పులిహెూర కలిపి.. స్నేహం, ప్రేమ అంటూ చెప్పుకొచ్చింది. ఆ తరువాత అదంతా తూచ్ మేము కేవలం ఫ్రెండ్స్ మాత్రమే.. అని చెప్పుకొచ్చి జనాలను పిచ్చోళ్లను చేసింది. ఇక బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాకా కూడా విష్ణు- పృథ్వీల జంటను షో యాజమాన్యం బాగానే క్యాష్ చేసుకుంటున్నారు. వీరిద్దరూ జంటగా వస్తే రేటింగ్ పెరుగుతుందని అలానే తీసుకురావడం మొదలుపెట్టారు. ప్రస్తుతం విష్ణు.. కుక్ విత్ జాతిరత్నాలు షోలో పాల్గొంటుంది.ఇవన్నీ పక్కన పెడితే.. విష్ణుకు సోషల్ మీడియాలో సపరేట్ ఫ్యాన్ బేస్ ఉందనే చెప్పొచ్చు. నిత్యం హాట్ హాట్ ఫొటోస్ ను పోస్ట్ చేస్తూ గ్లామర్ పాత్రలకు సైతం సై అనే విధంగా హింట్ ఇస్తూ ఉంటుంది. ఎప్పుడు ఫ్రెండ్స్ తోనో, చెల్లితోనో వెకేషన్స్ కు వెళ్లి బీచ్ ఒడ్డున బికినీలో, ఎద అందాలను ఎరగా వేస్తూ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.తాజాగా విష్ణు శ్రీలంక డైరీస్ అంటూ కొన్ని ఫొటోస్ ను షేర్ చేసింది. ఇక శ్రీలంక ట్రిప్ లో ఆమె గడిపిన రోజులను ఒక ఫోటో డంప్ ద్వారా అభిమానులతో షేర్ చేసింది. ఇక ఆ ఫోటోలలో అమ్మడి గ్లామర్ ఫోటోలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ముఖ్యంగా వైట్ కలర్ షర్ట్ ను వెనక్కి నెట్టి క్రాప్ టాప్ లో క్లివేజ్ షో చేస్తూ పిచ్చెక్కించింది. ఇక ఎద అందాలను ఆరబోస్తూ అమ్మడు మరింత హాట్ గా కనిపించింది. ఈ ఫోటోలకు క్యాప్షన్‌గా సోల్ థెరపీ అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

# నా జీవితంలో అత్యుత్తమ రోజు..



అక్కినేని వారసుడు అఖిల్ ఈ మధ్యనే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెల్సిందే. జూన్ 6 న జైనబ్ మెడలో అఖిల్ మూడు ముళ్లు వేశాడు. వీరి వివాహం అంత గ్రాండ్ గా జరగకపోయినా సింపుల్ గా అద్భుతంగా జరిగింది. జైనబ్.. అఖిల్ కన్నా 8 ఏళ్ళు పెద్ద. నాగ చైతన్య – శోభిత వివాహ వేడుకల్లో నాగ్.. అఖిల్ – జైనబ్‌ను పరిచయం చేశాడు. అప్పటి నుంచి ఈ జంట సోషల్ మీడియాలో అడోరబుల్ కపుల్ గా మారిపోయింది.ఇక తాజాగా అఖిల్.. తన పెళ్లి ఫోటోలను అభిమానులతో పంచుకున్నాడు. పెళ్లి సమయంలో కొన్ని ఫోటోలు బయటకు రాగా మరికొన్ని ఫోటోలను అఖిల్ షేర్ చేసాడు. 'జూన్ 6.. నా జీవితంలోని అత్యుత్తమ రోజు నుండి కొన్ని క్షణాలను పంచుకోవాలని నా హృదయం భావించింది' అంటూ అఖిల్ క్యాప్షన్ పెట్టుకొచ్చాడు. ఇక పెళ్లి ఫోటోలలో జంట చూడముచ్చటగా కనిపించారు. వైట్ అండ్ వైట్ పంచెలో అఖిల్.. అచ్చతెలుగు పెళ్లికూతురుగా జైనబ్ ఎంతో అందంగా కనిపించారు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.ఇక అఖిల్ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం లెనిన్ సినిమాతో బిజీగా ఉన్నాడు. అక్కినేని ఫ్యాన్స్ అందరూ ఈ సినిమాపై భారీ అంచనాలను పెట్టుకున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఈ మధ్యనే శ్రీలీల తప్పుకుంది. ఆ స్థానంలోకి భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నారని సమాచారం. పరువు హత్యల నేపథ్యంలో లెనిన్ తెరకెక్కుతోందని తెలుస్తోంది. లెనిన్ సినిమాను అక్కినేని నాగార్జున ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాడు. అంతేకాకుండా ఒక కీలక పాత్రలో కూడా నాగ్ ఇందులో నటిస్తున్నాడని రూమర్స్ వినిపిస్తున్నాయి.

# పాక్‌తో టీ20 ప్రపంచకప్ మ్యాచ్.. మమ్మల్ని హెూటల్ బయటకు వెళ్లనివ్వలేదు: రోహిత్



**న్యూఢిల్లీ-నవభూమి:** గతేడాది అమెరికా-వెస్టిండీస్‌లో జరిగిన ప్రపంచకప్ మ్యాచ్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. ఆ మెగా టోర్నీలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ఎంతో ఆసక్తికరంగా సాగింది. ఆ మ్యాచ్‌లో టీమిండియా ఆరు పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ మ్యాచ్‌కు ముందు జరిగిన ఆసక్తికర సంఘటన గురించి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు.

'భారత్-పాక్ మధ్య మ్యాచ్ ఎప్పుడూ ప్రత్యేకమే. గతేడాది టీ-20 ప్రపంచకప్‌లో భారత్-పాక్ మ్యాచ్‌కు ముందు మాకు ఓ షాకింగ్ విషయం చెప్పారు. భారత జట్టుకు ముప్పు ఉందని చెప్పారు. మ్యాచ్‌కు ముందు హెూటల్ నుంచి మమ్మల్ని అడుగు బయటపెట్టనివ్వలేదు. హెూటల్ గదుల్లోనే ఉంటూ ఆహారం తీసుకున్నాం. ఏదో జరుగుతోందని అర్థమైంది. మ్యాచ్ రోజు హెూటల్ మొత్తం అభిమానులు, మీడియా ప్రతినిధులతో నిండిపోయింది. మాకు కనీసం నడిచే అవకాశం కూడా లేదు' అని రోహిత్ అప్పటి విషయాలను గుర్తు చేసుకున్నాడు.'ఆ రోజు హెూటల్ నుంచి స్టేడియంకు వచ్చే సమయానికి అంతా మారిపోయింది. స్టేడియం దగ్గర భారత్, పాక్ అభిమానులు కేరంతలు, నృత్యాలతో సందడి చేశారు. స్టేడియం దగ్గర పండగ వాతావరణం కనిపించింది. అప్పటి వరకు ఉన్న ఒత్తిడి అంతా మాయమై ఉత్సాహం వచ్చింది.

# ప్రేయసిని రూమ్‌కు తీసుకొచ్చిన ధవన్.. రూమ్మేట్ అయిన రోహిత్ శర్మ ఏమన్నాడంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధవన్ తన ఆత్మకథను 'ద వన్: క్రికెట్, మై లైఫ్ అండ్ మోర్' పేరుతో పుస్తకంగా రాశాడు. ఆ పుస్తకంలో ధవన్ ఎన్నో ఆసక్తికర, సంచలన విషయాలను ప్రస్తావించాడు. ముఖ్యంగా తాను భారత్-ఎ జట్టుకు ఆడే సందర్భంలో రోహిత్ శర్మ తో ఎదురైన అనుభవం గురించి ఆసక్తికరంగా చెప్పుకొచ్చాడు. 2006లో భారత్-ఎ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. ఆ సమయంలో ధవన్‌కు, రోహిత్‌కు హెూటల్‌లో ఒకే గదిని కేటాయించారు.అప్పటికే ప్రేమలో ఉన్న ధవన్ తన హెూటల్ గదికి ప్రేయసిని తీసుకొచ్చేవాడట తన ప్రేయసి గురించి కూడా ధవన్ రాసుకొచ్చాడు. 'ఆ అమ్మాయి చాలా అందంగా ఉండేది. ఆమెతో ప్రేమలో పడ్డా. ఆమె నా కోసమే పుట్టిందని, ఆమెను పెళ్లి చేసుకోబోతున్నా అని అనుకునేవాడిని. ఆ పర్యటనలో ఓ హాఫ్ సెంచరీ కూడా సాధించా. అంతా సాఫీగా సాగిపోతుండేది. ప్రతి మ్యాచ్ తర్వాత ఆమెను కలిసేవాడిని. ఆమెను నా హెూటల్ గదికి కూడా తీసుకురావడం ప్రారంభించా. అప్పుడు నా రూమ్మేట్ రోహిత్ శర్మ. ఆమె వచ్చినప్పుడుల్లా రోహిత్ ఇబ్బందిగా ఫీలయ్యేవాడు' అని ధవన్ రాశాడు.ధవన్ తన ప్రేయసిని హెూటల్ గదికి తీసుకొస్తే రోహిత్.. 'నన్ను నిద్రపోనిస్తావా, లేదా' అని అడిగేవాడట. అయినా ధవన్ మాత్రం ఆమెను హెూటల్‌కు తీసుకొస్తూనే ఉండేవాడట. ఒక రోజు ధవన్ తన ప్రేయసితో కలిసి నడుస్తుండగా జట్టు మొత్తం చూసేసిందంట. ఓ సీనియర్ సెల్కర్ కూడా చూశాడట.

# ఇంగ్లాండ్ జట్టుపై 6 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐదు మ్యాచ్‌ల ఓడీఐ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌ను ఆరు వికెట్ల తేడాతో ఓడించి భారత అండర్ 19 జట్టు 1-0 ఆధిక్యంలో నిలిచింది. శుక్రవారం హెూవ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో, టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు 42.2 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా భారత జట్టు 24 ఓవర్లలో నాలుగు వికెట్లకు 178 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది. భారత్ తరఫున వైభవ్ సూర్య వంశీ 48 పరుగులు చేయగా, అభిజ్ఞాన్ కుందు 45 పరుగులతో అజేయంగా నిలిచాడు.లక్ష్యాన్ని ఛేదించడానికి వచ్చిన భారత అండర్-19 జట్టు అద్భుతంగా రాణించింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే 30 బంతుల్లో 21 పరుగులు చేసి అవుట్ కాగా, వైభవ్ సూర్యవంశీ 19 బంతుల్లో మూడు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 48 పరుగులు చేశాడు. కానీ అతని హాఫ్ సెంచరీ మిస్ అయ్యాడు. విహాన్ మల్హోత్రా 18, మౌల్యరాజ్‌సిన్హ్ చావ్డా 16 పరుగులు చేశారు. అభిజ్ఞాన్ కుందు, రాహుల్ కుమార్ వరుసగా 45, 17 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఇంగ్లాండ్ తరఫున ఏఎం ఫ్రెంచ్ రెండు వికెట్లు పడగొట్టగా జాక్ హెూమ్, రాల్ఫీ ఆల్బర్ట్ ఒక్కొక్క వికెట్ తీశారు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**